RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 12 అక్టోబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:110

## రైతును రాజును చేయాలన్నదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యంమంత్రి పొంగులేటి

### నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
### పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి స్పష్టం





ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజాబలం) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి రైతును రాజును చేయడం, పేదలకు సొంత ఇల్లు ఇవ్వడం ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందించడం ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు నేలకొండపల్లి మండలంలో శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ముజ్జుగూడెం గ్రామంలో ముజ్జుగూడెం నుండి గువ్వలగూడెం వరకు రూ.2.60 కోట్లు అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి పైనంపల్లి గ్రామంలో రూ.15 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళు న్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా తగ్గనీయకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళు ల్లు ఇచ్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వని పరిస్థితిని మార్చి... ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదమే ప్రభుత్వానికి బలం కావాలన్నారు. పాలిచ్చే గేదె లాంటి ఈ ప్రభుత్వం ప్రజల దీవెనలతో ముందుకు సాగుతుందని మంత్రి పేర్కొన్నారు

## టీ స్క్వేర్ ఐకానిక్ బిల్డింగ్ గా ఉండాలి

### ఏ ఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి
### ఏఐ హబ్,టీ స్క్వేర్ పైన సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష





హైదరాబాద్ ఐసీసీసీ లో ఏఐ హబ్,టీ స్క్వేర్ పైన సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి శ్రీధర్ బాబు ,స్పెషల్ చీఫ్ సెక్రటరీలు జయేష్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, టీజీఐఐసీ ఎండీ శశాంక , టీ ఫైబర్ ఎండీ వేణు ప్రసాద్ , ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా ,ఇతర ఉన్నతాధికారులు హజరయ్యారు.

సమీక్ష లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ టీ స్క్వేర్ ఐకానిక్ బిల్డింగ్ గా ఉండాలి. నవంబర్ నెల చివరి వరకు టీ స్క్వేర్ పనులు ప్రారంభం కావాలి. టీ స్క్వేర్ నిర్మాణం లో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పార్కింగ్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. టీ స్క్వేర్ లో ఆపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్స్ తమ ఔట్లెట్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలి. యుటిలిటీ జోన్ ఏర్పాటు చేయాలి. టీ స్క్వేర్ 24 గంటల పాటు పని చేయాలి. ఏ ఐ హబ్ తాత్కాలిక ఏర్పాటు కోసం ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ లో భవనాలను పరిశీలించాలి. ఏ ఐ హబ్ కోసం కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయాలి. ఏ ఐ లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన సంస్థ ల ప్రతినిధులతో బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను మర్యాదపూర్వకంగా కలిసిన నవీన్ యాదవ్











జూబ్లీహిల్స్(జూబ్లీహిల్స్ ప్రజాబలం ప్రతినిధి నరేష్ ) అక్టోబర్ 11 శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని ఎర్రగడ్డ డివిజన్ లో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ని టికెట్ వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ . ఈ సందర్భంగా రాములు నాయక్ నవీన్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేస్తూ..జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని ఆకాంక్షించారు..నవీన్ యాదవ్ రాములు నాయక్ ఆశీస్సులు తీసుకుంటూ పార్టీ బలోపేతం దిశగా కృషి కొనసాగిస్తామని తెలిపారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు.. కార్యకర్తలు.. తదితరులు.. పాల్గొన్నారు..రాష్ట్ర రాజ్యసభ సభ్యులు..సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ అనిల్ కుమార్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు

ఈ సందర్భంగా అనిల్ కుమార్ యాదవ్ నవీన్ యాదవ్ కి మర్యాదపూర్వక అభినందనలు తెలుపుతూ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున విజయం సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలలో బలంగా చాటిచెప్పుతూ, బూత్ స్థాయిలో కార్యకర్తలతో సమన్వయం పెంచి ప్రజలకు చేరువ కావాలని సూచించారు..నవీన్ యాదవ్ కూడా అనిల్ కుమార్ యాదవ్ కి ధన్యవాదాలు తెలుపుతూ, తన నాయకత్వం, మార్గదర్శకతలో కాంగ్రెస్ బలాన్ని మరింత పెంచేలా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర రాజకీయాల్లో విశేష అనుభవం కలిగిన మాజీ మంత్రి జానా రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందుకున్నారు . ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని, కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి క్షణం కృషి చేస్తానని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు..కార్యకర్తలు.. తదితరులు.. పాల్గొన్నారు..

జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని తెలంగాణ ప్రజా భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు..

## రాష్ట్రంలో ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎఐఎం)!

### కేంద్రానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి



తెలంగాణకు జాతీయ స్థాయి ఆయుర్వేద ఇనిస్టిట్యూట్‌ను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విజ్ఞప్తి చేశారు. 2030 నాటికి దేశంలో 10 ఆల్ ఇండియా ఆయుర్వేద ఇనిస్టిట్యూట్స్‌ను నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందులో ఒకటి తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర ఆయుష్, ఆరోగ్యశాఖ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ కి మంత్రి దామోదర్ రాజనర్సింహ లేఖ రాశారు. తెలంగాణ అడవుల్లో అద్భుతమైన ఆయుర్వేద సంపద ఉన్నదని, మెడిసినల్ వాల్యూస్ ఉన్న మూలికలు, మొక్కల జాతులు ఉన్నాయని మంత్రి లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో సాంప్రదాయ ఆయుర్వేద వైద్య విధానాలను ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవలే సుమారు 800 మంది యోగా ఇన్‌స్ట్రక్టర్లను నియమించామని తెలిపారు. ఆయుష్ హాస్పిటళ్లను బలోపేతం చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో వందల సంవత్సరాలుగా ఆయుష్ వైద్య విధానాలకు మంచి ప్రాచుర్యం ఉన్నదని, ఇక్కడి ప్రజలు ఆయుష్ వైద్య సేవలను కూడా వినియోగించుకుంటున్నారని మంత్రి పేర్కొన్నారు. కేంద్రం ఏర్పాటు చేయబోయే ఆయుర్వేద ఇనిస్టిట్యూట్స్‌లో ఒకటి తెలంగాణకు కేటాయించాలని, అవసరమైన భూమి, ఇతర వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి వివరించారు. ఈ మేరకు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు శనివారం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ ని కలిసి లేఖను అందజేశారు.

## కింద గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే?.,పైన కృష్ణ నీళ్లు కర్ణాటక తీసుకుపోతే

### తెలంగాణ బ్రతుకు ఏం కావాలి, హరీష్ రావు



హైదరాబాద్ కేంద్ర ప్రభుత్వం పోలవరంని జాతీయ ప్రాజెక్టు గుర్తించినప్పుడు కుడి కాలువ కెపాసిటీ 11,500 క్యూసెక్కులు. ఇప్పుడు కుడి కాలువ కెపాసిటీని 23,000 క్యూసెక్కులు అని అంతకంత పెంచారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.

శనివారం అయన మీడియాతో మాట్లాడారు. జాతీయ ప్రాజెక్ట్ అని హోదా ఇచ్చాక కెపాసిటీని పెంచి కాలువ తవ్వుతుంటే బీజేపీ పార్టీ ఎలా అనుమతినిచ్చింది. గతంలో కుడి కాలువ కెపాసిటీని 11,500 నుండి 18,000 పెంచినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం ప్రశ్నిస్తే పనులు ఆగిపోయాయి. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కెపాసిటీ 23,000కు పెరిగినా ఎవరు అడ్డుకోలేదు, బిల్లులు రిలీజ్ అయ్యాయని అన్నారు.

బనకచర్ల ప్రాజెక్ట్ టెక్నో ఎకనమిక్ అప్రైజల్ ప్రాసెస్ కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ లేఖ రాశాడు. 20 రోజుల కింద సీఆర్ పాటిల్ ఈ లేఖ రాసినా రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు స్పందించలేదు. మన దేశంలో సెంట్రల్ వాటర్ కమిషన్ నిబంధనలు, రాజ్యాంగం పరంగా వరద జలాల మీద డీపీఆర్ అప్రైజల్ జరగదు. కానీ ఏపీ ప్రభుత్వం ఈ వరద జలాల మీద బనకచర్ల డీపీఆర్ అప్రైజల్ సబ్మిట్ చేసింది.. దీనిపై కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి లేఖ రాశారు. మరి రేవంత్ రెడ్డి వరద జలాల మీద డీపీఆర్ అప్రైజల్ సాధ్యం కాదని నిలదీయాలి.. కానీ దీనిపై ఇప్పటి వరకు స్పందించలేదని అన్నారు.

463 టీఎంసీలు నీళ్లు గోదావరి నుండి కృష్ణకి ఆంధ్రప్రదేశ్ మళ్లిస్తుంది.. మేము ఆల్మట్టిలో 112 టీఎంసీలు ఆపుకుంటామని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. మీరు అనుమతిస్తే మేము కృష్ణా నది నీళ్లు ఆపుకుంటానని చెప్తున్నాడు.. దీని వల్ల తెలంగాణ నష్టపోతుంది. కింద గోదావరి నీళ్లు ఏపీ తీసుకుపోతే.. పైన కృష్ణ నీళ్లు కర్ణాటక తీసుకుపోతే, మన బ్రతుకు ఏం కావాలని అన్నారు.

ప్రజాబలం

12 అక్టోబర్ 2025 ఆదివారం

# మహాశాస్త్రా, శాస్త్రి చేయవా...

శబరిమల బంగారం వ్యవహారంలో మరో కీలక మలుపు చోటు చేసుకుంది. శబరిమల ఆలయ గర్భగుడిలో ఉండే అత్యంత పురాతన యోగదండం, దశాబ్దాల నాటి రుద్రాక్షమాల అదృశ్యమైనట్లు వెల్లడైంది. 2018లో ఈ వస్తువులను బంగారు పూత పూయించడానికి తరలించినప్పటికీ, అవి తిరిగి ఆలయానికి చేరలేదని సమాచారం. ఆలయ బోర్డు సభ్యుల కథనం ప్రకారం, యోగదండం బంగారు పూత కోసం తీసుకెళ్లిన తర్వాత, కొత్త యోగదండం వచ్చినప్పటికీ పాతది మాయమైంది.ప్రస్తుతం శబరిమల అయ్యప్ప క్షేత్రానికి సంబంధించిన ఓ వివాదం కేరళాలో నడుస్తోంది. అయ్యప్ప స్వామికి సంబంధించి కిలోల కొద్ది బంగారం మాయమవ్వడంతో ఈ విషయం కాస్త కేరళ రాష్ట్రంలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. అయితే తాజాగా అయ్యప్ప క్షేత్రంలోని బంగారం మాయం అవ్వడం గురించి కొన్ని సంచలన విషయాలు బయటికి వస్తున్నాయి. ఇందులో భాగంగా ఇప్పుడు మనం ఓ విషయం గురించి చూద్దాం. 2019లో కేరళలోని అయ్యప్ప స్వామి గర్భగుడిలో ఉండే ద్వారపాలక విగ్రహాలకు బంగారం పూత పూయాలని వాటిని బయటకు తీశారు. అయితే ఆ సమయంలో మళ్ళీ గుడిలో పెట్టే సమయంలో దాదాపు నాలుగు కిలోల బంగారం మాయమైంది అనే విషయం వెలుగులోకి రావడంతో ఇది కాస్త హైకోర్టులోకి వెళ్ళింది. దాంతో పూర్తి జాబితా రెడీ చేయాలి అని మాజీ న్యాయమూర్తిని అక్కడి సర్వోన్నత న్యాయస్థానం నియమించింది. అయితే ఈ కేసు హైకోర్టులో ఉండగానే ఈ ఏడాది హైకోర్టులో ఉండగానే హై కోర్ట్ కి చెప్పకుండానే మళ్లీ విగ్రహాలు బంగారం పూత కోసం బయటికి తీశారు. అయితే ఈ వివాదం ఇలా కొనసాగుతున్న వేళ తాజాగా నేషనల్ మీడియా సంస్థలు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించగా.. ఇందులో కొన్ని సంచలన విషయాలు బయటపడ్డాయి. అప్పట్లో మలయాళ నటుడు జయరాం ఇంట్లోకి పూజ నిర్వహించడం కోసం ఆ విగ్రహాలను తరలించారు అనే విషయం బయటపడింది.అయితే బంగారం పూత కోసం తీసిన ఆ విగ్రహాలను నేరుగా షాప్ కి తీసుకెళ్లకుండా కొన్ని ప్రైవేట్ ఆలయాలకు, వివిధ ప్రదేశాలకు తరలించి పూజలు నిర్వహించారు. మలయాళ నటుడు జయరాం ఇంట్లో పూజ కోసం విగ్రహాలని తరలించగా ఆ తర్వాత విగ్రహాలను శబరిమల తీసుకెళ్లారు. ఆ సమయంలో బంగారు కవచాలను జయరాం ఇంట్లో పూజలో పెట్టారు. మళ్ళీ పూజ అయిపోయాక శబరిమలకు తరలించారు. ఇలా విగ్రహాలను నేరుగా షాప్ కి కాకుండా ప్రైవేటు ప్లేసులకి వివిధ ప్రదేశాలకు ఎందుకు తరలించారు అనే అనుమానం వ్యక్తం అవుతుంది. గుడిలోని ద్వారపాలకులు, పీఠాలపై ఉన్న బంగారు పూతను టీడీబీ అధికారులు రహస్యంగా తీసేశారని శబరిమల ప్రత్యేక కమిషనర్ కేరళ హైకోర్టుకు నివేదించడంతో ఈ మొత్తం వ్యవహారం మొదలైంది. సెప్టెంబర్ 7న మరమ్మత్తుల కోసం చెన్నైకి పంపినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. అయితే 2019లో ఇలాగే మరమ్మత్తు చేసినప్పుడు కూడా బంగారం బరువులో తేడాలు వచ్చాయి. దీంతో కేరళ హైకోర్టు ఈసారి స్వయంగా విచారణ మొదలుపెట్టింది. విచారణలో తెలిసిన విషయాలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. 1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ఞఆః రికార్డుల్లో 'రాగి పలకలు' అని తప్పుగా రాశారు. కానీ 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని టీడీబీ దాచిపెట్టింది. శబరిమల సన్నిధానంలోని ముఖ్య భాగాలకు 1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్ మొత్తం 30.291 కిలోల బంగారాన్ని స్పాన్సర్ చేసింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. ద్వారపాలకుల మరమ్మత్తులు సన్నిధానంలోనే జరగాలని ఞఆః నిబంధనలు చెప్తున్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్‌కు అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదంగా మారింది. 2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్, వాటిని మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నటుడు జయరామ్ కూడా పాల్గొన్నారు. 2019లో మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. కానీ బోర్డు దీన్ని పట్టించుకోలేదు. హైకోర్టు విచారణలో ట్రావెన్ కోర్ బోర్డు నిర్లక్ష్యం, అక్రమాలు బయటపడ్డాయి.1.5 కిలోల బంగారం వాడిన ప్లేట్లను ఞఆః తమ రికార్డుల్లో 'రాగి పలకలు'గా తప్పుగా నమోదు చేసింది. 1999లో ఆ క్లాడింగ్ కోసం 1.5 కిలోల బంగారం ఉపయోగించారనే వాస్తవాన్ని బోర్డు ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టింది.1998లో విజయ్ మాల్యాకు చెందిన యునైటెడ్ బ్రూవరీస్ గ్రూప్, సన్నిధానంలోని ముఖ్య భాగాలకు మొత్తం 30.291 కిలోల బంగారాన్ని విరాళంగా ఇచ్చింది. ఇందులో ద్వారపాలకుల క్లాడింగ్‌కు 1.564 కిలోల బంగారం వాడారు. 4.5 కిలోల బంగారం మాయం వెనుక మిస్టరీద్వారపాలకుల మరమ్మత్తులు ఆలయ సన్నిధానంలోనే జరగాలనే ఞఆః నిబంధన ఉన్నప్పటికీ, వాటిని మరమ్మత్తుల కోసం ఉన్నికృష్ణన్ అనే వ్యక్తికి అప్పగించి చెన్నైకి పంపడం వివాదాస్పదమైంది.2019లో వస్తువులను అందుకున్న ఉన్నికృష్ణన్.. మరమ్మత్తు సంస్థకు పంపడానికి ముందే ఒక నెల రోజులు తనవద్దే ఉంచుకుని, చెన్నై, బెంగళూరులో నిధుల సేకరణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆ ఏడాది మరమ్మత్తు తర్వాత తిరిగి వచ్చిన వస్తువుల బరువులో ఏకంగా 4.5 కిలోల బరువు తగ్గింది. ఈ భారీ తేడాను కూడా బోర్డు పట్టించుకోలేదు. 2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ మళ్లీ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు.2023లోనూ బంగారం పూత మరమ్మత్తు బాధ్యతను ఉన్నికృష్ణన్ పొట్టి అనే వ్యాపారవేత్తకు అప్పగించారు.ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవని గుర్తించిన హైకోర్టు ఈ మొత్తం వ్యవహారంపై దర్యాప్తు చేయడానికి పోలీసులతో సిట్ ఏర్పాటు చేసింది. అంతేకాదు గుడిలోని ఆస్తుల విలువను లెక్కించడానికి ఒక మాజీ న్యాయమూర్తిని కూడా నియమించింది. ఈ స్కామ్‌పై ప్రతిపక్షాలు కేరళ అసెంబ్లీలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశాయి. వెంటనే దేవాదాయ శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. ఞఆః నిర్లక్ష్యం, తప్పుడు రికార్డుల నమోదు, విలువైన ఆస్తుల విషయంలో గోప్యత పాటించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ దర్యాప్తులో ఇంకా ఎన్నో కీలక విషయాలు బయటపడే అవకాశం ఉంది.మరి శబరిమల అయ్యప్ప బంగారం చోరీ పై ఏ విషయం బయటపడుతుందో వేచి చూడాలి

# వరంగల్, నల్గొండలో ఇంక్యూబేషన్ కేంద్రాలు...

## 'టీ-హబ్' తరహాలో ఏర్పాటు, కొత్త ఆలోచనలకు ప్రోత్సాహం
## 'ఫార్మసీ ఆఫ్ పర్పస్' గా తెలంగాణను మార్చాలన్నదే మా సంకల్పం
## రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



తెలంగాణను "ఇన్నోవేషన్ హబ్" గా మార్చాలన్నదే తమ సంకల్పమని, వరంగల్, నల్గొండలోనూ టీ-హబ్ తరహాలో ఇంక్యూబేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయబోతున్నట్లుగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇందుకు సంబంధించి త్వరలోనే కాకతీయ, మహాత్మాగాంధీ విశ్వ విద్యాలయాలతో ఎంవోయూ కుదుర్చుకోనున్నట్లుగా వివరించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న 'కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అలుమ్ని' గోల్డెన్ జూబ్లీ వేడుకలను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ కు మానవత్వాన్ని జోడిస్తే ప్రతి ఆవిష్కరణ సమాజహితానికి బాటలు వేస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణను గ్లోబల్ ఫార్మా, లైఫ్ సైన్సెస్ హబ్ గా మాత్రమే కాకుండా 'ఫార్మసీ ఆఫ్ పర్పస్'గానూ మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమన్నారు. రీసెర్చ్ ను మార్కెట్‌కు, పాలసీని రోగికి అనుసంధానించే సమగ్రమైన 360 డిగ్రీల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 18 నెలల్లోనే లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్తగా రూ.54వేల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఎలీ లిల్లీ లాంటి అంతర్జాతీయ ఫార్మా దిగ్గజ కంపెనీలను తెలంగాణకు తీసుకొచ్చి, ఇక్కడి యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.డాక్టర్ల కంటే వేగంగా రోగాలను నిర్ధారించినా, అనుభూతి చెందే మనసును మాత్రం ఏ యంత్రం భర్తీ చేయలేదన్నారు. దేశంలో తమ అనుభవాన్ని 'నాలెడ్జ్ ఇన్వెస్ట్ మెంట్'గా పెట్టేందుకు ముందుకు రావాలని ప్రవాసీ భారతీయ నిపుణులకు విజ్ఞప్తి చేశారు. పేటెంట్లను కాకుండా మీ ఆవిష్కరణ వల్ల ఎంత మందికి మేలు జరిగిందన్నదే చరిత్ర గుర్తుంచుకుంటుందని యువ ఇన్నోవేటర్స్ కు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాకతీయ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కె.ప్రతాప్ రెడ్డి, డా.బి.ప్రభా శంకర్, రాంప్రసాద్ రెడ్డి, ప్రద్యుమ్న, డా.తామర విజయ్ కుమార్, ప్రొఫెసర్ భాస్కర్ ఆర్.జాస్తి, రాజేశ్వర్ తోట, ప్రొఫెసర్ జె. కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం

### ఈనెల 14 రాష్ట్ర బందును జయప్రదం చేయండి



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కటుకూరి లక్ష్మి, సీనియర్ నాయకురాలు ఏ.లత

హైదరాబాద్, అక్టోబర్ 11 (ప్రజాబలం): బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కటుకూరి లక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకురాలు ఏ.లత లు పేర్కొన్నారు. శనివారం బిసి భవన్ లో జరిగుఇన మీడియా సమావేశం లో సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు లతా సింగ్, కన్వీనర్ మంజువాని ,రమ లతో కలిసి మీడియాతో మాట్లాడారు.నోటిఫికేషన్ విడుదల ఐనాకఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరమన్నారు. ఎందుకంటే ఎన్నికల నోటిఫిషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉ న్నప్పటికి సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం దారుణమన్నారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగించడమే కాకుండా బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు.. బీసీ రిజర్వేషన్లు పెంచిన ప్రతిసారీ రిజర్వేషన్ వ్యతిరేకులు కోర్టులను వేదికగా చేసుకుని అడ్డుకుంటున్నారని, కోర్టులు కూడా బీసీలకు న్యాయం చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు,.. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. దీనికి ప్రభుత్వ విదానమే కారణమన్నారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది.

# కాలేయ మార్పిడికి వెస్సో 66,700 రూపాయల సహాయం




హైదరాబాద్ అక్టోబర్ 11 (ప్రజాబలం) బీప్రకాశం జిల్లా, ఒంగోలు నివాసి అనిల్ కుమార్ పుదుపాకం(38) పెట్రోల్ బంక్ లలో యంత్రాల రిపేర్ పని చేస్తుండే వారు. దాదాపు సంవత్సరంన్నర క్రితం ఆయనకు కామెర్ల వ్యాధి సోకింది. ఆ సమస్య నుండి పూర్తిగా కోలుకోలేక పోయారు. చికిత్స నిమిత్తం అనేక ఆసుపత్రులు తిరిగిన అనంతరం, చివరికి ఆయన లివర్ పూర్తిగా చెడిపోయినదని తేలింది. దీనికి లివర్ మార్పిడి తప్పనిసరి అని వైద్యులు నిర్ధారించారు. ఆయన కు తల్లి, భార్య మరియు 9 ఏళ్ల కుమార్తె ఉన్నారు. అనిల్ కుమార్ సంపాదనే కుటుంబానికి జీవనాధారం. సంపాదన కరువై, ప్రస్తుతం తల్లికి వచ్చే కొద్దిపాటి ప్రభుత్వ పెన్షన్ మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పటి వరకు స్నేహితులు మరియు బంధువుల నుండి అప్పుగా తీసుకున్న 4 లక్షల రూపాయలు వైద్యానికి ఖర్చు చేశారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్న విజయవాడ మణిపాల్ హాస్పిటల్లో లివర్ మార్పిడి సర్జరీ కి దాదాపు 24 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అదనంగా, ఔషధాలు మరియు ఆపరేషన్ అనంతర ఖర్చులు కూడా అనిల్ గారు భరించవలసి ఉంది.ఇప్పటివరకు వారు తమ పూర్వీకుల ఆస్తి విక్రయం మరియు ఆభరణాల అమ్మకం ద్వారా 24 లక్షలకు గాను సుమారు 22 లక్షలు సమకూర్చు కున్నారు. సాధారణంగా లివర్ దాతను పొందడం కష్టసాధ్యమైన మరియు సమయం పట్టే ప్రక్రియ. అయితే ఆయన భార్య నాగచంద్రిక స్వచ్ఛందం గా తన లివర్‌లో 60% భాగాన్ని భర్త ప్రాణ రక్షణ కోసం దానం చేయడానికి సిద్ధమయ్యారు. శస్త్ర చికిత్స నిమిత్తం, ఆర్థిక సహాయం చేయవలసినది గా, అనిల్ కుమార్ వెస్సో ట్రస్ట్ ను ఆశ్రయించారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో అనిల్ కుమార్ కు 66,700 రూపాయలు అందజేసారు.

# ఫార్ములా-ఈ రేస్‌తో గ్లోబల్ మొబిలిటీ హబ్‌గా హైదరాబాద్ నగరం మారింది: కేటీఆర్

***ఫార్ములా-ఈ రేస్‌తో గ్లోబల్ మొబిలిటీ హబ్‌గా హైదరాబాద్ నగరం మారింది: కేటీఆర్***
***త్వరలో భారతదేశ 'మొబిలిటీ వ్యాలీ'గా హైదరాబాద్ ఆవిర్భావం***
***టీ-హబ్, టీ-వర్క్స్' - తెలంగాణ ఆవిష్కరణలకు జంట స్తంభాలు***
***కోయంబత్తూరులో జరిగిన 10వ ఎఫ్‌ఎంఏఈ (FMAE) నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ పోటీలు 2025కి ముఖ్య అతిథిగా హాజరైన కేటీఆర్***
***దేశంలోని యువ ఇంజనీర్లు, ఆవిష్కర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.***
***యువత ఉద్యోగాలు, నూతన అవకాశాలను సృష్టించాలి: కేటీఆర్ పిలుపు***



భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.టి. రామారావు (కేటీఆర్) మరోసారి తెలంగాణ ఆవిష్కరణల ప్రస్థానాన్ని జాతీయ వేదికపై చాటిచెప్పారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు భారతదేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో విజయవంతంగా నిర్వహించిన ఫార్ములా-ఈ రేస్ నిర్వహణ గురించి ప్రస్తావించారు. తాము నిర్వహించిన ఫార్ములా ఈ రేసు కేవలం ఒక క్రీడా కార్యక్రమం కాదని, ఆవిష్కరణలు, క్లీన్ మొబిలిటీ, అత్యాధునిక సాంకేతికతకు తెలంగాణ కేంద్రంగా ప్రపంచ వేదికపై అడుగుపెట్టిందనడానికి ప్రతీక అని కేటీఆర్ స్పష్టం చేశారు. శుక్రవారం కోయంబత్తూరులో జరిగిన 10వ ఎఫ్‌ఎంఏఈ (FMAE) నేషనల్ స్టూడెంట్ మోటార్‌స్పోర్ట్స్ పోటీలు 2025కి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా, దేశంలోని యువ ఇంజనీర్లు, ఆవిష్కర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన ఎలక్ట్రిక్ కార్లు హైదరాబాద్ వీధుల్లో పరుగెత్తినప్పుడు, భవిష్యత్తు కోసం తెలంగాణ సిద్ధంగా ఉందని రుజువైంది. ఈ రేసు దాదాపు రూ. 700 కోట్ల ఆర్థిక కార్యకలాపాన్ని సృష్టించి, అంతర్జాతీయ దృష్టిని హైదరాబాద్ వైపు మళ్లించింది" అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఫార్ములా-ఈ ఈవెంట్ ఒక ఆరంభం మాత్రమేనని, తెలంగాణ స్థిరమైన, సాంకేతికత ఆధారిత పారిశ్రామిక వృద్ధి లక్ష్యాన్ని కలిగి ఉందని, త్వరలోనే హైదరాబాద్ భారతదేశ మొబిలిటీ వ్యాలీ'గా ఆవిర్భవించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

మోటార్‌స్పోర్ట్స్ అంటే కేవలం వేగం కాదుబీ అది తమ సామర్థ్యాలను పరీక్షించుకోవడం, హద్దులను ఛేదించడం, ఎంత దూరం వెళ్లగలమో తెలుసుకోవడం అని, జీవితంలో యువత కూడా రేసు కారు మాదిరి దూసుకుపోవాలని కేటీఆర్ అన్నారు.

ఐటీ మంత్రిగా తన హయాంలో, ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ అయిన టీ-హబ్, భారతదేశంలోనే అతిపెద్ద ప్రోటోటైపింగ్ కేంద్రమైన టీ-వర్క్స్ వంటి సంస్థల ద్వారా తెలంగాణ అంతర్జాతీయంగా ప్రశంసలు పొందిన ఆవిష్కరణల పర్యావరణ వ్యవస్థను ఎలా నిర్మించిందో కేటీఆర్ వివరించారు. "ఒక ఆలోచన టీ-హబ్ నుండి టీ-వర్క్స్‌కు వెళ్లడానికి ఒక టీ తాగేంత సమయం మాత్రమే పడుతుంది" అంటూ ఆలోచన అమలు వేగాన్ని చమత్కరించారు.

యువత ఉద్యోగాలు సృష్టించాలి: కేటీఆర్ పిలుపు

వందలాది మంది యువ ఇంజనీర్లకు సందేశమిస్తూ, అవకాశాల కోసం ఎదురుచూడకుండా, వాటిని మీరే సృష్టించుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. "మీరు సొంతంగా ఒక క్యూను సృష్టించగలిగినప్పుడు, ఇతరులు ఏర్పాటు చేసిన క్యూలో ఎందుకు నిలబడాలి?" అని ప్రశ్నించారు. "ఉద్యోగాలు వెతికేవారుగా కాకుండా, ఉద్యోగాలు ఇచ్చేవారుగా మారండి. మీరు పెద్ద కలలు కనడం ప్రారంభించిన తర్వాత, మీ సొంత సామర్థ్యాన్ని చూసి మీరే ఆశ్చర్యపోతారు" అని ఆయన ఉద్బోధించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రయాణాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. ఒకప్పుడు రాష్ట్ర ఏర్పాటు సాధ్యం కాదని చాలామంది సందేహించారని, కానీ, "ఇప్పుడు 11 సంవత్సరాల తర్వాత, అనేక రంగాలలో దేశానికి ఆదర్శంగా నిలబడ్డాము. తెలంగాణ సాధించిన ప్రగతి విశ్వాసానికి పట్టుదలకు దర్శనీకత నిదర్శనం అన్నారు.

నేటి యువతరం, Gen Z కు ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తూ, కేటీఆర్... ఆదాయం కంటే ప్రభావానికి (Impact), అధికారం కంటే ప్రామాణికతకు (Authenticity) ప్రాధాన్యత ఇవ్వాలని, వేగం, విస్తరణ (Speed and Scale) పట్ల ఆకలిని కలిగి ఉండాలని సూచించారు. మీరు ఇతరులు అనుకున్నదాని కంటే తెలివైనవారు, బాధ్యత కలిగినవారు. భారతదేశాన్ని ముందుకు నడిపించేది మీరే" అని విద్యార్థులకు తెలిపారు. మోటార్‌స్పోర్ట్స్ అయినా, పాలన అయినా, జీవితంలో అయినా విజయం కేవలం యాదృచ్ఛికంగా రాదని, "మనం మన అవకాశాలను రూపొందించుకోవాలి, ధైర్యంతో అమలు చేయాలి. అప్పుడే భవిష్యత్తు నిర్మితమవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు.

# నారా లోకేశ్ మంత్రులకు క్లాస్

విజయవాడ, అక్టోబరు 11, మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులకు క్లాస్ పీకినట్లు తెలిసింది. మంత్రులు పట్టీపట్టనట్లు వ్యవహారంచడం పట్ల లోకేశ్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ సమావేశం అయిన వెంటనే హడావిడిగా నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లారు. అయితే లోకేశ్ మాత్రం టీడీపీకి చెందిన మంత్రుల ఉదాసీన వైఖరిపట్ల సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకలచెరువు కల్తీ మద్యం కేసులో ప్రభుత్వం నిందితులందరినీ అరెస్ట్ చేసినప్పటికీ ప్రతిపక్ష వైసీపీ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రులు తగిన రీతిలో ఖండించలేకపోయారని లోకేశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అంతటా కల్తీ మద్యం సరఫరా అయినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నప్పటికీ మంత్రులు సరైన రీతిలో స్పందించలేదని ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎవరి శాఖకు సంబంధించిన వ్యవహారాన్ని వారు ఖండిస్తారనుకోవడం పొరపాటని, మంత్రులు తమ జిల్లాలకు వెళ్లి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జరుగుతున్న దుష్ప్రచారాన్ని వెల్లడించి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. జిల్లాలకు వెళ్లినా తమకు సంబంధం లేదని వ్యవహరించడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశముందని కూడా మంత్రులను లో?కేశ్ హెచ్చరించినట్లు తెలిసింది. ప్రతిదీ స్క్రిప్ట్ ప్రకారం వెళ్లాలంటే ఎలా? కొందరు మంత్రులను నిలదీసినట్లు సమాచారం. కల్తీ మద్యం కేసులో ఉన్నది తెలుగుదేశం పార్టీ వాళ్లని తెలిసి వెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామని, అదే సమయంలో తమ హయాంలోనే ఈ కల్తీ మద్యం బయట పడిన విషయాన్ని సమర్థవంతంగా ప్రజలకు తెలియజెప్పడంలో మంత్రులు ఫెయిల్యూర్ స్పష్టంగా కనిపిస్తుందని నారా లోకేశ్ అన్నట్లు తెలిసింది. తమకు ఎందుకులే అని పట్టీపట్టనట్లు ఉంటే ప్రభుత్వానికే కాకుండా, పార్టీకి కూడా చెడ్డపేరు వస్తుందని, ప్రతిపక్ష వైసీపీ దానిని అడ్వాంటేజీగా తీసుకుని జనంలోకి బాగా తీసుకెళ్లగలిగిందని కూడా లోకేశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. చంద్రబాబు ఎన్ని సార్లు హెచ్చరించినా ఇంకా మార్పులు లేకపోతే ఎలా అని కొందరిని నేరుగానే ప్రశ్నించారని చెబుతున్నారు. మొత్తం మీద నారా లోకేశ్ మంత్రుల వ్యవహారశైలిపై నారాజ్ అయినట్లు చెబుతున్నారు. మరొకవైపు చిత్తూరు జిల్లాటీడీపీ నేతలు కూడా స్పందించపోవడంపై నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం.

# మోహన్ బాబు స్టోరీలో అదే నీతా కర్మ రిటర్న్స్

తిరుపతి, అక్టోబరు 11, కర్మ రిటర్న్స్ అన్న సిద్ధాంతం సినీ నటుడు మోహన్‌బాబుకు అతికినట్టు సరిపోతుందన్న అభిప్రాయం బలపడుతోంది వివిధ వర్గాల్లో. బాబూ? మోహన్ బాబూ రోజులు ఎప్పుడూ ఒకేలా ఉండవయ్యా?. ఇక కాస్కో అని ఏపీ ప్రభుత్వ పెద్దలు కూడా సంకేతాలు పంపుతున్నట్టు అంచనా వేస్తున్నారు తాజా పరిస్థితుల్ని దగ్గరగా గమనిస్తున్న వాళ్ళు. ఇక అసలు విషయానికొస్తే?.. దాదాపు దశాబ్దానికి పైగా టీడీపీ అధినేత చంద్రబాబు, మోహన్ బాబు మధ్య మాటల్లేవ్. గతంలో తెలుగుదేశం పార్టీకి సొంత మనిషిలా ఉండే మోహన్ బాబు?ఆ తర్వాత రకరకాల కారణాలతో దూరమై చాలా కాలంగా పార్టీతో, చంద్రబాబుతో విభేదిస్తున్నారు. ఆ క్రమంలోనే? 2019 అసెంబ్లీ ఎన్నికలకు ముందు వైసీపీకి జై కొట్టారాయన. అదే ఊపులో అప్పుడు సీఎం చంద్రబాబును గట్టిగా టార్గెట్ చేశారు.ఇంకా చెప్పాలంటేనాడు టీడీపీని ఓడించడమే లక్ష్యంగా పనిచేశారన్నది ఎక్కువ మంది అభిప్రాయం. కానీ? వైసీపీ అధికారంలోకి వచ్చాక ఆ పార్టీతో కూడా టచ్ మీ నాట్ అన్నట్లుగానే ఉన్నారు. అందుకు కారణాలు కూడా చాలానే ఉన్నాయట. తాను కోరుకున్న ఫ్యాన్ పార్టీ అధికారంలోకి రాగానే టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ సీటు ఆశించారట మోహన్‌బాబు. ఆ రెండూ కాకున్నా? చివరికి ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి అయినా కావాలని తెగ ఆరాటపడ్డారట అప్పట్లో. కానీ? నో యూజ్. ఏ పదవీ దక్కలేదు. పైగా అంతకు ముందు టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ బకాయిల కోసమైతే? తాను విద్యార్థులతో కలిసి రోడ్డెక్కారో? ఆ బకాయిల్ని కూడా పూర్తి స్థాయిలో ఇప్పించుకోలేక ఛీ ఇదా నా పరిస్థితి అంటూ చతికిలపడ్డారట పెదరాయుడు. జగన్ దగ్గర నా పరపతి అరచేతి మందాన ఉందని గొప్పలకు పోయిన మోహన్‌బాబుకు చివరికి తత్వం బోధపడి మెల్లిగా బీజేపీకి దగ్గరైనట్టు చెప్పుకుంటారు. తన విద్యా సంస్థలకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ విషయంలో 2019 ఎన్నికలకు ముందు మోహన్ బాబు చేసిన



హంగామా అంతా ఇంతా కాదు.నాటి టీడీపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ?.విద్యార్థులతో కలిసి నడి రోడ్డు మీద కూర్చుని మోహన్‌బాబు చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఆ విషయాన్ని ఇప్పటికీ గుర్తు చేసుకుని ఫైరైపోతుంటారు తమ్ముళ్ళు. ఆ ఎపిసోడ్‌లో ప్రతిపక్షంగా వైసీపీ చేసిన హడావిడికంటే?మోహన్‌బాబే చాలా ఎక్కువ చేశారన్న అభిప్రాయం ఇప్పటికీ బలంగా ఉందట ఉమ్మడి చిత్తూరు జిల్లా తెలుగుదేశం కేడర్‌లో. అందుకే ప్రస్తుతం ఆయన తమ మిత్రపక్షం బీజేపీకి దగ్గరైనా? సంబంధంలేని వ్యక్తిగానే చూస్తుంటారు. అదే సమయంలో మోహన్‌బాబు విషయంలో సీఎం చంద్రబాబు మెతక వైఖరి అవలంభిస్తున్నారంటూ అసహనం వ్యక్తం చేసే టీడీపీ లీడర్స్‌కు కూడా కొదవ లేదు. చంద్రబాబు వైఖరి వల్లే? ఛాన్స్ దొరికినప్పుడల్లా మోహన్ బాబు టీడీపీ మీద విషం చిమ్ముతూ ఉంటారని బహిరంగంగానే విమర్శిస్తుంటారు తమ్ముళ్ళు. కానీ? అదంతా పాత లెక్క అని చెబుతున్నాయట తాజా పరిణామాలు. పెదరాయుడికి ఊహించని షాక్ ఇచ్చింది ఏపీ ప్రభుత్వం. ఇది చూసిన కొందరు టీడీపీ కార్యకర్తలు అవునా? నిజమా? అని ముక్కున వేలేసుకుంటుంటే? ఇంకొందరు మాత్రం ఓ అడుగు ముందుకేసి ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అంటూ సినిమా డైలాగ్స్ చెప్పేస్తున్నారటగతంలో ఏ ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ కోసం రోడ్డెక్కి చంద్రబాబు, టీడీపీ మీద పెద్ద ఎత్తున విమర్శలు చేశారో? అవే నిధులు, కాలేజ్ ఫీజుల మళ్ళింపు వ్యవహారంలో ఇప్పుడు మోహన్‌బాబు ఇరుక్కోవడం చూసి కర్మ రిటర్న్స్ అంటే ఇదేనంటూ కామెంట్స్ చేస్తున్నారు టీడీపీ కార్యకర్తలు. మోహన్‌బాబు యూనివర్శిటీలో తమ దగ్గర అడ్డసుడిగా డబ్బులు పిండుకుంటున్నారంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో విచారణకు ఆదేశించింది ఉన్నత విద్యామండలి. విచారణ తర్వాత కాలేజీ మూసివేత, 15 లక్షల రూపాయల ఫైన్ తో పాటు విద్యార్థుల నుంచి వసూలు చేసిన అదనపు సొమ్ము 26 కోట్ల రూపాయలను 15 రోజుల లోపు తిరిగి చెల్లించాలని చెప్పడం మోహన్‌బాబు ఊహించని షాకేనంటున్నారు. దీంతో అవాక్కయిన టీడీపీ కేడర్? ఇది నిజంగా మన ప్రభుత్వమేనా? అలాంటి చర్యలకు ఆదేశించింది నిజమేనా అంటూ తమను తాము గిల్లి చూసుకుంటున్నారట.కొద్దిమంది చిత్తూరు జిల్లా సీనియర్స్ అయితే? ఈ విషయంలో చంద్రబాబు ప్రమేయం పెద్దగా ఉండకపోవచ్చని, అంతకు మించి లోకేష్ పూనుకుని గట్టిగా వ్యవహరించి ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. తప్పును తప్పు అని చెప్పడానికి కూడా భయపడాల్సిన అవసరం లేదని, లోకేష్ ఆదేశాలతోనే ఉన్నత విద్యా మండలి స్వేచ్ఛగా విచారణ జరిపి ఈ తరహాలో కఠిన నిర్ణయం తీసుకుందన్న అభిప్రాయం ఉంది సీనియర్స్‌లో. మోహన్ బాబు గతంలో ఎలా వ్యవహరించాడో? అందరికీ తెలుసు కాబట్టే?. లోకేష్ తండ్రిలా కాకుండా ?. ఛాన్స్ దొరికింది కాబట్టి ఓ ఆటాడేసుకుంటున్నారన్న చర్చ గట్టిగా జరుగుతోంది జిల్లాలోదానికి తోడు మోహన్ బాబు రెండో కుమారుడు మంచు మనోజ్ సైతం నేరుగా లోకేష్‌ను పలుమార్లు కలసి తనతో నాన్న, అన్న ఎలా వ్యవహరించారో వివరించారట. కారణాలు ఏవైనాగానీ?. మోహన్‌బాబు విషయంలో చంద్రబాబులాగా కాకుండా?. లోకేష్ గట్టిగా నిర్ణయాలు తీసుకున్నారంటూ? ఉమ్మడి చిత్తూరు టీడీపీ కేడర్ ఖుషీగా ఉన్నట్టు సమాచారం. ఇదే విషయాన్ని సోషల్ మీడియా వేదికగా చర్చకు పెట్టేస్తున్నారు. మన్తో ఎంటర్‌టైన్‌మెంట్ మామూలుగా ఉండదు మరి అంటున్నారు టీడీపీ లీడర్స్. చినబాబు యాక్షన్‌కు పెదరాయుడు రియాక్షన్ ఎలా ఉంటుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీవర్గాలు.

# జగన్ పోరాటం పై ప్రజా స్పందన ఎలా ఉందో?



విశాఖపట్టణం అక్టోబరు 11, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నంలో చేసిన పర్యటన ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆయన ప్రభుత్వం మంజూరు చేసిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు సంస్థలకు అప్పగించరాదు అని వ్యతిరేకత వ్యక్తం చేయడం, దీర్ఘకాలిక ప్రజా ఉద్యమానికి పిలుపునిచ్చడం ప్రధానాంశంగా నిలిచింది. అయితే, ఈ పర్యటన నిజంగా రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో అంచనా వేయడం కష్టం.జగన్ పర్యటనలకు తరచుగా పెద్ద సంఖ్యలో ప్రజలు వస్తారు, కానీ జనమద్దతు నిజానికి ఎంతవరకు ఉందో చెప్పడం అసాధ్యం. గత 15 ఏళ్లుగా ఆయన పర్యటనలకు జన సమూహం వస్తూ ఉంటే, ఆ మద్దతు రాజకీయంగా ఎంత ప్రభావం చూపిందో స్పష్టంగా అర్థం కావడం లేదు. నర్సీపట్నం పర్యటనలో కూడా పెద్ద జనసమూహం ఉత్సాహంతో వచ్చింది. అదే సమయంలో, వ్యతిరేక వర్గాలు కూడా ప్రతిఘటన చూపించాయి. ముఖ్యంగా డాక్టర్ సుధాకర్ మరణం నేపథ్యంలో కొన్ని దళిత సంఘాలు జగన్ పర్యటనను వ్యతిరేకించాయి.ఈ పరిస్థితులు ప్రజల పై జగన్ ప్రభావం అంచనా వేయడం కష్టతరం చేస్తాయి. ప్రజల హైప్ ఉన్నప్పటికీ, వాస్తవ మద్దతు ఎంత ఉందో స్పష్టంగా చెప్పలేమని అనిపిస్తోంది. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఈ పర్యటన విజయవంతమని, ప్రజల మధ్య సానుకూల ప్రభావం చూపించిందని చెప్పడం జరుగుతోంది. అయినప్పటికీ, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పర్యటన సక్సెస్ అయినా, రాజకీయ ఫలితాలు పరిమితమే అన్న టాక్ నడుస్తుంది.ఇంకా, ఈ పర్యటనలో మొదటిసారి వ్యతిరేకతల స్పష్టత గమనించదగ్గది. గతంలో జగన్ పర్యటనలు సులభంగా, ఎటువంటి వ్యతిరేకత లేకుండా సాగాయి, కానీ ఇప్పుడు వివిధ వర్గాల నిరసనలు పర్యటనల్లోకి ప్రవేశించాయి. ఐదేళ్ల పాలనలో ఎదురైన లోపాలు, ప్రజల ఆగ్రహం ఈ పర్యటనల్లో ప్రత్యక్షంగా దర్శనమిచ్చాయి.జగన్ మోహన్ రెడ్డి ఈ పర్యటన ద్వారా ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే, వ్యతిరేకత, మద్దతు మిశ్రమంగా ఉండడం వలన, రాజకీయంగా సాధించిన ఫలితాన్ని అంచనా వేయడం కష్టతరం. నర్సీపట్నం పర్యటన, పార్టీ కోసం ఒక కొత్త పరీక్షగా, రాజకీయ సన్నివేశంలో ప్రత్యేక సందర్భంగా నిలిచింది. మొత్తానికి, జగన్ పర్యటనలో ప్రజల మద్దతు ,వ్యతిరేకత, పార్టీ హైప్ రాజకీయ సవాళ్ల సమ్మేళనం ఒక ప్రత్యేక రాజకీయ పరిస్థితిని సృష్టించింది.

కోటి సంతకాలు

నవంబర్ 25 వరకు సాగే ఈ ఉద్యమం “కోటి సంతకాల ప్రజా పోరాటం” గా నిర్వహించనున్నారు.ఉద్యమం మొదటి దశలో గ్రామస్థాయిలో సంతకాల సేకరణ జరుగుతుంది. నవంబర్ 22 వరకు ప్రతి గ్రామంలో ప్రజలు పాల్గొని తమ సంతకాలను ఇవ్వనున్నారు. నవంబర్ 28న నియోజకవర్గ కేంద్రాల్లో భారీ ర్యాలీలు నిర్వహించనున్నారు. నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో కూడా ప్రజా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది.తరువాత దశలో, నవంబర్ 23న సేకరించిన సంతకాల పత్రాలను నియోజకవర్గాల నుంచి జిల్లా కేంద్రాలకు తరలిస్తారు. నవంబర్ 24న లారీలలో వాటిని తాడేపల్లిలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చి ప్రజల సమక్షంలో ప్రదర్శిస్తారు. చివరిగా నవంబర్ 25న ఆ కోటి సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్నారు.ఈ ఉద్యమం ద్వారా ప్రజల అభిప్రాయం స్పష్టంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనే జగన్ ఉద్దేశ్యంతో ఉన్నారు. ప్రజా ఆస్తులను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఇవ్వడం సరైంది కాదని, ప్రజల ఆరోగ్య హక్కులను కాపాడటానికి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. మెడికల్ విద్య మరియు వైద్య సేవలు ప్రభుత్వ బాధ్యతగా కొనసాగాలని, ప్రజలు కూడా దీనిపై స్పష్టమైన సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. రాజకీయంగా కూడా ఈ ఉద్యమం జగన్ మోహన్ రెడ్డికి ఒక పరీక్షగా మారింది. ప్రజల మద్దతు ఎంతవరకు లభిస్తుందో, ప్రభుత్వం ఈ ఒత్తిడికి ఎలా స్పందిస్తుందో అన్నది ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది.

# లీడర్లు సరే... కేడర్ సంగతేంటీ

విజయవాడ అక్టోబరు 11, ఇటీవలి రోజులలో చోటు చేసుకున్న రాజకీయ పరిణామాలు టీడీపీ , జనసేన పార్టీల మధ్య సంబంధాలపై చర్చనీయాంసంగా మారాయి. ముఖ్యంగా అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేసిన వ్యాఖ్యలు రెండు పార్టీల మధ్య స్వల్ప ఉద్రిక్తతకు దారి తీశాయి. ఈ సంఘటనలతో క్షేత్రస్థాయిలో ఉన్న నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం, సోషల్ మీడియాలో దూషణలకు దిగడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. అయితే ఈ ఉద్రిక్తతలు పైస్థాయిలో అంతగా ప్రభావం చూపలేదని చెప్పాలి.అయితే అగ్రనేతల స్థాయిలో మాత్రం సమన్వయం కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆరోగ్యం బాగాలేదని తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి దాదాపు నలభై నిమిషాలు సమావేశం కావడం, చర్చలు జరపడం రెండు పార్టీల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని చూపించింది. దీంతో తాత్కాలికంగా ఉన్న ఉద్రిక్తతలు చల్లారినట్లు కనిపించాయి. పై స్థాయిలో ఇద్దరు నాయకులు పరస్పర గౌరవం, అవగాహనతో ముందుకు సాగుతున్నారు.విజయవాడ లో జరిగిన “ఆటో డ్రైవర్ల సేవలో” అనే కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇద్దరూ పాల్గొని ఒకే వేదికపై కనిపించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయన సారథ్యంలో రాష్ట్రం ముందుకు సాగుతోందని చెప్పడం కూడా రెండు పార్టీల మధ్య ఉన్న అనుబంధాన్ని బలపరిచింది. దీని ద్వారా అగ్ర నాయకుల మధ్య పెద్ద విభేదాలు లేవని స్పష్టమవుతోంది.అయితే క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది. బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలకు మద్దతుగా నిలిచిన టీడీపీ నాయకులు, దానికి వ్యతిరేకంగా స్పందించిన జనసేన నేతలు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. చిరంజీవి పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను తప్పు అంటున్న జనసేన నాయకులు ఎక్కువగా ఉన్నారు. ఈ కారణంగా కొన్ని నియోజకవర్గాల్లో రెండు పార్టీల మధ్య విభేదాలు పెరుగుతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే నష్టం క్షేత్రస్థాయి నాయకులకే జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇక రాబోయే ఎన్నికల దృష్ట్యా రెండు పార్టీలూ తమ బలం పెంపుపై దృష్టి సారిస్తున్నాయి. జనసేన పార్టీ నూతన నాయకులను ముందుకు తెచ్చే ప్రయత్నంలో ఉండగా, టీడీపీ మాత్రం ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేయాలని చూస్తోంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ అంతర్గత విభేదాలు కొంతమంది స్థానిక నాయకులకు ఇబ్బందులు తెచ్చే అవకాశం ఉంది. అగ్ర నాయకులు పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్న సమయంలో, క్షేత్రస్థాయి నాయకులు కూడా అదే మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఉంది. లేకపోతే పార్టీ బలహీనపడడమే కాకుండా, వారి రాజకీయ భవిష్యత్తుపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

# రాధా ఫ్రెండ్ షిప్... బూమ్ రాంగ్ అవుతుందా



విజయవాడ అక్టోబరు 11, ఉమ్మడి ఏపీలో వంగవీటి కుటుంబానికి ఘనమైన చరిత్ర. వంగవీటి మోహన్ రంగా ఒక చరిత్ర సృష్టించారు. ప్రజా సంఘాల నాయకుడిగా విజయవాడలో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే అయ్యింది ఒక్కసారి మాత్రమే అయినా.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయ్యారు. కాపు సామాజిక వర్గానికి అండగా నిలిచారు. అందుకే ఆయన చనిపోయి మూడున్నర దశాబ్దాలు అయినా ఆయన మాత్రం తెలుగు రాజకీయాల్లో సజీవంగా ఉన్నారు. అయితే ఆయన పేరుతో రాజకీయ పార్టీలు లబ్ది పొందుతున్నాయి తప్ప.. ఆయన వారసుడు వంగవీటి రాధాకృష్ణ మాత్రం లాభపడింది తక్కువ. దానికి ఆయన స్వయంకృతాపరాధం ఉంది. మనం తీసుకునే నిర్ణయాలు.. అనుసరించే వ్యూహం బట్టి రాజకీయాల్లో రాణింపు ఉంటుంది. ఈ విషయంలో మాత్రం ఆయన తొందరపాటు చర్యలే ఆయనకు ఈ పరిస్థితికి తెచ్చిపెట్టాయి.2004లో విద్యార్థి దశలో ఉన్నారు వంగవీటి రాధాకృష్ణ. ఆ సమయంలో పాదయాత్ర చేశారు రాజశేఖర్ రెడ్డి. వంగవీటి మోహన్ రంగ కుమారుడిగా గుర్తించి రాధాకృష్ణను ప్రోత్సహించారు. ఏకంగా అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో గెలిచిన రాధాకృష్ణ 3 పదుల వయసు లోనే అసెంబ్లీలో అడుగుపెట్టారు. అందరి దృష్టిని ఆకర్షించగలిగారు. అయితే 2009లో ఆయన చేసిన తప్పిదం శాపంగా మారింది. ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లిపోయారు రాధాకృష్ణ. రాజశేఖర్ రెడ్డి వద్దని వారించినా వినలేదు. ప్రజారాజ్యం పార్టీలో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అదే ఎన్నికల్లో రెండోసారి కాంగ్రెస్ తరపున గెలిచి ఉంటే తప్పకుండా వంగవీటి రాధాకృష్ణ మంత్రి అయ్యేవారు. ఏపీ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగేవారుఅయితే అదే ప్రజారాజ్యం పార్టీ కాంగ్రెస్లో విలీనం అయిన వేళ చాలా బాధపడ్డారు రాధాకృష్ణ. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ తరఫున 2014 ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ ఓడిపోయారు. వైసీపీ సైతం అధికారంలోకి రాలేదు. కనీసం రాధాకృష్ణకు గుర్తింపు దక్కలేదు. 2019 ఎన్నికల్లో వైసీపీ టికెట్ లభించలేదు. దీంతో తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు రాధాకృష్ణ. అది మొదలు తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో కూటమి తరుపున ప్రచారం చేశారు. అయితే చంద్రబాబుతో పాటు లోకేష్ రాధాకృష్ణకు మంచి అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. కానీ ఇప్పుడు స్నేహితుల రూపంలో ఆయనకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది.వైసిపి హయాంలో కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ వ్యవహరించిన తీరు అందరికీ తెలిసిందే. వారిద్దరి ప్రవర్తన పై వైసీపీలో సైతం అభ్యంతరాలు ఉన్నాయి. అయితే వైసిపి అధికారంలో ఉన్నప్పుడు రాధాకృష్ణను ఆ పార్టీలోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నించినట్లు వార్తలు వచ్చాయి. అదీ జరగలేదు. అయితే ఇప్పుడు రాధాకృష్ణకు మంచి అవకాశాలు దక్కే పరిస్థితి ఉన్న నేపథ్యంలో.. స్నేహం పేరిట వల్లభనేని వంశీతో పాటు నాని ఆయనను కలవడానికి టిడిపి శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. వైసీపీ హయాంలో అధినేత చంద్రబాబుతో పాటు లోకేష్ ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టిన వ్యక్తులతో వంగవీటి రాధాకృష్ణ ఎలా కలుస్తారని టిడిపి శ్రేణులు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు రాధాకృష్ణ రాజకీయ ఎదుగుదలకు సరైన నిర్ణయాలు తీసుకోలేదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్న తరుణంలో.. తన కెరీర్ కు ఇబ్బంది కలిగించే స్నేహాన్ని దూరం పెట్టడమే మేలన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. రాజకీయాలు వేరు, స్నేహాలు వేరు అని అనవచ్చు. కానీ విపరీతమైన ధోరణిలతో వ్యవహరించే అటువంటి వారికి దూరంగా ఉండడం చాలా మేలు. ఈ కారణంతో వంగవీటి రాధాకృష్ణ కూటమి ప్రభుత్వంలో పదవి దక్కదు అని చెప్పలేము కానీ.. వీటిపై అభ్యంతరాలు వ్యక్తం చేసేవారు చాలామంది ఉంటారు. ఇక తెలుసుకోవాల్సింది వంగవీటి రాధాకృష్ణ.

# డాక్టర్లు, లాయర్లతో జనసురాజ్ జాబితా

పాట్నా, అక్టోబరు 11, బిహార్ దంగల్ మొదలైంది. రెండు విడతల్లో నవంబర్ 6, 11 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అధికార జేడీఎస్, బీజేపీ, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్(ఆర్జేడీ, కాంగ్రెస్ తదితరపార్టీలు) నువ్వా నేనా అన్నట్లు పోటీకి సిద్ధమవుతున్నాయి. ఓపీనియన్ పోల్స్ ఇరు పార్టీల మధ్య గట్టి పోటీ ఉంటుందని తెలిపాయి. ఈ నేపథ్యంలో పీకే(ప్రశాంత్ కిశోర్) పార్టీ జన్ సురాజ్ కీలకం కాబోతోంది. 10 శాతం ఓట్లు పొందే అవకాశం ఉందని ఒపీనియన్ పోల్స్ తెలిపాయి. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ బలమైన అభ్యర్థులను బరిలో దించుతున్నారు. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం జాతీయ స్థాయిలో ప్రధాన పార్టీల మధ్య సీట్ల పంచాయితీపై ఇంకా తుది ఒప్పందం కుదరలేదు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ, కాంగ్రెస్ నాయకత్వంలోని మహా ఘట్‌బంధన్ కూటముల్లో సీట్ల పంపిణీని చర్చిస్తూ తీవ్ర సమరసతలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా, చిరాగ్ పాశ్వాన్ నాయకత్వంలోని ఎల్.జె.పీ, జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హెచ్.ఏఎం పార్టీల డిమాండ్లు బీజేపీతో చర్చలను క్లిష్టతరం చేశారు. మహా ఘట్‌బంధన్‌లోనూ ఇదే పరిస్థితి.

జన్ సురాజ్ పార్టీ కొత్త దిశ

ప్రశాంత్ కిశోర్ ఏర్పాటు చేసిన జన్ సురాజ్ పార్టీ తొలి జాబితాలో బీసీలు, మైనారిటీ వర్గాలకు ప్రాధాన్యం ఇచ్చింది. 16% ముస్లింలు, 17% అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన అభ్యర్థుల్లతో, పార్టీ క్లీన్ ఇమేజ్, అవినీతినేని పోరాట శాంప్రదాయాన్ని ఆకర్షిస్తోంది. విద్యావేత్తలు, మాజీ అధికారులు పార్టీలో పోటీ చేసి సామాజిక న్యాయార్థం ప్రతిబింబించే ప్రయత్నం చూపించారు.

ప్రముఖ అభ్యర్థులు

కేసీ.సిన్హా: ప్రముఖ గణిత శాస్త్రవేత్త, పట్నా విశ్వవిద్యాలయం వైస్?ఛాన్సలర్ (సీనియర్ విద్యా నిపుణుడు)

వైబీ.గిరి: పట్నా హైకోర్టు సీనియర్ న్యాయవాది, భారత అదనపు సొలిసిటర్ జనరల్

డాక్టర్ అమిత్ కుమార్ దాస్: పట్నా మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థి, గ్రామీణ ఆరోగ్య సేవా కార్యక్రమ కారులు

జన్ సురాజ్ పార్టీలో ఆయన వర్గీయ పోటీపై ప్రశాంత్ కిశోర్ సొంతంగా పోటీ చేయబోతాడా అని ఉత్కంఠ నెలకొంది. రాఘోపూర్, తేజస్వి యాదవ్ స్థలాలపై ఆయన పోటీ చేయవచ్చు అనే అంచనాలు ఉన్నాయి. కర్గహర్ నుంచి ఆయన బలమైన అభ్యర్థి రితేష్ రంజన్ (పాండే) పోటీ చేస్తోందని తెలుస్తోంది.

ప్రధాన పార్టీల మధ్య సీట్ల పంచాయితీ ఒప్పందం తేలికపాటే కాదని నిపుణులు చెప్తున్నారు

జన్ సురాజ్ పార్టీలో క్లీన్ ఇమేజ్ ఉన్న అభ్యర్థుల పోటీ ప్రజల ఆసక్తిని పెంచుతోంది

మైనారిటీ, బీసీ వోటర్ల మద్దతు శ్రేణి వైపు తెలంగాణ రాజకీయాలు కీలక ఫలితాన్ని ఖరారుచేస్తున్నాయిఈ ఎన్నికల విషయంలో సీట్ల పంచాయితీ, అభ్యర్థుల వ్యక్తిగత ప్రాధాన్యత, మైనారిటీ ఓట్ల ప్రాదాన్యం తదితర అంశాల మేళవింపు ఫలితాలకు మునుపటిలా ఆసక్తిని పెంచుతోంది.

## ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడి వివాహ వేడుకకు బాలకృష్ణ తో కలిసి హాజరైన మంత్రి లోకేష్



మంగళగిరి కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ కుమారుడి వివాహ వేడుకలో మామయ్య నందమూరి బాలకృష్ణ తో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ లో జరిగిన వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు సందీప్, బిందు శ్రీ లేఖలను ఆశీర్వదించారు. వారికి పుష్పగుచ్ఛం అందించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## నాకు పోటీగా షాపు పెడతావా.. నిన్ను చంపేస్తా లం×కొడక అంటూ మంత్రి తుమ్మల అనుచరుడి వీరంగం..

ఖమ్మం ఖమ్మంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అండ దండలతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు రౌడీ అవతారమెత్తాడు. ఖమ్మం నగరంలో తనకు పోటీగా క్రాకర్స్ షాపు పెట్టాడని యజమానిని బూతులు తిడుతూ దాడికి దిగాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు లక్ష్మణ్. పాల్వంచ నుండి వచ్చి ఖమ్మంలో షాపు పెట్టినావు.. బ్రతకాలని లేదారా, లం×కొడకా.. అంటూ దాడికు దిగారు. లక్ష్మణ్ నేలకొండపల్లి మండలం సుర్దేపల్లి గ్రామ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్గా పని చేస్తూ, క్రాకర్స్ బిజినెస్ లోకి దిగాడు. తనకు మంత్రుల అండ ఉందని, షాపు తొలగించక పోతే మనుషులను పంపించి చంపేస్తానని బెదిరింపులకు దిగాడు. అంతటితో ఆగకుండా ఏసీపీకి ఫోన్ చేసి, బూతులు తిడుతూ షాపు తొలగించాలని ఆదేశాలు జారీ చేసాడు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు అసభ్యకరంగా బూతులు మాట్లాడుతూ, రౌడీలా వ్యవహరిస్తున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని వ్యాపారస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

అనకాపల్లి పట్టణంలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది ఈ ప్రమాదం స్కూటీ పై వెళుతున్న వ్యక్తి సిగ్నల్ దాటుతుండగా చోడవరం నుండి అనకాపల్లి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడే ప్రాణాలు కోల్పోయాడు సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై విచారణ చేపట్టారు మృతి చెందిన వ్యక్తి అనకాపల్లి ప్రాంతానికి చెందిన వాడిగా గుర్తించారు అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు

# హాట్ స్పాట్ గా జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక





హైదరాబాద్, అక్టోబరు 11, తెలంగాణ రాజధాని విశ్వనగరం హైదరాబాద్‌లోని కీలకమైన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయంగా హాట్‌స్పాట్‌గా మారింది. సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. తన ఖాతాలో వేసుకోవాలని అధికార కాంగ్రెస్ తహతహలాడుతోంది. రాజాసింగ్ పార్టీని వీడిన నేపథ్యంలో జూబ్లీ హిల్స్‌లో కాషాయ జెండ ఎగరేసి తెలంగాణలో బీజేపీ బలంగా ఉందని నిరూపించాలని కమలనాథులు ఉబలాటపడుతున్నారు. గెలుపు కోసం సర్వం సిద్ధం చేసుకున్నారు. వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నారు. రాబోయే నవంబర్ 11 పోలింగ్‌తో ఈ పోరు ఒకే నియోజకవర్గం వరకే కాక, నగర రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపనుంది. మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానాన్ని దక్కించుకోవటానికి బీఆర్ఎస్ ఆయన భార్య సునీతను బరిలోకి దింపింది. కుటుంబ వారసత్వం, సానుభూతి ఓట్లు బలంగా ఉన్నప్పటికీ అనుభవలేమి, ప్రతిపక్ష రాజకీయాల్లో ఆడ్వాంటేజ్ సృష్టించుకోవడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. పార్టీ అగ్రనేతల మద్దతుతో ఈ సీటు నిలబెట్టుకోవడం బీఆర్ఎస్‌కు ప్రాణాధారమవుతుంది. ఇక అధికార కాంగ్రెస్ అధికార బలంతోపాటు బీసీ కమ్యూనిటీకి చెందిన స్థానిక నేత నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ఎంపికచేసింది. స్థానిక అనుబంధాలను సద్వినియోగం చేసుకునే వ్యూహం ఎంచుకుంది. ఆయన తండ్రి శ్రీశైలం యాదవ్‌కు ఉన్న పాత రాజకీయ బలం కూడా అదనపు మద్దతు ఇవ్వవచ్చు. అయితే పాత కాంగ్రెస్ వర్గాలు, పీజేఆర్ అభిమానులు ఇప్పుడు ఎటు మళ్లుతారన్నది కీలకం.

అభ్యర్థి వేటలో బీజేపీ..

ఇక 2023 ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన దీపక్‌రెడ్డికి మరో ఛాన్స్ ఇవ్వాలా లేక కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాలా అనే విషయంలో బీజేపీ ఉంది. ఈ ప్రాంతంలో ఆంధ్రా సెటిలర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం, ఏపీ టీడీపీతో వివాదరహిత సంబంధాలు ఉండటం బీజేపీకి బలాన్నిస్తుందని భావిస్తున్నారు. అయితే సుమారు 1.4 లక్షల మైనారిటీ ఓటర్ల ప్రాధాన్యం, వారి ఓటు విభజన లేదా సమీకరణ బీజేపీ గెలుపు సమీకరణాన్ని ప్రభావితం చేసే అంశం.

ఫలితంపై ప్రభావం చూపే కీలక అంశాలు

మైనారిటీ ఓటు ఎటు ఒక్కటవుతుందో

సానుభూతి తరహా ఓటు ఎంతవరకు బీఆర్ఎస్‌కు ఉపయోగపడుతుందో

స్థానిక బీసీ అభ్యర్థి ప్రభావం కాంగ్రెస్‌కు ఎంత బలాన్నిస్తుందో

బీజేపీ టికెట్ ఎంపిక, ఆంధ్రా సెటిలర్ మరియు హిందూ ఓటు బేస్ సమీకరణ

గత ఎన్నికల ఫలితాలు ఇలా..


2023 ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ (బీఆర్ఎస్) 80,549 ఓట్లు గెలిచి, కాంగ్రెస్ అభ్యర్థి మోహమ్మద్ అజరుద్దీన్ 64,212 ఓట్లు పొందారు. బీజేపీ దీపక్ రెడ్డి 25,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో సుమారు 3.85 లక్షల మంది ఓటర్లు ఉండగా, మైనారిటీల సంఖ్య 1.20 లక్షలకి పైగా ఉంది. ఈ మైనారిటీ ఓటర్లు ఏ పార్టీకి వస్తే ఫలితం ఆ ఆర్టీకే అనుకూలంగా ఉంటుంది.

బీఆర్ఎస్ సునీత ఆధారంగా సానుభూతి ఓట్లు ఆశించగా, అనుభవ లేమితో కూడిన సవాళ్లు ఎదుర్కొంటోంది

కాంగ్రెస్ నవీన్ యాదవ్ స్థానిక ఉద్యమానికి బలం ఇచ్చే ప్రయత్నంలో ఉంది

బీజేపీ అభ్యర్థి ఎంపిక వేగంగా చేయకపోవడం, మైనారిటీ ఓట్ల విభజన సమస్యలు తదితర అంశాలు దృష్టిలో ఉన్నాయి.

# రుషికొండను ఏం చేద్దాం



విశాఖపట్టణం, అక్టోబరు 11, విశాఖ రుషికొండ భవనాలు మరోసారి చర్చకు వచ్చాయి. ఈ భవనాల వినియోగం విషయంలో ఏపీ ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేకపోతోంది. ఇప్పటికే అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతోంది. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అనివార్య పరిస్థితి ఏపీ ప్రభుత్వానికి ఏర్పడింది. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో 500 కోట్ల రూపాయలతో రుషికొండ భవనాలను నిర్మించారు. కానీ ఎందుకు నిర్మించారో అధికారికంగా ప్రకటించలేదు వైసీపీ ప్రభుత్వం. అయితే అది ముఖ్యమంత్రి పరిపాలన కార్యాలయంగా భావించి నిర్మించారని.. అందులో తప్పు ఏముందని అప్పట్లో వైసీపీ నేతలు ప్రశ్నించేవారు. కానీ ఇప్పుడు దానిపై కనీసం కూడా మాట్లాడడం లేదు. విశాఖలో ల్యాండ్ మార్క్.. విశాఖలో రిషికొండ అనేది ఒక ల్యాండ్ మార్క్. ప్రసిద్ధ పర్యాటక ప్రాంతం. అక్కడ కొండను గుల్ల చేసి పర్యాటక ఆనవాళ్లను తొలగించారు. భారీ భవంతులను నిర్మించారు. పర్యాటక శాఖ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పూర్తి చేశారు. కానీ ఫలానా కోసం నిర్మాణాలు అని చెప్పలేకపోయారు. పనులు పూర్తి చేసి ప్రారంభించలేకపోయారు. విశాఖ పాలనా రాజధానిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అది ముఖ్యమంత్రి కార్యాలయం కోసమేనని అప్పట్లో మంత్రులు ఒకరిద్దరు ప్రకటించారు. కానీ అధికారికంగా ప్రకటించేందుకు అప్పటి వైసిపి ప్రభుత్వం ముందుకు రాలేదు. 2024 ఎన్నికల్లో వైసీపీ గెలిచి ఉంటే మాత్రం ఆ భవనాల నుంచి ముఖ్యమంత్రి తప్పకుండా ప్రారంభించి ఉండేది అన్నది బహిరంగ రహస్యం. అయితే కూటమి అధికారంలోకి వచ్చి 16 నెలలు అవుతోంది. కానీ రుషికొండ భవనాల వినియోగం విషయంలో ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోతోంది. మొన్న ఆ మధ్యన సినిమాల చిత్రీకరణతో పాటు సినీ పరిశ్రమకు సంబంధించి ఉపయోగించుకోవాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం సాగింది. పర్యాటక రంగంలో పేరు మోసిన సంస్థలకు అద్దెకు ఇవ్వాలన్న ప్రతిపాదన కూడా వచ్చింది. ఆపై పర్యాటక అతిథి గృహాలుగా, భారీ ఎగ్జిబిషన్ల నిర్వహణకు అనుగుణంగా తీర్చిదిద్దాలన్న ప్రతిపాదనలు కూడా వచ్చాయి. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. తాజాగా ఈరోజు క్యాబినెట్ సమావేశం జరిగింది. ఆ సమావేశంలో రుషికొండ భవనాలపై మరోసారి చర్చ జరిగింది. భవనాల నిర్వహణ, విద్యుత్ చార్జీలకు నెలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని.. గతంలో రుషికొండ పర్యాటక ప్రాంతం ద్వారా నెలకు కోటి రూపాయలు ఆదాయం సమకూరేదని మంత్రులు ప్రస్తావించారు. ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిందేనని అభిప్రాయపడ్డారు. ఈ తరుణంలో సీఎం చంద్రబాబు ప్రజాభిప్రాయం కోసం ప్రకటనలు ఇవ్వాలని.. ప్రజలు కోరుకున్న విధంగానే రుషికొండ భవనాలను వినియోగించుకుందామని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే రుషికొండ భవనాల విషయం అటు తిరిగి ఇటు తిరిగి ప్రజల చేతుల్లోకి వెళ్లడం విశేషం.

# కమలం లో వినిపించని సౌండ్

ఏలూరు అక్టోబరు 11, ఏపీ బీజేపీలో ఏ స్వరాలూ? వినిపించడం లేదు ఎందుకు? పార్టీలో పూర్తిస్థాయి స్తబ్దత పెరిగిపోవడానికి కారణాలేంటి? చివరికి అధికార ప్రతినిధులు కూడా అధికారికంగా ఎందుకు మాట్లాడలేకపోతున్నారు? వాళ్ళ గొంతులకు అడ్డుపడుతున్నదేంటి? ఎంత అధికార కూటమిలో భాగస్వామి అయినా? కనీసమైన రాజకీయ స్పందనలు కరవవడానికి కారణాలేంటి?ఏపీ బీజేపీలో ఎవ్వరూ సౌండ్ చేయడం లేదు. పార్టీ అధికార ప్రతినిధులైతే? అసలే మాట్లాడ్డం లేదు. స్పందించాల్సిన, నోరు తెరవాల్సిన అంశాలు చాలానే ఉన్నాయి. కానీ?అంతా చూద్దాం? చేద్దాం అన్నట్టు నిర్లిప్తంగా ఉంటున్నారట. ఈ తీరు క్షేత్ర స్థాయిలో కార్యకర్తలను అయోమయంలోకి నెడుతోందన్న చర్చ నడుస్తోంది పార్టీ సర్కిల్స్‌లో. ఎవరి సంగతి ఎలాఉన్నా? కనీసం అధికార ప్రతినిధులైనా మాట్లాడాలి కదా..? వాళ్ళెందుకు రియాక్ట్ అవడం లేదు? అలా ఎందుకు జరుగుతోందని ఆరా తీస్తే? అంతా అధ్యక్షులవారి మహిమ అన్న సమాధానం వస్తోందట. మేం కూడా మా అధ్యక్షుడిని ఫాలో అయిపోతున్నాంలే. ఆయనగారికి లేని దురద మాకెందుకంటూ సన్నిహితుల దగ్గర అంటున్నట్టు సమాచారం. మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవే ఏ విషయంలోనూ ఓపెన్‌గా మాట్లాడ్డం లేదు? ఇక మేమేం నోరు తెరుస్తామని అంటున్నట్టు సమాచారం. మాధవ్ ఎప్పటికప్పుడు సిద్ధాంతాల గురించి చెప్పడమే తప్ప?క్షేత్ర స్థాయిలో రాజకీయ కార్యాచరణపై దృష్టి పెట్టడం లేదన్న అసంతృప్తి ఉందట ఏపీ బీజేపీ వర్గాల్లో. ఆయన జిల్లాల పర్యటనల్లో కూడా సిద్ధాంత పరమైన చర్చలే తప్ప? రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడం, రాజకీయంగా ఉనికి చాటుకోవడం లాంటి అంశాల మీద దృష్టి సారించడం లేదని చెప్పుకుంటున్నారు. ఇటీవల కూటమి కార్యక్రమాల్లో సైతం ఆయన ఫాలోయర్‌లా కనిపిస్తున్నారే తప్ప? రాష్ట్ర అధ్యక్షుడిగా బీజేపీ వాయిస్ వినిపించడంలో వెనకబడుతున్నారన్న అభిప్రాయం బలపడుతోందట. ఆయన ఎందుకు అలా ఉంటున్నారో తెలీక పార్టీ మిగతా నేతలు సతమతం అవుతున్నట్టు సమాచారం. కేంద్రం ఏదైనా కార్యక్రమానికి పిలుపునిస్తేనో, పథకం ప్రారంభిస్తేనో తప్ప? రాష్ట్ర పార్టీకంటూ ప్రత్యేక కార్యాచరణ లేకుండా పోయిందని, అదే పెద్ద మైనస్ అన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది కేడర్‌లో. రాష్ట్ర ప్రజలు ఏం కోరుకుంటున్నారో, అధికార కూటమి భాగస్వామిగా తామేం చేయాలో కూడా క్లారిటీ లేకుండా పోయిందని, ఇదంతా అధ్యక్షుడి ఉదాసీనత వల్లేనన్న చర్చ జరుగుతోందట కమలం వర్గాల్లో. ఏపీ బీజేపీ అధ్యక్షుడు స్పీడు పెంచకపోతే క్షేత్రస్థాయి బలోపేతం కావడం సంగతి తర్వాత? ఉన్న అరకొర బలం కూడా తుడిచిపెట్టుకుపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కార్యకర్తలు.

# దుకాణాలలో తూనికలు, కొలతల అధికారుల తనిఖీలు

ఒంగోలు ప్రకాశం జిల్లా గిద్దలూరు, రాచర్ల మండలంలో శుక్రవారం రాత్రి కూల్ డ్రింక్ షాపులు పలు దుకాణాలపై తూనికలు కొలతల అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఎమ్మార్పీ కన్నా అధిక ధరలు విక్రయిస్తున్న 5 దుకాణ యజమానులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించినట్లు లీగల్ ఇన్స్పెక్టర్ మోసిన్ తెలిపారు. మరో నలుగురు దుకాణదారులపై కేసులు నమోదు చేశామని వారిని కార్యాలయానికి రావాలని ఆదేశించినట్లు తెలిపారు. ఎమ్మార్పీ ధరల కన్నా అధికంగా విక్రయిస్తే దుకాణదారులపై కఠిన చర్యలు తప్పవని తూనికలు కొలతల అధికారులు హెచ్చరించారు.

# కాంగ్రెస్ లో మొదలైన కలకలం

హైదరాబాద్, అక్టోబరు 11, కయ్యాలకు కేరాఫ్‌గా నిలిచే కాంగ్రెస్‌లో అసలు కథ ఇప్పుడే మొదలైంది. జూబ్లీహిల్స్ ఉప సమరం వేళ? అభ్యర్థిని ప్రకటించేదాకా ఒక ఎత్తు.. అభ్యర్థిని ప్రకటించాక మరో ఎత్తన్నట్టు.. ఉడుకు పుట్టించే సిసలైన ఎలక్షన్ ఎపిసోడ్ ఇప్పుడే షురూ అయింది. అధికార పార్టీగా ప్రత్యర్థుల కన్నా ముందుండాల్సిన పార్టీని? ఈ కలహాలు వెనక్కి లాగుతాయా? అంతా సెట్‌రైట్ చేసేందుకు హైకమాండ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించి.. ముందుకు నడిపిస్తాయా? ఇప్పుడే హాట్ టాపిక్‌గా మారింది.స్థానిక సంస్థల ఎన్నికలకు బ్రేక్ పడటంతో.. ఇప్పుడు అందరి దృష్టి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికవైపు మళ్లింది. బస్తీమే సవాల్ అన్నట్టుగా.. ప్రధాన పార్టీలన్నీ పోటాపోటీగా ఉపసమరానికి సన్నద్ధమవుతున్నాయి. అయితే ఇక్కడ మాగంటి సునీత పేరు ప్రకటించి, అభ్యర్థి విషయంలో బీఆర్ఎస్ ఒకడుగు ముందుండగా.. కాస్త లేటైనా మల్లగుల్లాలు పడి నవీన్ యాదవ్‌ను క్యాండిడేట్‌గా కన్ఫామ్ చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇక, బీజేపీ సైతం అదే పనిలో బిజీగా ఉంది. ఏ క్షణమైనా.. తమ అభ్యర్థిని కన్ఫామ్ చేసేందుకు చర్చోపచర్చలు జరుపుతోంది. కాంగ్రెస్‌లో అప్పుడే కల్లోలం మొదలైపోయింది. అంతా సవ్యంగా ఉంటే అది కాంగ్రెస్ పార్టీ ఎందుకవుతుంది? అందుకే అసలు సిసలు జగడం ఇప్పుడే ముదిరినట్టు కనిపిస్తోంది. టిక్కెట్ విషయంలో ఆశలు పెట్టుకున్న నాయకుల సంఖ్య.. అంతకంతకూ పెరిగిపోవడమే దీనికి కారణంగా తెలుస్తోంది. ఎవరికివారు తమస్థాయిలో విశ్వప్రయత్నాలు చేసినా? చివరికి అవకాశం మాత్రం లోకల్ లీడర్ నవీన్ యాదవ్‌కు దక్కింది. దీంతో, ఒక్కసారిగా అసంతృప్తి భగ్గుమంది. అలకలు మొదలైపోయాయిఈ సీటు విషయంలో మొదట్నుంచీ పట్టుబడుతున్న మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్.. తనకు అవకాశం ఇవ్వాల్సిందేనని పార్టీ పెద్దలకు తేల్చి చెప్పారు. అయితే, ఇప్పుడు తనను కాదని, ఏడాది కింద పార్టీలో చేరిన నవీన్‌యాదవ్‌కు టిక్కెట్ కన్ఫామ్ చేయడం? అంజన్‌కు ఆగ్రహం తెప్పించింది. దీంతో, రంగంలోకి దిగిన పార్టీ పెద్దలు? ఆయనను బుజ్జగించేపనిలో నిమగ్నమయ్యారు. మంత్రులు పొన్నం, వివేక్‌లతో పాటు.. ఇంచార్జ్ నటరాజన్ కూడా అంజన్ నివాసానికి వెళ్లి బతిమాలాల్సి వచ్చింది. తనను అవమానించారంటూ.. అంతెత్తున కోపంతో అంజన్ ఎగిరిపడ్డప్పటికీ, పార్టీ లైన్ దాటిపోనంటూ చెప్పడం కొసమెరుపు.జూబ్లీహిల్స్‌లో గల్లీ గల్లీకో లీడర్? ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి అభ్యర్థిగా ఊహించుకున్నారంటే అతిశయోక్తి కాదు. రెహ్మత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, మరో బీసీ నేత మురళీగౌడ్, మరో మాజీ కార్పొరేటర్? ఇలా ఒక్కరేంటి, కండువా వేసుకున్నోడల్లా అభ్యర్థిగా ఫీలైపోయారు. ఆ స్థాయిలో బ్యానర్లు కట్టేసుకుని హడావుడి చేశారు. ఇప్పటికే ఇక్కడ గెలుపు బాధ్యతలను, ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్న మంత్రులు పొన్నం, వివేక్‌లకు? అలాంటి నాయకులను సముదాయించడమే పనిగా మారిపోయింది. వరసబెట్టి అందరి ఇళ్లకూ వెళ్తున్న మంత్రులు.. బాబూ గొడవలొద్దు.. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉందామంటూ అడుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఎలాగూ స్థానిక ఎన్నికలు కూడా లేవు కాబట్టి? ఇక మొత్తంగా జూబ్లీహిల్స్ బైపోల్ మీదే ఫోకస్ పెట్టి విజయం సాధించాలనుకుంటున్న అధికార కాంగ్రెస్‌కు? ఈ నేతల అసంతృప్తి తలనొప్పిగా మారేలా ఉంది. బుజ్జగింపులతో నేతలు అలకవీడినా అభ్యర్థి నవీన్ యాదవ్‌కు పూర్తిస్థాయిలో సహకరిస్తారా? అన్నదే అనుమానాలకు తావిస్తోంది. బీసీ కార్డును తెరమీదకు తీసుకొచ్చిన కాంగ్రెస్.. అందుకు తగ్గట్టే యాదవ వర్గానికి చెందిన అభ్యర్థిని నిలబెట్టింది.2014 అసెంబ్లీ ఎన్నికల్లో మజ్లిస్ తరఫున పోటీ చేసి 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంతో నిలిచిన నవీన్ యాదవ్.. 2018లో కేవలం 18,817 ఓట్లతో సరిపెట్టుకున్నారు. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలో చేరినా అప్పుడు టిక్కెట్ దక్కలేదు. ఇప్పుడు మాగంటి మరణంతో వచ్చిన ఉప ఎన్నికల్లో.. అనూహ్యంగా దక్కిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని భావిస్తున్నారు. మరి, హేమాహేమీలను కాదని.. సీటు దక్కించుకున్న నవీన్ యాదవ్? అంత వీజీగా విజయం సాధిస్తారా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.బీసీ కార్డు పరంగా చూసినా.. యాదవుల ఓట్లు జూబ్లీహిల్స్‌లో పదిహేనువేలకు మించిలేవు. ఃఖీఁ కంచుకోటలా మారిన ఈ స్థానంలో.. మిగితా బీసీ వర్గాలన్నీ గంపగుత్తగా నవీన్ యాదవ్ వెంట నిలుస్తాయనీ చెప్పలేం. ఒకవేళ ఎంఐఎం మద్దతునిస్తుందనుకున్నా? లక్ష వరకూ ఉన్న ముస్లిం ఓట్లు.. పూర్తిస్థాయిలో టర్నవుతాయనీ బలంగా అంచనావేయలేని పరిస్థితి. ఓవైపు సింపతీ యాంగిల్‌లో మాగంటి కుటుంబం ఇప్పటికే జనంలోకి దూసుకెళ్తోంది. బీజేపీ సైతం టఫ్ ఫైట్ ఇచ్చేందుకు సై అంటోంది. ఈ ఈక్వెషన్స్ అన్నీ ఒకెత్తయితే.. కలహాల కాంగ్రెస్‌లో ఎన్నికలవేళ అంతా కలిసి పనిచేయడమన్నది మరో ఎత్తు. మరీ ఈ ఎత్తుల్ని నవీన్‌యాదవ్ ఎలా అధిగమిస్తారనేదే ఆసక్తికర అంశం.

# తెలంగాణలో మరో టెట్ నోటిఫికేషన్

హైదరాబాద్, అక్టోబరు 11, తెలంగాణలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చే నెల లో విడుదల కానుంది. సుప్రీంకోర్టు తాజా తీర్పు కారణంగా.. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులు (ఇన్-సర్వీస్ టీచర్లు) కూడా టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి కానుంది. ప్రమోషన్స్‌కు కూడా టెట్ అర్హతను విధిగా చేయాలని విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. 45 వేల మందికి పైగా ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులు ఈ టెట్ పరీక్ష రాయడానికి సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ నవంబర్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన కీలకమైన తీర్పు నేపథ్యంలో ఈసారి టెట్ నిర్వహణకు సంబంధించిన జీవోలో ముఖ్యమైన మార్పులు చేయనున్నారు. ఈ పరీక్ష నిర్వహణకు విద్యా శాఖాధికారులు సన్నాహాలు చేస్తున్నారు.గతంలో 2011 సంవత్సరం తర్వాత ఉద్యోగంలో చేరే వారికి మాత్రమే టెట్ అర్హత తప్పనిసరి అనే నిబంధన ఉండేది. కానీ.. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుతో ఈ నియమం మారింది. ప్రస్తుతం ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులు (ఇన్-సర్వీస్ టీచర్స్) కూడా టెట్‌లో అర్హత సాధించడం తప్పనిసరి కానుంది.




న్యాయస్థానం ఆదేశాల మేరకు.. ప్రస్తుతం ఉన్న టెట్ జీవోలో సవరణలు చేయాల్సి ఉంది. ఉద్యోగ ప్రమోషన్లకు కూడా టెట్ అర్హత విధిగా ఉండాలనే అంశాలను కొత్త జీవోలో పొందుపరచాలని పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలుస్తోంది.ఈ మార్పుల కారణంగా.. ప్రమోషన్స్ కోసం పోటీ పడే ఉపాధ్యాయులు సహా సుమారు 45 వేల మందికి పైగా ఇన్-సర్వీస్ టీచర్లు రాబోయే రెండేళ్లలో టెట్‌లో తప్పనిసరిగా క్వాలిఫై కావాల్సి ఉంటుంది. ప్రమోషన్లకు దరఖాస్తు చేసుకునే వారిని కలిపితే ఈ సంఖ్య 60 వేల వరకు చేరే అవకాశం ఉంది. వీరంతా రాబోయే పరీక్షకు సమాయత్తం అవుతున్నారు.గతంలో టీఆర్ఎస్ పాలనలో పదేళ్లలో కేవలం నాలుగు సార్లు మాత్రమే టెట్ జరిగింది. వాస్తవానికి.. నిబంధనల ప్రకారం ప్రతి సంవత్సరం రెండు సార్లు ఈ పరీక్షను నిర్వహించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత.. సీఎం రేవంత్ రెడ్డి ఏటా రెండు సార్లు విధిగా టెట్ నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.పాఠశాల విద్యాశాఖ ఈ సంవత్సరం ఇప్పటికే రెండు సార్లు టెట్ నిర్వహించగా.. తాజాగా వచ్చే నెలలో నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పరీక్షను వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై విద్యాశాఖ రివ్యూ పిటిషన్ వేయాలని నిర్ణయించినప్పటికీ.. టెట్ నోటిఫికేషన్ ప్రక్రియ మాత్రం ప్రణాళిక ప్రకారం వచ్చే నెల విడుదల చేస్తామని అధికారులు స్పష్టం చేశారు


# కమలం కామ్...

హైదరాబాద్, అక్టోబరు 11, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ వచ్చింది. ఈ నెల 13న నోటిఫికేషన్ వెలువడుతుంది. కానీ? బీజేపీ ఇంకా తన అభ్యర్థిని ప్రకటించలేదు. అసలా విషయంలో ఒక క్లారిటీ ఉందో లేదో కూడా బయటికి తెలియడం లేదు. అభ్యర్థి ఎంపిక కోసం ముగ్గురు నాయకులతో కమిటీ వేసి అభిప్రాయ సేకరణ కూడా చేసింది పార్టీ రాష్ట్ర నాయకత్వం. ఈ క్రమంలో? త్వరలోనే ముగ్గురు పేర్లతో రాష్ట్ర ఎన్నికల కమిటీ కేంద్ర పార్టీకి లిస్ట్ పంపబోతోందట. మరోవైపు ఈసారిపార్టీ టిక్కెట్ ఆశిస్తున్న వాళ్ళ లిస్ట్ చాంతాడంత ఉంది. ఇక్కడ విశేషం ఏంటంటే.. జూబ్లీహిల్స్ కమలం టిక్కెట్ ఆశిస్తున్న వారిలో పురుషుల కన్నా మహిళలే ఎక్కువగా ఉన్నారు. వాళ్ళలో కొందరైతే గట్టిగానే ప్రయత్నాలు చేసుకుంటున్నట్టు సమాచారం. ప్రస్తుతం రేస్‌లో అరడజన్‌కు పైగా మహిళా నేతల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన జూటూరు కీర్తి రెడ్డి ఈసారి నాకో ఛాన్స్ అంటున్నారట. అందుకు తగ్గట్టే? ఆమె నియోజకవర్గంలో ఎప్పటి నుంచో తిరుగుతున్నారు కూడా. బీజేపీ మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ వీరపనేని పద్మ కూడా సీటు ట్రయల్స్‌లో ఉన్నారు. తనకు సామాజికవర్గం కలిసి వస్తుందని నమ్మకంగా ఉన్నారట ఆమె.ఇక మరో మహిళా నేత ఆకుల విజయ కూడా టికెట్ కోసం గట్టి ప్రయత్నాలే చేసుకుంటున్నట్టు సమాచారం. పార్టీకి చెందిన కొందరు పెద్ద నేతలతో కూడా రికమండ్ చేయించుకుంటున్నారట ఆమె. ఆ నేతలు అభిప్రాయ సేకరణ కమిటీ ముందు తమ మనసులో మాట చెప్పేసినట్టు తెలుస్తోంది. ఇక గత లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్ నుంచి పోటీచేసి ఓడిపోయిన మాధవీలత కూడా టికెట్ రేస్‌లోకి వచ్చేశారట. ఆమె తనకున్న పరిచయాలతో ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేస్తున్నట్టు చెప్పుకుంటున్నాయి పార్టీ శ్రేణులు. రీసెంట్‌గా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును కలిశారు జయసుధ. దీంతో ఆమె పేరు కూడా జూబ్లీ హిల్స్ అభ్యర్థిగా తెరపైకి వచ్చింది.ఇక బండారు దత్తాత్రేయ కూతురు, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బండారు విజయ లక్ష్మి పేరు కూడా వినిపిస్తోంది. విజయలక్ష్మి పేరు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ వినిపించింది? సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏదో ఒక సీట్ నుండి ఆమె పోటీ చేయవచ్చన్న ప్రచారం జరిగినా? సాధ్యపడలేదు. ఇక గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ , బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక రెడ్డి కూడా పార్టీ అడిగితే? పోటీకి సిద్ధమని అంటున్నారట. ఈ రకంగా జూబ్లీహిల్స్ కోసం తెలంగాణ బీజేపీలో మహిళా నేతలు మేమంటే మేమంటూ పోటీలు పడుతున్నారు. ఎవరికంటే ఏం తక్కువ కాదంటూ? సీరియస్ ట్రల్స్‌లో ఉన్నారట. దీంతో పార్టీ అధిష్టానం ఎవరివైపు మొగ్గుకతుందన్న ఉత్కంఠ పెరుగుతోంది.

# హైదరాబాద్ అభివృద్ధి

## రూ. 10 వేల కోట్లు.. ఆ ఏరియాల్లో కూడా మెట్రో..

హైదరాబాద్, అక్టోబరు 11, తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగం ఎదుగుదలకు అనుగుణంగా.. రాష్ట్రంలోని పెట్టుబడి అవకాశాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత నరెడ్కోపై ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైటెక్స్‌లో జరిగిన ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. హైదరాబాద్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ఏటా రూ. 10 వేల కోట్లు కేటాయిస్తోందని.. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ వంటి ప్రణాళికలతో నగర ముఖ చిత్రాన్ని మారుస్తున్నామని తెలిపారు. హైడ్రా చర్యల ద్వారా ప్రభుత్వ భూములు రక్షించబడుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని.. రాష్ట్ర వనరులు, పెట్టుబడి అవకాశాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత నరెడ్కోపై ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. గత రెండేళ్లలో దాదాపు రూ. 20 వేల కోట్లకు పైగా నిధులను హైదరాబాద్ అభివృద్ధికి వినియోగించినట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో నగరం అన్ని దిక్కులా అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలు అమలు చేయనున్నట్లు వివరించారు.హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేందుకు మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రాంతాలను కలుపుతూ నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్డు నగరంలో గ్రామీణ అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది.



మెట్రో వ్యవస్థ హైదరాబాద్ చుట్టూ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో నగరవాసులకు ట్రాఫిక్ నుంచి ఉపశమనం లభించనుంది. వీటితో పాటు.. మురుగు నీటి శుద్ధి కోసం రూ. 4 వేల కోట్లతో అత్యాధునిక మురుగునీటి శుద్ధి కేంద్రాలు నిర్మించబోతున్నారు.హైడ్రా వంటి సంస్థల ద్వారా ప్రభుత్వ స్థలాలు, చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కొంతమందిలో ఈ కఠిన చర్యలు భయం కలిగించినా, ప్రజా ఆస్తులు రక్షించబడుతున్నాయన్న మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాయదుర్గంలో ఇటీవల ఎకరా భూమి రూ. 177 కోట్ల ధర పలకడం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఎంత వేగంగా దూసుకుపోతుందో నిరూపిస్తుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.నరెడ్కో ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి.. కేవలం విల్లాలు, హై-రైజ్ భవనాల నిర్మాణం వరకే పరిమితం కాకుండా.. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో గృహాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లను తమ ప్రభుత్వం గౌరవిస్తుందని పేర్కొంటూ.. వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.చివరగా.. రియల్ ఎస్టేట్ సంస్థలు తమ సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం వంటి సామాజిక రంగాలపై అధికంగా ఖర్చు చేయాలని ఆయన ఆదేశించారు. విద్యారంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 100 ప్రభుత్వ పాఠశాలలు నిర్మించడంతో పాటు.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

# ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా?.

## నలుగురికి గాయాలు

నెల్లూరు కోవూరు జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. భువనేశ్వర్ నుంచి బెంగళూరు వెళ్తున్న ఈ బస్సులో 46 మంది ప్రయాణికులు ఉన్నారు. డ్రైవర్ నిద్రమత్తు వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రయాణికులు చెబుతున్నారు. ఈ ఘటనలో డ్రైవర్తో పాటు నలుగురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు...

# పత్తి, కంది మధ్య గంజాయి సాగు

అదిలాబాద్, అక్టోబరు 11, ఆదిలాబాద్ జిల్లాలోని ఓ గ్రామంలో భారీగా గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పత్తి, కంది పంటల మధ్య అంతర పంటగా సాగు చేస్తున్న 160 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ. 16 లక్షలు. ఈ కేసులో నిందితుడు మిశ్రమ్ భుజంగరావును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి సాగు చేసేవారికి ప్రభుత్వ పథకాలు నిలిపివేయడానికి కలెక్టర్‌కు నివేదికలు పంపనున్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ సాగుపై పోలీసు యంత్రాంగం తన దాడులను ముమ్మరం చేసింది. జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు.. ఆదిలాబాద్ రూరల్ పరిధిలో చేపట్టిన ప్రత్యేక ఆపరేషన్‌లో భారీ మొత్తంలో గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి.ఆదిలాబాద్ గ్రామీణ మండలం, అశోద గ్రామంలో గంజాయిని పెంచుతున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు.. రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ నేతృత్వంలో పోలీసు బృందం పంట పొలాలపై ఆకస్మిక దాడులు నిర్వహించింది. నిందితుడు తన పత్తి, కంది పంటల మధ్యలో అంతర పంటగా చట్టవిరుద్ధంగా గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు పోలీసులు గుర్తించారు.వివిధ ఎత్తుల్లో (మూడు నుంచి ఏడు అడుగుల వరకు) ఉన్న మొత్తం 160 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి వెల్లడించిన ప్రకారం.. వీటి బహిరంగ మార్కెట్ విలువ సుమారు రూ. 16 లక్షలు వరకు ఉంటుంది. ఈ కేసులో మిశ్రమ్ భుజంగరావు (20) అనే అశోధా గ్రామం నివాసిని నిందితుడిగా గుర్తించిన పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల సాగు, రవాణా, వ్యాపారం అనేది జిల్లాలో ఉక్కు పాదంతో అణచివేస్తున్నామని డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. గంజాయి పండించినా.. రవాణా చేసినా, లేదా సేవించినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కేసులో విభిన్న చట్టాల ప్రకారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఇంతేకాకుండా.. గంజాయి సాగు చేస్తున్న వారికి ప్రభుత్వ పథకాలు వర్తించకుండా నిరోధించేందుకు జిల్లా కలెక్టర్ కు నివేదికలు పంపనున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ భారీ గంజాయి మొక్కల పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన రూరల్ సీఐ కె ఫణిధర్, ఎస్సై విష్ణువర్ధన్.. ఇతర సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. గంజాయి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే.. వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసు యంత్రాంగం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోంది. అక్రమ గంజాయి సాగు, రవాణా, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించి, కఠినమైన చర్యలు అమలు చేస్తోంది.

డ్రగ్స్ కట్టడికి ప్రత్యేక వ్యవస్థ 'ఈగల్'.. తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ సమస్యను మూలాల నుంచి పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్ఫోర్స్మెంట్ అనే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో గంజాయి మొక్కల సాగును పూర్తిగా అరికట్టడం.. సరిహద్దుల గుండా జరిగే మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం ఈగల్ ముఖ్య ఉద్దేశం.

# కొత్త రకం మోసం..

# రికార్డుల్లో కుబేరులు..

హైదరాబాద్, అక్టోబరు 11, మోసపోతున్న వారు ఉంటే.. మోసం చేసే వారి సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. ఇటీవల సైబర్ నేరగాళ్లు ఎలాగైనా ఇతరుల సొమ్ము కాజేయాలనే ఉద్దేశంతో వివిధ రకాల పన్నాగాలు వేస్తున్నారు. అందులో కొన్ని విజయవంతం అవుతాయి.. మరికొన్ని ఫెయిల్ అవుతాయి. అయితే ఇక్కడ వీటికి విభిన్నంగా డబ్బులను దోచుకునే ప్లాన్ వేశారు. ఎవరికీ అనుమానం రాకుండా.. కేంద్ర ప్రభుత్వాన్నే మోసం చేసే రేంజ్ కు వెళ్లిపోయారు. ఇంతకు ఏం జరిగింది..? వాళ్లు చేస్తున్న పని ఏంటి..?హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో కొత్త రకం మోసం వెలుగు చూస్తోంది. ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అడ్డా కూలీలు వంటి సామాన్య ప్రజలను కొందరు కేటుగాళ్లు తమ అక్రమ లావాదేవీలకు వాడుకుంటున్నారు. వీరికి తెలియకుండానే.. ఈ అమాయక ప్రజలు ఒక్కసారిగా రికార్డుల్లోకి కుబేరులుగా మారిపోతున్నారు. వీరి పేర్ల మీద బోగస్ కంపెనీలు సృష్టించి.. కోట్ల రూపాయల టర్నోవర్ జరిగినట్టు లెక్కలు చూపిస్తున్నారు. అసలు విషయం ఏమిటంటే.. ఈ మోసగాళ్లు పన్నులు ఎగ్గొట్టడానికి, జీఎస్టీ నుంచి ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ సబ్సిడీని అక్రమంగా పొందడానికి ఈ సామాన్యులను పావులుగా ఉపయోగిస్తున్నారు.ఈ మోసాలు ఎలా జరుగుతున్నాయంటే.. మోసగాళ్లు ముందుగా సామాన్యుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారు. వ్యక్తిగత లోన్, హౌస్ లోన్లు బ్యాంక్ నుంచి ఇప్పిస్తామని.. స్వచ్ఛంద సంస్థల నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామని నమ్మబలుకుతారు. దీని కోసం ఆ ఆటో డ్రైవర్లు, టీ కొట్టు నిర్వాహకులు, అడ్డా కూలీలు.. తమ ఆధార్, పాన్ కార్డు, ఓటర్ ఐడీల జిరాక్స్ కాపీలను ఇస్తారు.కీలకమైన విషయం ఏమిటంటే.. కేవలం ఆధార్ కార్డు ఆధారంగానే



జీఎస్టీ టిన్ నంబర్‌ను పొందే వెసులుబాటును ఈ కేటుగాళ్లు తమ నేరాలకు తెలివిగా వాడుకుంటున్నారు. ఆ పత్రాలను ఉపయోగించి బోగస్ సంస్థల పేరిట జీఎస్టీ రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. ఆ టిన్ నంబర్ల ద్వారా అసలు జరగని వ్యాపార లావాదేవీలు జరిగినట్లు నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి, వాటిని అడ్డుపెట్టుకుని కోట్ల రూపాయల ఇన్పుట్ ట్యాక్స్ క్రెడిట్ సబ్సిడీని దొంగిలిస్తున్నారు.ఈ మోసపోయిన అమాయకులకు తాము చేసిన వ్యాపారం గురించి గానీ.. కోట్ల టర్నోవర్ గురించి గానీ అసలు తెలియదు. ఎప్పుడైతే జీఎస్టీ అధికారులు ఇంటికొచ్చి.. వారి పేరిట వందల కోట్ల లావాదేవీలు జరిగాయని నోటీసులు ఇస్తారో.. అప్పుడే వారు ఉలిక్కిపడి తాము మోసపోయినట్లు తెలుసుకుంటున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో రుణం కోసం ప్రయత్నించిన ఒక ఆటో డ్రైవర్‌కు ఇలాగే రూ. 100 కోట్ల టర్నోవర్‌పై జీఎస్టీ నోటీస్ వచ్చింది. దీంతో తినడానికే సరిగ్గా తిండి లేక.. ఉండటానికి ఇల్లు లేని తమ జీవితం దుర్భరంగా ఉంటే.. ఇంత డబ్బు ఎక్కడి నుంచి వస్తుందని వారు బాధపడి, ఆ నోటీసులకు ఏం సమాధానం చెప్పాలో తెలియక పోలీసులు, లాయర్ల చుట్టూ తిరుగుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఈ ఏడాది 12 నుంచి 15 వరకు ఇలాంటి కేసులు నమోదయ్యాయి. ఇందులో కొన్ని ట్రేడింగ్ కంపెనీలు ఏపీ, మహారాష్ట్రల వ్యాపారులకు ముడి ఇనుము సరఫరా చేసినట్లు లెక్కలు చూపించి.. నకిలీ బిల్లులతో ఏకంగా రూ. 33 కోట్ల ఎఅ పొందారు. అందుకే పోలీసులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మీరు ఈ మోసగాళ్ల బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అందులో.. మీ ఆధార్, పాన్ వంటి ముఖ్యమైన పత్రాలను ఎవరికీ ఇవ్వకూడదు. రుణం తీసుకోవాలంటే నేరుగా బ్యాంకులను మాత్రమే సంప్రదించండి.ఏదైనా కంపెనీలో ఉద్యోగానికి లేదా మరేదైనా అవసరానికి మీ ఐడీ పత్రాలు అడిగితే.. ఆ సంస్థకు సరైన చిరునామా, ఫిజికల్ ఆఫీస్ ఉన్నాయా లేదా అని పరిశీలించండి. ఆన్‌లైన్‌లో కంపెనీ వివరాలు కనిపించకపోతే అది బోగస్ అయ్యే అవకాశం ఉంది. జీతం ఇవ్వడానికి ముందు డబ్బు కట్టమని అడగడం, లేదా అధిక ధర కలిగిన వస్తువులు కొని తిరిగి పంపమని అడగడం వంటివి జరిగితే అది మోసమే అని గుర్తించండి.

## గోడను ఢీకొట్టిన ద్విచక్రవాహనం, ఒకరు మృతి



నూజివీడు నూజివీడు మండలం మిర్జాపురం గ్రామ శివారులో నీ కండ్రిక గొల్లగూడెం సమీపంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పి గోడను ఢీకొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గాయాల పాల ఎక్కడికక్కడే మృతి చెందాడు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. నూజివీడు నుండి హనుమాన్ జంక్షన్ వైపు వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. పోలీసులు మృతుని వివరాలు సేకరిస్తున్నారు

## రైతుల పక్షపాతి మోదీ

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



తెలిపారు. దేశంలోని 1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఏటా రూ.24 వేల కోట్ల నిధులతో ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని నేటి నుండి అమలు చేస్తుండటం శుభ పరిణామమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఢిల్లీలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించి రూ.42 వేల కోట్ల విలువైన అనేక ప్రాజెక్టులను ప్రారంభించారు. దీంతోపాటు ప్రధానమంత్రి ధన ధాన్య క్రుషి

కరీంనగర్ 1.7 కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ధన్ ధాన్య క్రుషి యోజన అమలుకరీంనగర్ డెయిరీకి కేంద్రం నుండి అన్ని విధాలా సహకారం అందిస్తా.కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపేందుకు రాష్ట్ర ప్రభుత్వంలో కొందరు యత్నిస్తున్నారులక్షమంది పాడి రైతులతో నడుస్తున్న సంస్థ ఇది.డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపొద్దని కోరుతున్నాకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.రూ.90.70 కోట్ల నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ పెరుగు కేంద్రాన్ని ప్రారంభించిన బండి సంజయ్.ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతుల పక్షపాతి అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. అంతర్జాతీయ మార్కెట్లో యూరియా ధరలు ఆకాశన్ని అంటుతున్నా ధరలు పెంచకుండా ఆ మొత్తాన్ని కేంద్రమే భరిస్తూ సబ్సిడీ ధరకే యూరియాను అందిస్తున్నారని

యోజన పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని కరీంనగర్ మిల్క్ డెయిరీ ప్లాంట్ వద్ద వీక్షించారు.అనంతరం కేంద్రం, జపాన్ ఇంటర్నేషనల్ సంస్థ జికా ఆర్థిక సహకారంతో రూ.90 కోట్ల 70 లక్షలకుపైగా నిధులతో నిర్మించిన ఆటోమెటిక్ కర్డ్ ప్లాంట్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ ఏమన్నారంటే:ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో రూ.42 వేల కోట్ల విలువైన అనేక పథకాలను ప్రారంభించుకోవడం గొప్ప విషయం. ప్రధానమంత్రి ధన్ ధాన్య క్రుషి యోజన పథకాన్ని కూడా ఈరోజు ప్రారంభం కావడం చాలా సంతోషంగా ఉంది. దేశంలోని 100 జిల్లాలను ఎంపిక చేసి 1 కోటి 70 లక్షల మంది రైతులను అన్ని విధాలా ఆదుకుని లాభాలు కలిగించేందుకే ఈ స్కీంను అమలు చేయడం ఆనందంగా ఉంది. అదే విధంగా తెలంగాణలో 4 జిల్లాల్లో గద్వాల్, నారాయణపేట, నాగర్ కర్నూలు, జనగాం, శనివారం నుండి అమలు.. 24 వేల కోట్ల చొప్పున 6 ఏండ్ల పాటు నిధుల కేటాయింపు.రాజేశ్వరరావు అంటే ఎవరూ గుర్తుపట్టరు. కానీ కరీంనగర్ డెయిరీ రాజేశ్వర్ రావు అంటే అందరికీ సుపరిచితులే. కరీంనగర్ డెయిరీని కష్టపడి ఈ స్థాయికి తీసుకురావడంవల్లే ఆయనకు ఆ పేరు వచ్చింది. కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కరీంనగర్ డెయిరీ, 27 ఏళ్ల చరిత్ర ఉంది. పాల వ్యాపారంలోకి వచ్చి కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడిగా ఎన్నికై కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ 2012లో, ను ఏర్పాటు చేసి ఈరోజు ప్రతిరోజు 2 లక్షల లీటర్ల పాలను సేకరించడంతోపాటు 40 లక్షల లీటర్ల పెరుగును విక్రయించడం మామూలు విషయం కాదు. 600 మందికి ప్రత్యక్షంగా 5 వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించడంతోపాటు లక్ష మంది పాడి రైతులనుండి పాలను కొనుగోలు చేసి వారి జీవితాలకు భరోసా ఇస్తున్న సంస్థ యాజమాన్యానికి నా హృదయ పూర్వక అభినందనలు.కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపేందుకు ప్రభుత్వం లోని కొందరు ప్రయత్నిస్తున్నట్లు నా ద్రుష్టికి వచ్చంది. నేను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతాను. కరీంనగర్ డెయిరీ ప్రొడక్ట్స్ ను ఆపొద్దని, మరింతగా విస్తరిస్తూ ప్రజలకు సేవలందించేలా చూడాలని కోరుతున్నా.

## విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు క్రమశిక్షణ అలవార్చు కోవాలి

### – జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత



పెద్దపల్లి విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక క్రమశిక్షణ అలవరుచుకొని చదువులో రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాలలో పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకొని మంచి చెడు తెలుసుకోవాలని, మహిళలపై సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. టీచర్లకు, తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు స్నేహపూర్వక సంబంధాలు ఉండాలని బ్యాడ్ టచ్, గుడచ్ లపై ప్రతి ఒక్కరు తెలుసుకొని వారితో చర్చించాలన్నారు. స్త్రీలు కరాటే, మార్షల్ ఆర్ట్స్ లో ప్రావీణ్యం సాదించి ఎవరికి వారు స్వీయ నియంత్రణ టెక్నిక్స్ నేర్చుకోవాలని సూచించారు. అనంతరం జడ్జి స్వప్నారాణి మాట్లాడుతూ మొక్కుబడిగా కాకుండా తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా చదివి రాష్ట్రానికి, దేశానికి గర్వపడేలా పేరు ప్రఖ్యాతులు సాధించాలని తెలిపారు. సైబర్ క్రైం మోసాలు, డ్రగ్స్ తో జరిగే నష్టాలను వివరిస్తూ విద్యార్థులకు ఆపరేషన్ సింధూర్ లో మహిళల పాత్ర, దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపతి ముర్ము దేశ సేవలో మహిళల పాత్రలను గుర్తు చేసి ఉత్సాహం నింపారు. అనంత రం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కి విద్యార్థులు స్వయంగా గీసిన ఆమె రూపాన్ని జ్ఞాపికగా అందించడంతో జడ్జి సంతోషం తో పిల్లలను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## అమెరికా కాల్పుల్లో మృతి చెందిన పోలే చంద్రశేఖర్

### మృతదేహానికి మంత్రుల నివాళి



హైదరాబాద్ ఇటీవల అమెరికాలో దుండగుడి కాల్పుల్లో దుర్మరణం పాలైన పోలే చంద్రశేఖర్ మృతదేహానికి శనివారం బీఎన్ రెడ్డి డివిజన్ టీచర్స్ కాలనీలోని ఆయన స్వగృహంలో మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని, అధైర్య పడొద్దంటూ భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బాధిత కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. మృతుడి సోదరులకు అర్హతలకు అనుగుణంగా ప్రైవేట్ లో లేదా అవుట్ సోర్సింగ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## అన్నపర్రు బీసీ హాస్టల్ లో విద్యార్థుల తల్లిదండ్రుల అందోళన

గుంటూరు గుంటూరు అన్నపర్రులోని బీసీ హాస్టల్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. వసతిగృహంలో నిన్న 55 మంది విద్యార్థులకు అస్వస్థతపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేసారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించట్లేదని తల్లిదండ్రుల ఆరోపణ. హాస్టల్ వార్డెన్, వంటమనిషిని వెంటనే తొలగించాలని తల్లిదండ్రుల డిమాండ్ చేసారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందే..

- టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్..
- భూపాలపల్లిలో ధర్నా, రాస్తారోకో..
- లీడర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు..



జయశంకర్ భూపాలపల్లి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాల్సిందేనని తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టిఆర్పీ)జిల్లా నాయకుడు రవి పటేల్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా పార్టీ జిల్లా నాయకులు రవి పటేల్ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ధర్నా, రాస్తారోకో చేశారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రధాన రహదారిపై ధర్నా చేస్తున్న విషయాన్ని గమనించిన ఎస్సై సాంబమూర్తి ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని తమ సిబ్బందితో వెళ్లి ధర్నా చేస్తున్న నాయకులను బలవంతంగా లాక్కెళ్లి, అదుపులోకి తీసుకుని వదిలేశారు. ధర్నా సందర్భంగా టిఆర్పీ జిల్లా నాయకుడు రవి పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలను అణిచివేయడానికి పెద్ద మొత్తంలో పోలీసులను మోహరించి ఉద్యమాన్ని అణిచివేసే విధంగా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు. ఏం జరిగినా తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడేది లేదన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇచ్చే వరకు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు బీసీలపై చిత్తశుద్ధి లేదని, 42 శాతం రిజర్వేషన్లపై అన్ని పార్టీలు తమ ద్వంద వైఖరిని ప్రకటిస్తున్నాయన్నారు. 64శాతం ఉన్న బీసీలు తమ రిజర్వేషన్ల కోసం తెలంగాణ ఉద్యమ తరహాలో మరో ఉద్యమం చేయవలసిన ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ 9లో ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురాకుండా దొంగ కారణాలు చెప్పి వెనకబడేస్తున్నారని విమర్శించారు. అన్ని పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో లేదని, కావున ప్రజలంతా కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి నేతలను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా నాయకులు కరుణాకర్, చంద్రశేఖర్, సంతోష్, శ్రీను, వెంకన్న, సమ్మయ్య, నవీన్, అక్షయ్, సన్నీ, శంకర్రావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నగరానికి.. స్పెయిన్ ప్రెస్టో..

హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా దుస్తులు, యాక్సెసరీస్ సంరక్షణలో అగ్రగామిగా పేరుపొందిన ప్రెస్టో ఇండియా తొలిసారిగా హైదరాబాద్లో అడుగుపెట్టింది. బంజారాహిల్స్ లో నూతనం గా ఏర్పాటు చేసిన స్టోర్లతో తెలంగాణాలో ప్రెస్టో సేవలు అందుబాటులోకి వచ్చాయి. పర్యావరణహిత సేవలందించడం ప్రెస్టో ఇండియా ప్రత్యేకత, మృదువైన క్లీనింగ్ విధానాలతో అత్యాధునిక పరికరాలను ఉపయోగించడం ద్వారా దుస్తుల జీవిత కాలాన్ని పెంచుతూ, వ్యర్థాలను తగ్గిస్తూ, పర్యావరణంపై ప్రభా వాన్ని తగ్గిస్తుంది. ఈ సందర్భంగా ప్రెస్టో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ య్వో మెట్ జెలార్ మాట్లాడుతూ.. హైదరాబాద్ వాసులు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన దుస్తుల సంరక్షణ సేవలను పొందడానికి అర్హులని తెలిపారు. వారికి తగిన సౌలభ్యం, నాణ్యతతో కూడిన సేవలు అందించడమే తమ లక్ష్యమని అన్నారు. సంస్థ అందించే సేవల్లో డ్రై క్లీనింగ్, లాండ్రీ, దుస్తుల మార్పులు (అల్టరేషన్), షూ, బ్యాగ్ సం రక్షణ వంటి సేవలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 25 దేశాల్లో 300కి పైగా స్టోర్లతో ఇప్పటి వరకూ 1.5 కోట్లకు పైగా దుస్తులు, యాక్సెసరీస్కు సేవలందించామని పేర్కొన్నారు.

## పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైన స్టార్ హీరో విజయ్ దేవరకొండ, సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్, టాలెంటెడ్ డైరెక్టర్ రవికిరణ్ కోలా కాంబినేషన్ క్రేజీ మూవీ

స్టార్ హీరో విజయ్ దేవరకొండ ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ లో నటిస్తున్న కొత్త సినిమా ఈ రోజు హైదరాబాద్ లో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. రాజా వారు రాణి గారు సినిమాతో ప్రతిభావంతమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న రవి కిరణ్ కోలా ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్వీసీ సంస్థలో వస్తున్న 59వ సినిమా ఇది. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ



సరసన కీర్తి సురేష్ నాయికగా నటిస్తోంది. ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇవ్వగా, ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి కెమెరా స్విచ్ఛాన్ చేశారు. దర్శకుడు హను రాఘవపూడి ఫస్ట్ షాట్ డైరెక్షన్ చేశారు. రూరల్ యాక్షన్ డ్రామా నేపథ్యంతో తెరకెక్కనున్న ఈ సినిమా ఈ నెల 16వ తేదీ నుంచి రెగ్యులర్ షూటింగ్ కు వెళ్లనుంది. ఈ ప్రెస్టీజియస్ మూవీని వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

నటీనటులు – విజయ్ దేవరకొండ, కీర్తి సురేష్, తదితరులు

## మిత్ర మండలి' చిత్రం సెన్సార్ పూర్తి.. యు/ఎ సర్టిఫికెట్



ప్రియదర్శి, నిహారిక ఎన్ ఎం హీరో హీరోయిన్లుగా విజయేందర్ దర్శకత్వంలో బీవీ వర్క్స్ బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్తాస్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీ అక్టోబర్ 16న రిలీజ్ కాబోతోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన సాంగ్స్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీ కూడా వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఇక రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న క్రమంలో సెన్సార్ కార్యక్రమాల్ని కూడా చిత్రయూనిట్ పూర్తి చేసుకుంది.

'మిత్ర మండలి' ఆద్యంతం వినోదభరితంగా ఉందని, సమాజంలోని వ్యవస్థల మీద సున్నితంగా విమర్శనాస్త్రాల్ని సంధించారని కొనియాడారు. 'మిత్ర మండలి'ని బడ్డీ కామెడీ యాంగిల్‌లో చూపిస్తూనే మంచి సెటైరికల్ మూవీగా తెరకెక్కించారని అభినందించారు. అన్ని వర్గాల ప్రేక్షకులు చూడాల్సిన చిత్రమని 'యు/ఎ' సర్టిఫికెట్‌ను జారీ చేశారు. ఆద్యంతం అందరినీ ఆకట్టుకునేలా 'మిత్ర మండలి'ని తెరకెక్కించారు.

'మిత్ర మండలి' చిత్రంలో ప్రియదర్శి, నిహారిక ట్రాక్.. విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా కామెడీ హైలెట్ కానుందని అర్థం అవుతోంది. ఇక స్పెషల్ అట్రాక్షన్‌గా వెన్నెల కిషోర్, సత్య, వీటీవీ గణేష్ పాత్రలు ఉండబోతోన్నాయి. అందరినీ సర్ ప్రైజ్ చేసేందుకు బ్రహ్మానందం కూడా కనిపించబోతోన్నారు. పాజిటివ్ బజ్ క్రియేట్ చేసిన ఈ మూవీని అక్టోబర్ 16న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

నటీనటులు : ప్రియదర్శి, నిహారిక ఎన్‌ఎమ్, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా నటించారు, వీరిలో వెన్నెల కిషోర్, సత్య, విటివి గణేష్ తదితరులు

# నేను లెఫ్టిస్టూ కాదు.. రైటిస్టూ కాదు

విజయవాడ, అక్టోబరు 11 స్త్రీ శక్తి అసమాన్యం. సూర్యుడిని సైతం మింగేయగలిగేంత అమోఘమైన శక్తి వారి సొంతం. భారతీయ సంస్కృతి, సంప్రదాయం, ధర్మం మహిళలకు అత్యున్నతమైన స్థానం ఇచ్చిందని' ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. తనకు పుస్తకాలు చదవడం చిన్నప్పటి నుంచి అలవాటు అని, మొదటగా నాకు మా అమ్మ బుచ్చిబాబు రాసిన 'చివరకు మిగిలేది' అనే పుస్తకం ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. ఆమె సూర్యుడిని కబళించింది అనే పుస్తకం రాసిన లక్ష్మీ ముర్డేశ్వర్ పురి అత్యున్నత పదవులు నిర్వహించి, మరో వైపు పుస్తకాలు రాయడం గొప్ప విషయం అని ప్రశంసించారులక్ష్మీ ముర్డేశ్వర్ పురి లాంటి ఎందరో ఉన్నతమైన నారీమణుల ఆలోచన మహిళా సాధికారతకు అద్దంపడుతుందన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లివారి కళాక్షేత్రంలో జరిగిన 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. లక్ష్మీ ముర్డేశ్వర్ పురి రచించిన నవల తెలుగు అనువాద రూపం 'ఆమె సూర్యుడిని కబళించింది' పుస్తకాన్ని తెలుగులో సీనియర్ జర్నలిస్ట్ ఎ.కృష్ణారావు అనువదించారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "పుస్తకాలు చదవడం వల్ల మానసిక దృఢత్వం ఏర్పడుతుంది. విశాలమైన, విస్తృతమైన ఆలోచనల్ని పెంపొందిస్తుంది. మానసిక పరిపక్వత మనలో పెరగడానికి సామాజిక అంశాలపై మనదైన అవగాహన పెంచుకోవడానికి పుస్తకాలు చదవాలి. నేను విభిన్నమైన పుస్తకాలను చదువుతాను. ఇప్పుడు కారులో వస్తూ వనవాసి అనే పుస్తకాన్ని మరోసారి చదివాను. 1914, 1920ల కాలంలో కోల్‌కతాలోని పరిస్థితి సామాజిక అంశాలను వనవాసిలో చక్కగా వివరించారు. ఒక్కో పుస్తకంలో ఒక్కో రకమైన అంశం దాగి ఉంటుంది. మన మెదడు చురుకుగా పని చేయడానికి, కొత్తగా ఆలోచించడానికి పుస్తక పఠనం ఉపయోగపడుతుంది. లక్ష్మీ పురి రాసిన పుస్తకంలో స్త్రీని అత్యంత శక్తిమంతమైన మనిషిగా చూపడం ఆమె ఉన్నతికి నిదర్శనం. నన్ను చాలా మంది లెఫ్ట్ భావాలు వదిలేసిన వ్యక్తిగా పేర్కొంటారు. కానీ నేనెప్పుడూ లెఫ్టిస్టు కాదు... అలాగనీ రైటిస్టూ కాదు.. నేను ఎప్పుడూ ఒకేలా ఉంటారు, ఒకేలా ఆలోచిస్తాను. వామపక్షవాదులు రాసిన పుస్తకాలు చదివాను, వారితో పరిచయాలు ఉన్నాయి. అలాగే జాతీయవాద భావాలు ఉన్న పుస్తకాలు సైతం చదువుతాను. భారతీయ సంస్కృతి, మన ధర్మం గురించి తెలుసుకుంటాను. దేశ భక్తి విషయంలో స్పష్టమైన అభిప్రాయం ఉంది. బయటకు వెళ్లినప్పుడు కూడా విభిన్న రకాల పుస్తకాలను వెతికి కొంటా. ఎందుకంటే ప్రతి పుస్తకం విలువైనదే. మనకు పుట్టుకతోనే దేశభక్తి రావాలని కోరుకునే వ్యక్తిని నేను' అన్నారు పవన్ కళ్యాణ్. లక్ష్మీ పురి రాసిన ఆమె సూర్యుడిని కబళించింది పుస్తకం భారతీయ మహిళల శక్తిని చాటి చెబుతుంది. ఈ పుస్తకంలో మాలతి అనే పాత్రను వర్ణించడం, ఆ పాత్రను బలంగా ముందుకు తీసుకువెళ్లడంలో శ్రీమతి లక్ష్మీ పురి గారి రచనా శక్తి గొప్పగా అనిపిస్తుంది. చదివించేలా ఆమె రచనా శైలి ఉంటుంది. అందరిలో ఉత్సుకతను రేపేలా పుస్తకానికి పేరు పెట్టడం విశేషం. భారత వ్యవస్థ పూర్తిగా మాతృస్వామ్య వ్యవస్థ. స్త్రీని గౌరవించుకోవడంలో, ఆమెను పూజించడాన్ని భారతీయులు గొప్పగా భావిస్తారు. పుస్తకం విషయానికి వస్తే పీకా అనే యువకుడు మాలతి, కమలలను ఏడిపిస్తూ ఉండడం, దానికి బలంగా మాలతి స్పందించడంతో మొదలై.. ఆమె శక్తి మరింత పెంపొందేలా పుస్తక రచనను తీసుకువెళ్లారు. ఇది ప్రతి ఒక్కరు చదవాల్సిన పుస్తకం 'ఆమె సూర్యుడిని కబళించింది' అన్నారు.

## తనను తప్పించడంపై దీపికా హాట్ కామెంట్స్

హైదరాబాద్, అక్టోబరు 11 స్టార్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ 'స్పిరిట్' మూవీ నుంచి దీపికా స్థానంలో 'యానిమల్' బ్యూటీ త్రిప్తి డిమ్రిని తీసుకున్నారు. ఆ తర్వాత తన స్టోరీని లీక్ చేశారంటూ పెట్టిన ట్వీట్ కూడా హాట్ టాపిక్‌గా మారింది. దీనిపై దీపికా సైతం పరోక్షంగా స్పందించారు. ఇక రీసెంట్‌గా ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ 'వైజయంతీ మూవీస్' కూడా ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' సీక్వెల్ నుంచి దీపికాను తప్పిస్తున్నట్లు ప్రకటించింది. ఆమె సీక్వెల్‌లో భాగం కారంటూ వెల్లడించింది. వర్కింగ్ అవర్స్, కండీషన్స్ పెట్టడం వల్లే ఆమెను తప్పించారనే ప్రచారం సాగింది. దీనిపై అటు సోషల్ మీడియాలోనూ పెద్ద చర్చే జరిగింది. తాజాగా వర్కింగ్ అవర్స్‌పై దీపికా రియాక్ట్ అయ్యారు. వర్కింగ్ అవర్స్, కండీషన్స్ వల్లే ఆమెను తప్పించినట్లు వార్తలు వచ్చాయి. అగ్ర హీరోలు ఎన్నో ఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని... ఇదేమీ రహస్యం కాదని అన్నారు దీపికా పదుకోన్. 'ఓ ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బంది పెట్టే వారిని నేను అంగీకరించనని తేల్చి చెప్పారు. ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో చాలా మంది సూపర్ స్టార్స్, అగ్ర హీరోలు ఎన్నో ఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేమీ రహస్యం కాదు. అయితే, ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పుదోవ పడుతుంది.అందుకే వారి పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలా మంది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు... వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకూ మాత్రమే షూటింగ్‌ల్లో పాల్గొంటారు. వీకెండ్స్‌లో పని చేయరు.' అని తెలిపారు.సైలెంట్‌గా యుద్ధాలు చేయడం మాత్రమే నాకు తెలుసు. అలా చేస్తేను అది గౌరవం, హుందాగా ఉంటుంది.' అంటూ చెప్పారు.

## ఉపాసనకు పూజ నేర్పిస్తున్న సురేఖ

హైదరాబాద్, అక్టోబరు 11 మెగాస్టార్ చిరంజీవి కోడలు, రామ్ చరణ్ భార్య ఉపాసన గురించి ఎంత చెప్పినా తక్కువే. ఉపాసన తెలుగింటి మహిళగా తన విధులు తాను నిర్వహిస్తూ, ఒక ఎంట్రప్రెన్యూర్‌గా కూడా సక్సెస్ ఫుల్ జర్నీ కొనసాగిస్తుంది. ఓ వైపు ఫ్యామిలీ, మరో వైపు అపోలో హాస్పిటల్ వైస్ చైర్ పర్సన్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, తన విధులను తాను సక్రమంగా నిర్వహిస్తుంటుంది. అంతే కాకుండా సోషల్ మీడియాలో కూడా చాలా యాక్టివ్‌గా ఉంటూ ఎప్పుడూ తన అభిమానుల ఏదోఒక విషయాన్ని పంచుకుంటుంది.ఉపాసన, తన అత్తయ్య, చిరంజీవి సతీమణి సురేఖ తో కలిసి అత్తమ్మాస్ కిచెన్ అనే బిజినెస్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. వీరిద్దరు కలిసి ఎన్నో డిఫరెంట్ వంటలను ప్రిపేర్ చేస్తూ, అమ్ముతుంటారు. అయితే తాజాగా ఉపాసన తన అత్తమ్మతో కలిసి ఇంట్లో స్పెషల్ పూజ నిర్వహించారు. దానికి సంబంధించిన ఫొటోస్, వీడియో తన సోషల్ మీడియాలో షేర్ చేయగా, అవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయిఉపాసన పూజకు సంబంధించిన వీడియో షేర్ చేయగా, అందులో తన అత్తమ్మ పూజ చేసే విధానం, దాని నియమాలు పద్ధతులు అన్నింటిని చక్కగా తెలుసుకుంటూ, అత్తమ్మ చెప్పిన విధంగా ప్రతి నియమాన్ని పాటించింది. అమ్మావారికి పూజచేస్తూ, అత్తమ్మ చెప్పిన ప్రతి ఆ చారాన్ని ఫాలో అయ్యింది.ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ ఉపాసన తన ఇన్ స్టాలో పోస్ట్ చేసింది. అందులో వీడియోలో పూజకు సంబంధించిన కొన్ని విషయాలు అభిమానులతో పంచుకుంది. మా ఫ్యామిలీలో ఏ చిన్న పండుగైనా సరే చాలా ఘనంగా జరుపుకుంటాం. అత్తమ్మ ఏం చేసినా, ఫ్యామిలీ మొత్తం కలిసి పండుగ చేసుకునేలా చేస్తుంది. ఫ్యామిలీ అంత కలిసి పండుగను సెలబ్రేట్ చేసుకుంటాం అని చెప్పుకొచ్చిందిఈ రోజు నేను అత్తమ్మ నుంచి పూజ, పండుగకు సంబంధించిన చాలా విషయాలు నేర్చుకున్నాను, పూజా విధనం, ఆచారాలు, పూజ చేసే క్రమంలో ఎలాంటి నియమాలు పాటించాలి. దీని విశిష్టత ఇలా చాలా అంశాల గురించి, అత్తమ్మ నుంచి నేర్చుకున్నానంటూ చెప్పుకొచ్చింది.ప్రస్తుతం ఉపాసన షేర్ చేసిన మెగాస్టార్ చిరంజీవి ఇంట్లోని పూజ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇక వీటిని చూసిన వారందరూ, మీ బాండింగ్ సూపర్, క్యూట్ ఫ్యామిలీ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మరి మీరు కూడా ఆఫొటోస్ పై ఓ లుక్ వేయండి.

# తెలంగాణను ఫార్మా,ఐటీ హబ్ గా తీర్చిదిద్దుతాం , మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



హైదరాబాద్ కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అల్యూమిని(1974-2025) గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు..కేయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

మంత్రులు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీ ఫార్మా అల్యూమ్ని గోల్డెన్ జూబ్లీ వేడుకలకు హాజరుకావడం ఎంతో సంతోషంగా ఉన్నది. నాతో పాటు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటీ, ఇండస్ట్రీస్ డైనమిక్ మినిస్టర్ శ్రీధర్ బాబుచ కేయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాప్ రెడ్డి, ఇతర అతిథులకు,యూనివర్సిటీ ఫ్యాకల్టీ, పూర్వ విద్యార్థులు, ముఖ్యంగా ఇక్కడికి విచ్చేసిన విద్యార్థులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు, నమస్కారం. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ గోల్డెన్ జూబ్లీ పురస్కరించుకుని నిర్వహకులు ఈ విశిష్ట సదస్సును నిర్వహించడం చాలా గొప్ప విషయం. ఈ వేడుకలు ఇంత ఘనంగా నిర్వహిస్తున్న ఐజ ఫార్మా అల్యూమ్ని అసోసియేషన్ సభ్యులకు నా హృదయపూర్వక అభినందనలు. పూర్వ విద్యార్థులు అంతా తిరిగి ఒక వేదికను ఏర్పరచుకుని సమాజానికి వారిందిస్తున్న సేవలు గుర్తు చేసుకోవడం,భవిష్యత్ తరాలకు మార్గ నిర్దేశనం చేయడం..విలువలతో కూడిన విద్యకు నిదర్శనంగా చెప్పుకోవచ్చని అన్నారు.

ముఖ్యంగా ఫార్మసీ వృత్తి అనేది సమాజం పట్ల హ్యూమానిటీకి,పరిశోధన, నూతన ఆవిష్కరణలకు మధ్య వారధిగా పనిచేస్తుంది. "డాక్టర్ ట్రీట్ మెంట్ చేస్తారు...ట్రీట్ మెంట్ లో ఇచ్చే మెడిసిన్ పేషంట్ ను క్యూర్ చేస్తుంది. ఆ మెడిసిన్ ఎలా పనిచేస్తుంది,దేనికి పనిచేస్తుంది,ఎంత మోతాదు అనే పరిశోధన చేసేది మీరే కదా..ప్రజల ఆరోగ్యం, భద్రత కోసం మీరు అందించే సేవలు వెలకట్టలేనివి. సమాజం కోసం మీ మేధస్సును ధారరపోస్తారు. నల్గొండ జిల్లా సంకిశాల ప్రాంతానికి చెందిన పైళ్ల మల్లారెడ్డి 35 ఏళ్లుగా ఫార్మా రంగంలో ఉన్నారు. ఆయన న్యూ యార్క్ లో బ్యాక్టోలాక్ ఫార్మాస్యూటికల్,పలు కంపెనీలకు చైర్మన్ గా ఉన్నారు. ఆయన మార్కెట్ నెట్ వర్త్ సుమారు 10వేల కోట్లు. గ్రామీణ ప్రాంతానికి చెందిన పైళ్ల మల్లారెడ్డి లాంటి వారిని నేటి ఫార్మా విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలి. విద్య అనేది మనలో వెలుగు నింపుతుంది, తరతరాలకు ప్రేరణ ఇస్తుంది. అందుకే మా నల్గొండ మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో కొత్తగా బి ఫార్మసీ, ఎం ఫార్మసీ కోర్సులు ఏర్పాటుకు కృషి చేశాను నల్గొండ ప్రాంతంలో దివీస్ లాంటి ప్రముఖ ఫార్మా కంపెనీలు ఉన్నాయి.

ఇట్లాంటి సంస్థలు తెలంగాణ నే కాదు యావత్ భారతదేశాన్ని అభివృద్ధిలో, నూతన ఆవిష్కరణలో,సమాజ సేవ మార్గంలో నంబర్ వన్ గా నిలిపే మూల స్తంభాలుగా ఉంటాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. గత అయిదు దశాబ్దాలుగా యూసిపిఎస్సి ఔషధ విద్య, పరిశోధన మరియు సామాజిక సేవల్లో అగ్రగామిగా నిలిచింది. విద్యార్థుల్లో మేధస్సుతో పాటు నైతిక విలువలను పెంపొందించడం ద్వారా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అకాడమిక్, ఇండస్ట్రీ, నియంత్రణ సంస్థలలో నాయకులుగా ఎదిగేలా చేసింది.ఇక్కడి పూర్వ విద్యార్థులు పరిశ్రమలలో, పరిశోధనలో, నియంత్రణ సంస్థలలో చేసిన కృషి ఈ సంస్థ యొక్క దూరదృష్టి మరియు సమగ్ర విద్యను ప్రతిబింబిస్తుందని అన్నారు.

విద్యార్థుల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం అల్యూమ్ని అందిస్తున్న సహకారం వారికి ఉన్న దాతృత్వ మనసుకు నిదర్శనం. ఈ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ గత విజయాల జ్ఞాపకాన్ని మాత్రమే కాకుండా, భవిష్యత్ ఆవిష్కరణలకు,సహకారానికి ప్రేరణగా నిలవాలని కోరుకుంటున్నాను. ఫార్మా రంగం అభివృద్ధి కోసం మా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఇండస్ట్రీస్ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో అనేక చర్యలు చేపడుతుంది. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఓఆర్ఆర్ నిర్మించాం..శంషాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మించాం.అది అనేక పరిశ్రమలు వచ్చేందుకు కీలక భూమిక పోషించిందని అన్నారు.

ఇప్పుడు రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించబోతున్నాం..ఓఆర్ఆర్ నుండి ఆర్ఆర్ఆర్ కు రేడియల్ రోడ్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇది పారిశ్రామిక వృద్ధికి దోహద పడుతుంది. తెలంగాణను అగ్రగామిగా నిలిపేందుకు మా క్యాబినెట్ అంతా కలసి అన్ని రకాల చర్యలు చేపడుతున్నాం. ఐటీ,ఫార్మా హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ఇక్కడికి వచ్చిన ఫార్మా ప్రముఖులు, ప్రొఫెసర్స్ అందరూ మరిన్ని నూతన ఆవిష్కరణలు చేయాలని,భగవంతుడు వారికి మరింత శక్తిని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కాకతీయ విశ్వవిద్యాలయం నుండి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి, విద్య, పరిశోధనల ద్వారా రాష్ట్రం మరియు దేశానికి మరింత సేవ చేయాలని ఆశిస్తున్నానని అన్నారు.

# రాజ్యాంగ పరమైన రిజర్వేషన్లే ముద్దు

# పార్టీల పరమైన రిజర్వేషన్లు వద్దు– దాసు సురేశ్..

×50 శాతం రేజర్వేషన్ల పరిమితి మించవద్దన్న హై కోర్ట్ మధ్యంతర ఉత్తర్వును ప్రభుత్వం సవాల్ చేయాలి..

×స్టే ను వెకేట్ చేయించడం, సుప్రీం కోర్ట్ లో రివ్యూ పిటిషన్ పై సీఎం రేవంత్ రెడ్డి తక్షణమే చొరవ చూపాలి..

×బీసీ రిజర్వేషన్ ల అంశాన్ని రాజకీయ పార్టీలు రాజకీయం చేయడం మానాలి..

×42 శాతం బీసీ రేజర్వేషన్లను అమలు చేయాల్సిన భాద్యత రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలదే..

×బీసీ రాజకీయ బానిసత్వ విముక్తి కోసమే ప్రజా ఐక్య కూటమి ప్రయత్నాలు .. కలిసి రావాల్సిందిగా బీసీ సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలకు పిలుపు..

×త్వరలోనే అఖిలపక్ష ఆంతరంగిక సమావేశం, ఐక్య కార్యాచరణ ప్రకటన..

×బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్

హైదరాబాద్ అక్టోబర్ 11 రాజ్యాంగపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రజా ఐక్య కూటమి కన్వీనర్ బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ డిమాండ్ చేశారు. ఈరోజు సచివాలయం మీడియా పాయింట్ వద్ద దాసు సురేష్ మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల ప్రక్రియకు 50 శాతం రిజర్వేషన్ ల పరిమితికి హైకోర్టు అభ్యంతరం పెట్టిందన్న కారణంతో బీసీలకు పాత పద్దతిలో స్థానిక ఎన్నికలకు వెళితే బీసీ సమాజం చూస్తూ ఊరుకో బోదని హెచ్చరించారు. 50% రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేసేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చే బాధ్యత ప్రభుత్వాని దేనిని పేర్కొన్నారు. హైకోర్టు స్టేను కారణంగా చూపుతూ పార్టీ పరంగా బీసీలకు 42 శాతం సీట్లు కట్టబెడతామని మభ్యపెట్టే మాటలు వద్దు అన్నారు. బీసీలను రాజకీయ బానిసత్వం నుంచి విముక్తం చేసే దిశగా ఇకపై మరింత గట్టి అడుగులు వేస్తామని తెలిపారు. ఇది ఐక్య కూటమి పోరాటంతోనే సాధ్యమవుతుందని స్పష్టంగా తెలిపారు.బీసీ రాజకీయ ఆకాంక్షల కోసం ప్రజా ఐక్య కూటమి సమర శంఖం పూరించినట్లు చెప్పారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణాల సహకారాన్ని కూడగట్టేలా ప్రజా ఐక్య కూటమిని ఏర్పాటు చేసినట్లు దాసు సురేష్ చెప్పారు. ఇది కేవలం ఓ సమాఖ్య కాదని, ప్రజాస్వామ్యంలో ప్రతి వర్గానికీ రాజకీయ హక్కులు, ప్రాతినిధ్యం కలిగించేందుకు ఒక ఉద్యమ శక్తిగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. రాష్ట్రం, దేశవ్యాప్తంగా బీసీలను రాజకీయ బానిసత్వం నుండి విముక్తం చేయడం ప్రజా ఐక్య కూటమి ప్రధాన లక్ష్యమని దాసు సురేష్ పేర్కొన్నారు. 42% రిజర్వేషన్ అమలు కోసం నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు.రాజకీయపరమైన రిజర్వేషన్లు వద్దు ? రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు ముద్దు" అని దాసు సురేష్ సురేష్ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ ఉద్యమం కేవలం బీసీల కోసమే కాదు ? ప్రజాస్వామ్య హక్కుల సాధన కోసం జరుగుతున్న పోరాటమని.. ప్రతి వర్గం భాగస్వామ్యం కలిగి, న్యాయ సమాజ నిర్మాణంలో చేతులు కలపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కమిటీ: వీరేందర్ గౌడ్ ,యువజన వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్ ,రిటైర్డ్ ప్రభుత్వ అధికారి ప్రసన్న,గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, రాష్ట్ర కమిటీ సభ్యులు సరస్వతి, వంగ రవి యాదవ్, లక్ష్మణ్, మదన్ యాదవ్, లక్ష్మి, జ్యోతి మాదేవి, భాగ్యలక్ష్మి, వరుణ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అధికంగా ఆందోళన నిద్రలేమి వంటి

# కారణాల వల్ల హైబీపీ వస్తుంది

హైదరాబాద్ అక్టోబర్ 11 ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అధిక శాతం మంది హైబీపీ సమస్యతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. హైబీపీనే హైపర్ టెన్షన్ అని కూడా పిలుస్తారు. రక్తనాళాల గోడలపై రక్తం ఎక్కువ పీడనాన్ని కలిగిస్తుంది. దీన్నే హైబీపీ అంటారు. ఈ సమస్య ఉంటే దీర్ఘకాలంలో సైలెంట్ కిల్లర్ గా మారే అవకాశాలు ఉంటాయి. దీంతో హార్ట్ ఎటాక్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. హైబీపీ వచ్చేందుకు అనేక కారణాలు ఉంటాయి. ఉప్పును అధికంగా తీసుకోవడం, కొవ్వు పదార్థాలను అధికంగా తినడం, శారీరక శ్రమ చేయకపోవడం, అధికంగా బరువు ఉండడం, మద్యం ఎక్కువగా సేవించడం, టీ లేదా కాఫీలను ఎక్కువగా తాగడం, పొగ తాగడం, ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉండడం, నిద్రలేమి వంటి కారణాల వల్ల హైబీపీ వస్తుంది. కొందరికి వయస్సు మీద పడే కొద్దీ సమస్య పెరుగుతుంది. వంశ పారంపర్యంగా కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. కిడ్నీ వ్యాధులు, థైరాయిడ్, డయాబెటిస్ వంటి వ్యాధులు ఉన్నవారికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి.

లక్షణాలు..

హైబీపీ సమస్య ఉన్నవారిలో అందరిలోనూ పలు లక్షణాలు కామన్ గా కనిపిస్తాయి. సాధారణంగా బీపీ180/120 ఎఎ ఊణ ఉంటే దాన్ని సాధారణ బీపీ అంటారు. కానీ బీపీ చెక్ చేసినప్పుడల్లా లెవల్స్ ఇంతకన్నా ఎక్కువగా ఉంటే అప్పుడు వారిని హైబీపీ బారిన పడ్డారని నిర్ధారిస్తారు. హైబీపీ వచ్చిన వారిలో తరచూ తలనొప్పి వస్తుంటుంది. ఉదయం ఇది మరింత ఎక్కువగా ఉంటుంది. తల తిరగడం, కంటి చూపు మసకగా మారడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అలాగే కొందరిలో ముక్కు నుంచి రక్తస్రావం అవుతుంది. ఇది అత్యంత అరుదుగా సంభవిస్తుంది. ఛాతి నొప్పి, చెవులు, మెడ భాగాల్లో పొడిచినట్లు అనిపించడం, తీవ్రమైన అలసట, ఆందోళన, గుండె అసాధారణ రీతిలో కొట్టుకోవడం వంటి లక్షణాలు హైబీపీ ఉన్నవారిలో కనిపిస్తాయి. అయితే తీవ్రమైన తలనొప్పిగా ఉండి ఎంతకూ తగ్గకపోయినా, శ్వాస తీసుకోవడం మరింత ఇబ్బంది అవుతున్నా, ఛాతిలో నొప్పి బాగా వస్తున్నా ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉంటుంది.

అధిక రక్తపోటును ఆపడానికి ఆహార విధానాల ను పాటించాలి..

హైబీపీ ఉన్నవారు డాక్టర్ ఇచ్చే మందులను క్రమం తప్పకుండా వాడాల్సి ఉంటుంది. అలాగే ఆహారం విషయంలోనూ

పలు మార్పులు చేసుకోవాలి. దీంతో బీపీని గణనీయంగా నియంత్రణలో ఉంచవచ్చు. హైబీపీ ఉన్నవారు అధిక రక్తపోటును ఆపడానికి ఆహార విధానాలు డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఈ డైట్‌కు ఎంతో ఆదరణ పెరుగుతోంది. కేవలం హైబీపీ ఉన్నవారు మాత్రమే కాకుండా, ఇతర వ్యక్తులు కూడా ఈ డైట్‌ను పాటించేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. ఇందులో భాగంగా తక్కువ సోడియం ఉన్న ఆహారాలు, ఎక్కువ పొటాషియం, మెగ్నిషియం, ఫైబర్ ఉన్న ఆహారాలను తినాల్సి ఉంటుంది. దీంతో బీపీ కంట్రోల్‌లో ఉండడమే కాదు, గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది.

పండ్లు, కూరగాయల్లో పొటాషియం, మెగ్నిషియం, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి సోడియం స్థాయిలను తగ్గిస్తాయి. బీపీని నియంత్రణలో ఉంచుతాయి. బెర్రీ పండ్లలో ఆంథోసయనిన్స్ అనబడే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. అరటి పండ్లు, పాలకూర, బీట్ రూట్, అవకాడోలు, తృణ ధాన్యాలు, ఓట్స్, బ్రౌన్ రైస్, హోల్ వీట్ బ్రెడ్, కినోవా, చేపలు, పప్పు దినుసులు, బఠానీలు, బాదంపప్పు, గుమ్మడికాయ విత్తనాలు, చియా విత్తనాలు, వాల్ నట్స్, అల్లం, వెల్లుల్లి, పసుపు, మిరియాలు వంటి ఆహారాలను తీసుకుంటుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. ఇక హైబీపీ ఉన్నవారు రోజూ తప్పనిసరిగా 30 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి. కనీసం తేలికపాటి వాకింగ్ అయినా చేయాల్సి ఉంటుంది. అలాగే తగినన్ని గంటల పాటు నిద్రించాలి. ఒత్తిడి, ఆందోళనను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. దీని వల్ల హైబీపీ తగ్గుతుంది. గుండె పనితీరు మెరుగు పడుతుంది. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉంటారు.

## కాలేయ మార్పిడికి వెస్సో 66,700 రూపాయల సహాయం

హైదరాబాద్ అక్టోబర్ 11 ప్రకాశం జిల్లా, ఒంగోలు నివాసి అనిల్ కుమార్ పుదుపాకం(38) పెట్రోల్ బంక్ లలో యంత్రాల రిపేర్ పని చేస్తుండే వారు. దాదాపు సంవత్సరంన్నర క్రితం ఆయనకు కామెర్ల వ్యాధి సోకింది. ఆ సమస్య నుండి పూర్తిగా కోలుకోలేక పోయారు. చికిత్స నిమిత్తం అనేక ఆసుపత్రులు తిరిగిన అనంతరం, చివరికి ఆయన లివర్ పూర్తిగా చెడిపోయినదని తేలింది. దీనికి లివర్ మార్పిడి తప్పనిసరి అని వైద్యులు నిర్ధారించారు. ఆయన కు తల్లి, భార్య మరియు 9 ఏళ్ల కుమార్తె ఉన్నారు. అనిల్ కుమార్ సంపాదనే కుటుంబానికి జీవనాధారం. సంపాదన కరువై, ప్రస్తుతం తల్లికి వచ్చే కొద్దిపాటి ప్రభుత్వ పెన్షన్ మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పటి వరకు స్నేహితులు మరియు బంధువుల నుండి అప్పుగా తీసుకున్న 4 లక్షల రూపాయలు వైద్యానికి ఖర్చు చేశారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్న విజయవాడ మణిపాల్ హాస్పిటల్లో లివర్ మార్పిడి సర్జరీ కి దాదాపు ?24 లక్షలు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అదనంగా, ఔషధాలు మరియు ఆపరేషన్ అనంతర ఖర్చులు కూడా అనిల్ గారు భరించవలసి ఉంది.ఇప్పటివరకు వారు తమ పూర్వీకుల ఆస్తి విక్రయం మరియు ఆభరణాల అమ్మకం ద్వారా 24 లక్షలకు గాను సుమారు 22 లక్షలు సమకూర్చు కున్నారు. సాధారణంగా లివర్ దాతను పొందడం కష్టసాధ్యమైన మరియు సమయం పట్టే ప్రక్రియ. అయితే ఆయన భార్య నాగచంద్రిక స్వచ్ఛందం గా తన లివర్‌లో 60% భాగాన్ని భర్త ప్రాణ రక్షణ కోసం దానం చేయడానికి సిద్ధమయ్యారు. శస్త్ర చికిత్స నిమిత్తం, ఆర్ధిక సహాయం చేయవలసినది గా, అనిల్ కుమార్ వెస్సో ట్రస్ట్ ను ఆశ్రయించారు. వెస్సో ట్రస్టీలు గౌరవ దాతల సహకారంతో అనిల్ కుమార్ కు 66,700 రూపాయలు అందజేసారు.

# చైనాపై అదనంగా 100 శాతం సుంకాలు..

# ప్రకటించిన ట్రంప్



వాషింగ్టన్ అక్టోబర్ 11 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. అరుదైన ఖనిజాల ఎగుమతి చైనా ఆంక్షలు విధించడంపై ఆగ్రహం వ్యక్తంచేసిన ట్రంప్.. అమెరికాలోకి ప్రవేశించే ఆ దేశ వస్తువులపై భారీ సుంకాలు విధిస్తామని హెచ్చరించారు. తాజాగా చైనా దిగుమతులపై అదనంగా 100 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఇవి నవంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయన్నారు. ఇప్పటికే చైనా వస్తువులపై 30శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. తాజా టారిఫ్‌లతో అవి 130 శాతానికి పెరిగాయి. అదేవిధంగా క్రిటికల్ సాఫ్ట్‌వేర్‌ను ఇతర దేశాలతో పంచుకోవడంపై నియంత్రణ విధిస్తున్నట్లు వివరించారు.వాణిజ్యంపై చైనా అసాధారణ రీతిలో దూకుడుగా వ్యవహరిస్తుందన్న ట్రంప్.. ఆ దేశ ఉత్పత్తులతో పాటు అక్కడి నుంచి దిగుమతయ్యే అన్ని వస్తువులపైనా పెరిగిన సుంకాలు అమలవుతాయన్నారు. ఇది మినహాయింపు లేకుండా అన్ని దేశాలను ప్రభావితం చేయిస్తుందని తన ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. చైనా తీసుకునే తదుపరి చర్యల ఆధారంగా సుంకాలపై అమెరికా నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. అమెరికా తయారుచేసే దాదాపు ప్రతి ఉత్పత్తి పైనా భారీగా ఎగుమతి ఆంక్షలు విధించాలని చైనా యోచిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.అమెరికాకు అరుదైన ఖనిజాలు ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్.. దక్షిణ కొరియా పర్యటనలో జిన్‌పింగ్‌తో సమావేశమవడానికి కారణాలు కనిపించడం లేదని అభిప్రాయపడ్డారు. అమెరికా దిగుమతి చేసుకునే చైనా ఉత్పత్తులపై భారీగా సుంకాలు పెంచాలన 82 యోచిస్తున్నామని ట్రూత్ సోషల్ వేదికగా డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. వీటితో పాటు మరిన్ని చర్యలను పరిశీలిస్తున్నామని వెల్లడించిన కొన్ని గంటల్లోనే భారీగా సుంకాలను పెంచడం గమనార్హం.

# వ్యవసాయం, రైతులకు దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర

# రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనకాడేది లేదు

## ధనధాన్య కృషి యోచన పథకాన్ని మోడీ ప్రారంభించిన ప్రధానినరేంద్ర మోడీ

న్యూ ఢిల్లీ అక్టోబర్ 11: రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనకాడేది లేదని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. వ్యవసాయం, రైతులకు దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర ఉందని అన్నారు. ధనధాన్య కృషి యోచన పథకాన్ని మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వాలు రైతులను ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్డియే ప్రభుత్వం వచ్చాక రైతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, రైతుల ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చామని తెలియజేశారు. వ్యవసాయ రంగంలో నేడు రెండు పథకాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని, ఏ పథకం ప్రారంభించినా పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నామని అన్నారు. రైతుల ముఖాల్లో ఆనందం చూడాలనేదే తమ మొదటి ప్రాధాన్యత అని, రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.

# ప్రజా ఉద్యమంలా వైకాపా కోటి సంతకాల సేకరణ

రాయచోటి, అక్టోబర్ 11: మెడికల్ కళాశాలలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమంలో సాగుతోంది వాడవాడలా, పల్లె పల్లెనా ,ప్రతి పట్టణాన 17 మెడికల్ కళాశాలలపై ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలపై వైకాపా కోటి సంతకాల సేకరణ చేపట్టింది. శనివారం అన్నమయ్య జిల్లాలోనిరాయచోటి లోని వైఎస్ఆర్సిపి కార్యాలయ ఆవరణలో వైఎస్ఆర్ సిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమెడికల్ కళాశాలలపై కోటి సంతకాలతో ప్రజల ఆవేదన లను ఆక్ర నందనాలను వైఎస్ జగన్ గవర్నర్ దృష్టికి తీసుకెళ్తున్నారుదీనిలో భాగంగా ఈనెల 10 నుంచి రచ్చబండ 28న నియోజకవర్గాల్లో ర్యాలీలు నవంబర్ 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు 23న నియోజకవర్గాల నుంచి 24న జిల్లా కేంద్రాల నుంచి తర్వాత గవర్నర్ వరకు కోటి సంతకాలు చేరే విధంగా కార్యాచరణనర్సీపట్నం జగన్మోహన్ రెడ్డి పర్యటనకు అనేక ఆటంకాలు సృష్టించారుఆయనపట్టికి 70 కిలోమీటర్ల వరకు లక్షల మంది స్వాగతం పలికి ఉత్తరాంధ్ర ప్రజలు చూపించిన ప్రేమాభిమానాలు కళ్లారా చూశాంచంద్రబాబు తన బినామీలకు మంచి చేయడం కోసం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో తీసుకొస్తున్నాడు.స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చిన నాయకుడు ఒక్కడు లేడుమొదటి దశలో ఐదు మెడికల్ కళాశాలలో ప్రజలకు అంకితం చేసిన నాయకుడు జగన్రెండో దశలో మరో ఐదు ప్రారంభానికి సిద్ధమైన వద్దు అని కేంద్రానికి లేఖ రాసి ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుమెడికల్ విద్య కోసం పేద విద్యార్థుల లాంగ్ టర్మ్ కోచింగ్ లకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కనీసం వైద్య విద్య అయిన పేద ప్రజలకు ఉచితంగా అందించాలని వైయస్ జగన్ సంకల్పించారుస్వయంగా డాక్టర్ అయిన రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ఆరోగ్యం కోసం ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టాడువైద్యం పూర్తి చేసిన వైయస్సార్ రూపాయికే వైద్యం అందించారు. వైయస్సార్ హెల్త్ ట్రస్ట్ పెడితే రకాలుగా గగ్గోలు పెట్టారు.లక్షల మంది గుండె ఆపరేషన్లు చేయించుకుని ప్రాణాలతో ఉన్నారంటే అందుకు రాజశేఖర్ రెడ్డి కారణంచంద్రబాబు ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేసేందుకు 2,700 కోట్లు బకాయి పెట్టి దానికి కూడా ప్రైవేటీకరణ చేయబోతున్నాడునేడు పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందగా ఎంత బాధ పడుతున్నారో తెలుస్తోందిచంద్రబాబు కార్పొరేట్ వారి కోసమే పని చేస్తారు, పేదలంటే నిర్లక్ష్యం పేదవాడికి మంచి జరగకూడదనే దురుద్దేశ్యం.ఆరోగ్యశ్రీని నిర్మిణం చేసి మెడికల్ విద్యను దూరం చేసి పేదలకు ఆరోగ్యం విద్య అందకుండా చేస్తున్న చంద్రబాబు. కల్తీ మద్యం వల్ల జగన్ హయాంలో ఏదేదో జరిగిపోయింది అని ఆరోపించిన చంద్రబాబు, కానీ నిరూపణ చేయలేకపోయారు. మిథున్ రెడ్డిని అక్రమంగా 70 రోజులు నిర్బంధించారు, బెయిల్ పేపర్లో స్పష్టంగా మిథున్ రెడ్డికి క్లీన్ చిట్ వచ్చింది. సీనియర్ అధికారులు ధనుంజయ రెడ్డి కృష్ణమోహన్ రెడ్డిలను నిర్బంధించి ఏ ఆధారాలు చూపించలేకపోయారు.సినియర్ అదికారులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను నిర్బంధించి ఏ ఆధారాలు చూపించలేకపోయారు, వారు కూడా బెయిల్ బయటికి వచ్చారు. కుటీర పరిశ్రమ కోసం దారుణమైన ఆఫ్రికా నుంచి స్పిరిట్ ను తీసుకువచ్చి, పేగులు తెగిపోయేటువంటి స్పిరిట్ తో నకిలీ మద్యం పరిశ్రమను రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిలుగల్పి పేద ప్రజలను దోచుకుంటున్నది తెలుగుదేశం పార్టీ నాయకులు కాదా?మొలకలచెరువు కల్తీ మద్యం తయారీ పరిశ్రమల్లో రోజుకు మూడు వేల కేసులు తయారీలక్ష ఇరవై వేల బాటిల్లు ములకలచెరువు మద్యం, బెల్టు షాపుల్లో తరలించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. పది రూపాయలు తయారీ నకిలీ లిక్కర్ బార్లతో 100 రూపాయలు దండుకుంటున్నారు కోటి 20 లక్షల రూపాయలు ఒక్క రోజుకు 40 నుంచి 50 కోట్లు నెలకు దండుకుంటున్నారునకిలీ మద్యం కేసు పై సిబిఐ విచారణ చేయాలని మిథున్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. నకిలీ మద్యంపై చంద్రబాబు, లోకేష్ ప్రమేయం పై నిగ్గుతేల్చాలని మేము కూడా డిమాండ్ చేస్తున్నాం.అనంతరం గడికోట శ్రీకాంత్ రెడ్డి రాయచోటి నియోజకవర్గం లో సుడిగాలి పర్యటన చేశారు. నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణం మదనపల్లె రహదారి మార్గంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆంధ్ర స్పైస్ వారి రాయలసీమ రుచుల హోటల్ ప్రారంభంలో ముఖ్య అతిథిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. రుచి,శుభ్రతలు పాటించి వినియోగదారుల మన్ననలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,వైఎస్ఆర్ సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి బేపారి మహమ్మద్ ఖాన్, నాయకులు షబ్బీర్,తిరుపాల్ నాయుడు, జబీఉల్లా, బేపారి అసద్ తదితరులు పాల్గొన్నారు.రాయచోటి పట్టణం చెన్నముక్కపల్లె– లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి ఎదురుగా ఎంపీటీసీ రామచంద్రా రెడ్డి నూతనంగా నిర్మించిన నూతన గృహ ప్రవేశ వేడుకలుకు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి,మాజీ ఏపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి,సంబేపల్లె వైస్ ఎంపిపి శ్రీధర్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బేపారి మహమ్మద్ ఖాన్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి విజయ భాస్కర్, నాయకులు ఎస్ పి ఎస్ రిజ్వాన్, కో ఆప్షన్ సభ్యుడు అయ్యవారు రెడ్డి,సుగవాసి శ్యామ్,నూలివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి, తిరుపాల్ నాయుడు, చింతల జనార్ధన్ రెడ్డి,వాల్మీకిసంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, నవాజ్ క్రిష్, హరినాధ రెడ్డి ,సురేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.సంబేపల్లె మండలం మోటకట్ల గ్రామం కేతంరెడ్డిగారిపల్లెలో జరిగిన వైఎస్ఆర్ సిపి నాయకుడు జెసిపి ప్రతాప్ రెడ్డి సోదరుడు వసంతు వేణుగోపాల్ రెడ్డి, వారి కుమారులు చరణ్ కుమార్ రెడ్డి,కిరణ్ కుమార్ రెడ్డి ల నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,వైఎస్ఆర్ సిపి నాయకులు అమరనాథ రెడ్డి, కాకులపల్లె రమణా రెడ్డి,నూలివీడు సర్పంచ్ ఉమాపతి రెడ్డి, అన్నారెడ్డి, వాసుదేవ రెడ్డి, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.గాలివీడుమండలం నూలివీడు గ్రామం బోడసానివాండ్లపల్లెలో జరిగిన వైఎస్ఆర్ సీపీ నాయకుడు జగన్నాథ రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్రప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి. ఎంపిపి జల్లా పద్మావతమ్మ,సర్పంచ్ ఉమాపతి రెడ్డి,ఎంపిటిసి అమానుల్లా, నాయకులు ఎస్ ఆర్ బాష,రమణా రెడ్డి,ఎల్లప్ప,రాజగోపాల్ రెడ్డి,రామాంజులు రెడ్డి,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.రాయచోటిసీనియర్ రిపోర్టర్ వైవి శివయ్య కుమారుడి వివాహ వేడుకల సందర్భంగా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని గొల్లపల్లెలోని వారి నివాసానికి వెళ్లి ముందస్తు వివాహ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిరామాపురం మండలం హసనాపురం గ్రామం చింతలవాండ్లపల్లె కు చెందిన వారణాసి రెడ్డెప్ప రెడ్డి నూతన గృహ ప్రవేశ వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలి
పిన వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

# నవంబర్ 26న పౌల్ట్రీ ఇండియా ఎక్స్ షో

హైదరాబాద్ శరీరానికి తగిన పోషణ, ఆరోగ్య పరిరక్షణకు ప్రతిరోజూ కోడిగుడ్డు తినాలని వక్తలు అన్నారు. ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్మెంట్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐపీఈఎంఏ) ఆధ్వర్యంలో నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) సహకారంతో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో వరల్డ్ ఎగ్ డే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వెంకటేశ్వర హేచరీస్ గ్రూప్ ప్రతినిధి కేజీ ఆనంద్ ఈక్వెస్ట్రియన్ చాంపియన్ శుశ్రుత కుమార్, పౌల్ట్రీ ఇండియా అధ్యక్షుడు ఉదయ్ సింగ్ బయాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన దేశం ప్రపంచంలోనే గుడ్ల ఉత్పత్తిలో రెండో స్థానంలో ఉన్నప్పటికీ 2024లో వార్షిక తలసరి వాడకం కేవలం 108 గుడ్లేనని అన్నారు. ఎన్డే లాంటి సమయాల్లోనైనా గుడ్డు ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని కోరారు. నవంబర్ 20 నుంచి 28 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్ పౌల్ట్రీ ఇండియా ఎక్స్పో 2025 పేరుతో దక్షిణ ఏషియాలోనే అతిపెద్ద పౌల్ట్రీ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఎక్స్పోలో 50 దేశాలకు చెందిన 500 మంది ఎగ్జిబిటర్లు, 50 వేల మందికి పైగా సందర్శ కులు పాల్గొంటారన్నారు. పౌల్ట్రీ బ్రీడింగ్, ఆటోమే షన్, వెటనరీ సైన్స్, సుస్థిర ఫార్మింగ్ తదితర అంశాల్లో వస్తున్న అత్యాధునిక ఆవిష్కరణలపై చర్చించనున్నట్లు తెలిపారు. నవంబర్ 25న ఒక ప్రత్యేక నాలెడ్జ్ డేను హైదరాబాద్ నోవాటెల్లో నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఇటీవల కోళ్లకు వస్తున్న వ్యాధులు, మేత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిష్కారాలు, ఈ రంగంలో కేరీర్ అవకా శాలు తదితర అంశాలపై నిపుణులతో సెమినార్లు ఉంటాయన్నారు.

# ఆస్తీ బదిలీ చట్లాల ఆవగాహనపై సమావేశం

ఖమ్మం ఆస్తి బదిలీ చట్టాలపై ఖమ్మం నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి శివశంకర్, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు నర్సింహా రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా హై కోర్టు జడ్జి కి ఖమ్మం జిల్లా జడ్జి లు, లాయర్ లు ఘన స్వాగతం పలికారు. చట్టాలు ప్రజలకు అర్థమయ్యేలా ఉండాలని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ మండడపు శ్రీనివాస రావు అన్నారు. న్యాయ వ్యవస్థ లో ప్రజలు భాగస్వాములే నని వారిని కలుపుకుని పోతేనే నేపాల్, బంగ్లాదేశ్ పరిస్థితులు రావని తెలిపారు. అదేవిధంగా దేశ ద్రోహం చట్టాన్ని నాటి చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ రద్దు చేశారని, ప్రస్తుతం భారత న్యాయ సంహిత లో కూడా 152 ను రద్దు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ తరపున డిమాండ్ చేశారు.

# కల్తీ మద్యం కేసులో దర్యాప్తు ముమ్మరం

అన్నమయ్య తంబళ్లపల్లి నియోజకవర్గంలో ములకలచెరువు కల్తీ మద్యం కేసులో ఎక్సైజ్ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జి జయచంద్రారెడ్డి కారు డ్రైవర్ అష్రఫ్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేసారు. కల్తీ మద్యం కేసులో ఏ 21 నిందితుడుగా అష్రఫ్ వున్నాడు. నకిలీ మద్యాన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు గ్రామాలకు అష్రఫ్ కారులో తరలించేవాడు. అష్రఫ్ కు తంబళ్లపల్లె ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు జరిపారు. తరువాత తంబళ్లపల్లె తహశీల్దార్ ఎదుట హాజరుపర్చారు. టిడిపి నేతలు జయచంద్రారెడ్డి, ఆయన బావమరిది కోసం బెంగళూరులో పోలీసుల గాలింపు చర్యలు ముమ్మరం చేసారు.

# నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కొల్ల బత్తుల కార్తీక్



నంద్యాల, నంద్యాల కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం ఉదయం కొల్ల బత్తుల కార్తీక్ నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో అధికారుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించగా, సహచర అధికారులు, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ జిల్లా పరిపాలనలో సమర్థత, పారదర్శకతను బలోపేతం చేసే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల ఫలితాలను ప్రజలకు చేరవేసే దిశగా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.




# దేవళంపేటలో మంత్రి అనిత పర్యటన



చిత్తూరు: దేవళంపేటలో హోంమంత్రి అనిత పర్యటించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎవరు నిప్పుపెట్టారోతేలుస్తాం. దళితుల్ని రెచ్చగొట్టడానికి ఇలా చేస్తున్నారు. అభివృద్ధి చేస్తుంటే అడ్డుకుంటున్నారు. కుల, మతాల మధ్య చిచ్చుపెడుతున్నారు. డాక్టర్లు సుధాకర్, అనిత విషయంలో..జగన్ ఎందుకు నోరు మెదపడం లేదని అన్నారు. నేరస్తులు రాజకీయ ముసుగు వేసుకుంటున్నారని అన్నారు.

# చిత్తూరులో మెగా ఉచిత వైద్య శిబిరం..

***చిత్తూరు పి వి కే ఎన్ కళాశాల ప్రాంగణంలో మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన చిత్తూరు ఎం పి. దగ్గుమళ్ళ ప్రసాదరావు***

***కార్పొరేట్ వైద్య నిపుణులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహణ..,***

***ఉచిత మందుల పంపిణీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ***

***బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల నుండి వచ్చిన వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం***

***ప్రతి 3 లేదా 6 నెలలకు ఒక సారి వైద్య శిబిరం ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కృషిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్***



చిత్తూరు, అక్టోబర్ 11 పేదలకు కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించడం జరిగిందని చిత్తూరు ఎం పి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు పట్టణం పి వి కే ఎన్ కళాశాలలో ఉచిత వైద్య శిబిరాన్ని చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు,జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద, చూడా చైర్మన్ కటారి హేమలత, నగర డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, ఆర్డీవో శ్రీనివాసులు, డిఆర్డిఏ పిడి శ్రీదేవి, జడ్పీసీఈవోరవికుమార్,అధికారులు, చిత్తూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ గారు, జిల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం పి దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ చిత్తూరు పట్టణంలో జిల్లా యంత్రాంగం కృషితో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, కార్పొరేట్ ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకునే స్థితిలో లేని పేద వారికి మెరుగైన ఉచిత వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. శిబిరంలో రెయిన్ బో, ఐ ఫౌండేషన్, అరవింద్ ఐ ఆసుపత్రుల లాంటి కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన వైద్యులు ద్వారా వైద్యం అందించడంతో పాటు మందులు, కళ్ళ అద్దాలు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాల్లో ఆర్థోపెడీషియన్, న్యూరాలజిస్ట్ లు, ల్యాబ్ డయోగ్నసిస్ట్ లు, గైనకాలజిస్ట్ లు, కంటికి సంబంధించిన వైద్యులు, జనరల్ మెడిసిన్ వైద్యులు, కార్డియాలజిస్ట్ లు, ఈసీజీ, అల్ట్రా సౌండ్ టెక్నీషియన్ లు పాల్గొన్నారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా బెంగళూరు, హైదరాబాద్ నగరాల నుండి వచ్చిన కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా ఉచితంగా వైద్యం అందించడం జరుగుతుందన్నారు. వైద్య శిబిరం ఏర్పాటులో జిల్లా యంత్రాంగం నుండి డి ఎం అండ్ హెచ్ ఓ, డి ఆర్ డి ఏ, డ్వామా పి డి లు, చిత్తూరు ఆర్డిఓ లు కృషి చేశారన్నారు. చిత్తూరు పట్టణం పరిసరాల ప్రాంతాల నుండి సుమారు 4 వేల మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారని ఆశిస్తున్నామన్నారు. కార్పొరేట్ వైద్య నిపుణుల ద్వారా గుండె, నరాలు, కంటి సమస్యలతో పాటు బి పి, షుగర్ లాంటి సమస్యలకు ఉచిత వైద్యం అందించడం తో పాటు ఉచితంగా మందుల పంపిణీ జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు 3 లేదా 6 నెలలకు ఒక సారి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోడీఎంహెచ్వో,సుధారాణి, డి సి హెచ్ ఎస్ పద్మాంజలి, మున్సిపల్ కమిషనర్, నరసింహ ప్రసాద్, ఇతర వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు,

# ఇద్దరు అంతర్ రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్

*రూ. 8 కోట్ల విలువ గల 10 టన్నుల ఎర్రచందనం స్వాధీనం*

తిరుపతి అంతర్ రాష్ట్ర ఎర్రచందన అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఖీూయాఈ) పోలీసులు ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్లో అంతర్రాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్ల ముఠాలోని ఇద్దరు ప్రధాన నిందితులను అరెస్టు చేసి, సుమారు 356 ఎర్రచందనం దుంగలు (మొత్తం 9,576 కిలోలు), దాదాపు రూ.8 కోట్ల విలువైన ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నారు.

టాస్క్ ఫోర్స్ బృందం కడప జిల్లా ఖాజీపేట మండలంలోని పత్తూరు ప్రాంతంలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన రాజ్కుమార్ అనే ఎర్రచందనం కేసు నిందితుడి విచారణలో మరి కొంతమంది నిందితులు ఢిల్లీ ప్రాంతంలో ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.

దీని ప్రకారం ఇన్స్పెక్టర్ షేక్ ఖాదర్ బాష నేతృత్వంలో ప్రత్యేక బృందం ఢిల్లీకి వెళ్లింది. ఆ బృందం స్థానిక ఢిల్లీ పోలీసులు మరియు ఫారెస్ట్ అధికారుల సహకారంతో సౌత్ ఈస్ట్ ఢిల్లీ తుఘకాబాద్ ప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ప్రధాన నిందితుడు మొహమ్మద్ ఇర్ఫాన్ ను అరెస్ట్ చేసి, అతని ఇచ్చిన సమాచారంతో తుమ్లుకాబాద్, కుయన్ మొహల్లా ప్రాంతంలోని గోదాం నంబరు 366 పై దాడి చేసి, అతనికి సహకరించిన అమిత్ సంపత్ పవార్ ను కూడా ఆరెస్ట్ చేశారు. గోదాంలో అక్రమంగా దాచిన 356 ఎర్ర చందనం దుంగలు (9.576 టన్నులు) స్వాధీనం చేసుకున్నారు. నిందితులను స్థానిక ఢిల్లీ కోర్టులో హాజరుపరచి, ట్రాన్సిట్ వారెంట్ పై తిరుపతికి తీసుకువచ్చారు.

## డేటా సెంటర్ల హబ్ గా రూపుదిద్దుకోనున్న విశాఖపట్నం

# ఆదివారం విశాఖలో మంత్రి నారా లోకేష్ పర్యటన

ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్, ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్(అబూ)కు శంకుస్థాపన

రూ.1,500 కోట్ల పెట్టుబడి, వెయ్యి మందికి పైగా ఉద్యోగాలు కల్పించనున్న సిఫీ



అమరావతిః కూటమి ప్రభుత్వ పాలనలో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి. విశాఖ డేటా సెంటర్ల హబ్ గా రూపుదిద్దుకోనుంది. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. ఈ దిశగా శరవేగంగా అడుగులు వేస్తున్నారు. అక్టోబర్ 12వ తేదీ ఆదివారం నాడు విశాఖలో మొట్టమొదటి ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఏఐ ఆధారిత డేటా సెంటర్ రాక వల్ల భారతదేశ తదుపరి గ్లోబల్ డిజిటల్ గేట్ వేగా విశాఖ రూపుదిద్దుకోవడంతో పాటు సముద్రపు కేబుల్ కనెక్టివిటీ, ఏఐ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయనుంది. రాష్ట్రంలో సాంకేతిక రంగం అభివృద్ధిలో భాగంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్.. నాస్ డాక్ లో నమోదైన దేశ ప్రముఖ డిజిటల్ ఐసీటీ సొల్యూషన్స్ ప్రొవైడర్ సిఫీ టెక్నాలజీస్ అనుబంధ సంస్థ సిఫీ ఇన్ఫినిట్ స్పేసెస్ లిమిటెడ్ నిర్మించబోయే 50 మెగావాట్ల ఏఐ ఆధారిత ఎడ్జ్ డేటా సెంటర్ తో పాటు ఓపెన్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ కు శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 3.6 ఎకరాల భూమిలో రూ.1500 కోట్ల పెట్టుబడితో రెండు దశల్లో ఏఐ ఎడ్జ్ డేటా సెంటర్ ను సిఫీ అభివృద్ధి చేయనుంది. తద్వారా వెయ్యిమందికి పైగా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నూతన కేబుల్ ల్యాండింగ్ స్టేషను) సదుపాయం వల్ల సముద్రపు కేబుల్ కనెక్టివిటీని మెరుగుపరుస్తూ.. ఎడ్జ్ స్థాయిలో ఏఐ కంప్యూటింగ్ సామర్థ్యాన్ని విస్తరించే అవకాశం కల్పిస్తుంది. భారతదేశంతో పాటు ఆగ్నేయాసియాలోని సింగపూర్, మలేషియా, ఆస్ట్రేలియా, థాయ్ లాండ్ వంటి దేశాల మధ్య త్వరితగతిన డేటా ప్రాసెసింగ్ చేస్తూ విశాఖ సీఎల్ఎస్ వ్యూహాత్మక ల్యాండింగ్ పాయింట్ గా పనిచేస్తుంది.

# ఉద్యోగుల హృదయాల్లో చిరస్మరణీయుడు మస్తాన్ ఖాన్

## – నంద్యాల జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరుపున సంతాప సభలో భావోద్వేగం



నంద్యాల నంద్యాల స్థానిక తెలుగు గంగ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తూ, సహచర ఉద్యోగులకు ప్రేరణగా నిలిచిన మస్తాన్ ఖాన్ గత జూలై 5న హఠాన్మరణం చెందారు. ఆయన ఆకస్మిక మరణం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల్లో విషాద ఛాయలు కమ్మేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. సభ ప్రారంభంలో నగరంలోని ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో మస్తాన్ ఖాన్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమానికి జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, విజయలక్ష్మి, సిటీ ఉపాధ్యక్షులు ఎసురత్నం, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవమ్మ, సభ్యులు కోటేశ్వరరావు, కృష్ణ, బాలయోగయ్య, రమణ, సుధాకర్, ప్రీతి, పద్మావతి, ఇంతియాజ్, కలాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ, "మస్తాన్ ఖాన్ సాదాసీది జీవితం గడిపినా, సేవలో మాత్రం అసామాన్యుడు. ఆయన అకాల మరణం ఉద్యోగుల సమాజానికి, సహచరులకు, కుటుంబ సభ్యులకు తీరని లోటు. ప్రతి ఆర్డర్ ఫైల్, ప్రతి సూచన పత్రంలో సహచర ఉద్యోగుల ప్రయోజనాన్ని ముందుంచేవారు. మస్తాన్ ఖాన్ చిరునవ్వు, సహకార స్వభావం ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయి" అన్నారు.జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప మాట్లాడుతూ, "మస్తాన్ ఖాన్ తమ విధుల్లో విశేష నిబద్ధత చూపారు. సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్నా, ఉద్యోగుల హక్కుల విషయంలో ముందుండి నడిచారు. ఆయన చూపిన దారిలోనే ఆయన కుటుంబ సభ్యులు కూడా ధైర్యంగా ముందుకు సాగాలని, సంఘం ఎల్లప్పుడూ వారి అండగా ఉంటుందని" తెలిపారు. "జననం జరిగిన ప్రతి మనిషికి మరణం సహజం, కానీ మన జీవితం ఇతరులకు స్ఫూర్తిగా నిలిస్తే అది నిజమైన విజయమని మస్తాన్ ఖాన్ నిరూపించారు" అని ఆయన పేర్కొన్నారు. సభలో పలువురు ఉద్యోగులు మస్తాన్ ఖాన్‌తో గడిపిన అనుభవాలను పంచుకున్నారు. ఆయన నిజాయితీ, వినయం, సహోద్యోగుల పట్ల చూపిన మమకారం అన్నీ గుర్తుచేసుకున్నప్పుడల్లా కళ్లలో నీళ్లు ఆగలేదు. ఉద్యోగులు అందరూ 'మస్తాన్ ఖాన్ స్ఫూర్తిగా' అనే నినాదంతో భవిష్యత్ కార్యక్రమాల్లో ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మస్తాన్ ఖాన్ కుటుంబ సభ్యులకు ఉద్యోగుల సంఘం తరఫున ధైర్యం నింపుతూ సానుభూతి తెలియజేశారు. సంఘం స్థాయిలో వారి కుటుంబానికి అవసరమైన సహాయం అందించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప సూచించారు. సభ ముగింపు సందర్భంలో మౌనవ్రతం పాటించి, మస్తాన్ ఖాన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మస్తాన్ ఖాన్ సేవలు ఉద్యోగుల బాటలో ఎల్లప్పుడూ వెలుగునిచ్చే మార్గచుక్కలుగా నిలుస్తాయని సభలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

# అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా, అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవు...

***నిర్వాహకులు ప్రభుత్వం సూచించిన నియమనిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.....***

***నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం..***

***నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి***




నంద్యాల సబ్ డివిజన్ నందు రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాలలో తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని, ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించిన వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం చర్యలు తప్పవని నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి హెచ్చరించారు.ప్రమాదాలకు తావులేకుండా, సరైన భద్రతా ప్రమాణాలు, సూచనలు పాటిస్తూ షాప్ లు ఏర్పాటు చేసుకొని టపాసులను విక్రయించాలని విక్రయదారులకు, సంబంధిత అదికారులకు నంద్యాల ఏఎస్పీ ఆదేశించారు.దీపావళి పండుగ నేపథ్యంలో నంద్యాల ఏ ఎస్ పి ఆదేశాలతో ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన, వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా.. లేదా.. అనే విషయమై పోలీసు అదికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడము జరుగుతుంది. నంద్యాల సబ్ డివిజన్ నందు దీపావళి టపాకాయలు విక్రయదారులు జనసంచారం ఉన్న ప్రదేశాలలో, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, ప్రభుత్వ అధికారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే ప్రభుత్వ నిబందల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి.బాణసంచా విక్రయదారులు చట్టం సూచించిన నిబంధనలు, జాగ్రత్తలు పాటించాలి.నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.చిన్న పిల్లలను తపాకాల విక్రయాల పనుల్లో ఉంచుకోరాదన్నారు.ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు.ఏదైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.పోలీసు నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎవరైనా అక్రమంగా టపాసులు విక్రయిస్తున్నా వెంటనే డయల్ 112 లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు సమాచారం చేరవేసిన వారి వివరాలు గోప్యంగా సమాచారం అందించాలని, ఉంచుతామని నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పిఎం.జావళి విజ్ఞప్తి చేశారు.

# 28న జరిగే సమావేశానికి అందరూ హాజరుకండి

బ్రహ్మంగారిమఠం బ్రహ్మంగారిమఠం నూతన మఠాధిపతి నియామకం కొరకు ఈనెల 28 న ఉదయం 11 గంటలకు శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం ప్రాంగణంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ వారు నియమించిన అధికారి నేతృత్వంలో అదే సంప్రదాయానికి చెందిన మఠాధిపతులు మరియు పై మఠం శిష్యులతో సమావేశం నిర్వహించి వారి వారి సలహాలు తీసుకొనుటకు నిర్ణయించడం అయినది. కావున సంబంధిత మఠాధిపతులు, పై మఠం శిష్యులు, ఆశావహులు హాజరై వారి సలహాలు , సూచనలు ఆధారాలతో సహా లిఖితంగా , మౌఖికంగా క్లుప్తంగా తెలియజేయగలరని కోరడమైనది... అనుకోని పరిస్థితుల్లో రాలేకపోయిన వారు కూడా తమ అభిప్రాయాలను రాసి పోస్ట్ ద్వారా క్రింది అడ్రస్ కు ఈనెల 28 లోపు పంపగలరని కోరుచున్నాము. 26.09.2025 నాటి రాష్ట్రవ్యాప్త ఈనాడు దినపత్రిక నందు ఈమేరకు ప్రకటన జారీ చేయడమైనదని కూడా ఇందుమూలముగా మరొకమారు తెలియజేయడమైనది.

# ప్రధాని మోదీ ఏపీ టూర్ షెడ్యూల్ ఖారారు



అమరావతి ప్రధాని మోదీ ఏపీ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 16న ఉ. 7.50 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరి కర్నూలు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకొంటారు. మ. 1.40 గంటలకు సుందిపెంట హెలిప్యాడ్ నుంచి నన్నూరు హెలిప్యాడ్కు చేరుకుంటారు. ఆ తర్వాత రాగ మయూరి గ్రీన్ హిల్స్ వెంచర్ కు శంకుస్థాపన చేయనున్నారు. తరువాత సాయంత్రం 4 గంటల వరకు బహిరంగ సభలో మోదీ ప్రసంగించనున్నారు.

# నంద్యాలలో కిస్న డైమండ్,బంగారు ఆభరణాల ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎన్.ఎం.డి.ఫిరోజ్..




నంద్యాల నంద్యాలకు చెందిన అన్సర్ జ్యూవెలర్స్ యజమానులు అన్సర్,అమీర్ అధ్వర్యంలో మూడు రోజులు వజ్రాలు,బంగారు ఆభరణాలు అందుబాటులో ఉంటాయి....సామాన్య,పేద,మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ధరలతో మీ ముందుకు వచ్చింది కిస్నా డైమండ్ ఎగ్జిబిషన్. అన్సర్ జ్యూవెలర్స్ అధినేత అన్సర్ అమీర్ తెలిపారు

# పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్తేనే మంచిది



హైదరాబాద్ రిజర్వేషన్లలో 50శాతం మించి ముందుకు వెళ్తే ఏ కోర్టు అయినా అడ్డుపడుతుందని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. రాజ్యాంగం, సుప్రీంకోర్టు ఆదేశాలను అధిగమించితే తప్పులు దొర్లే అవకాశం ఉంది. పాత పద్ధతిలో ఎన్నికలకు వెళ్తేనే మంచిది. బీసీ రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు కు వెళ్ళిన ప్రయోజనం ఉండదు. స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం చేస్తే అభివృద్ధికి నష్టం జరుగుతుందని అన్నారు.

# బడుగు బలహీన వర్గాలకు చేయూతనందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

***–మేర సంఘ భవనానికి రూ. 20 లక్షలు మంజూరు చేసిన మంత్రి***

***–మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మేరు సంఘం నాయకులు***

***–బతుకమ్మ చౌక్ నుండి అంబేద్కర్ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన మేర కులస్తులు***

మంథని బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేయూతనందిస్తున్నారని అందులో భాగంగా మేర కులస్తులను గుర్తించి మంథనిలో మేర సంఘ భవనానికి 20 లక్షల రూపాయలను కేటాయించడం శుభ పరిణామమని మంథని మేరు సంఘం నాయకులు అన్నారు.మంథని పట్టణంలో మేర కుల సంఘ భవనం నిర్మాణానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు మేర కులస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం మంథని పట్టణంలోని బతుకమ్మ చౌక్ వద్ద నుండి అంబేద్కర్ చౌక్ వరకు మహిళలు,పిల్లలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి మేర కుల మహిళలు, పురుషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరు సంఘం నాయకులు మంతెన సాయిచరణ్ (టింకు), మాడిశెట్టి రాజేశ్వర్, మాడిశెట్టి ప్రతాప్, గూడూరి సులోచన లు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మేము కుల సంఘ భవనాన్ని నిర్మించుకుంటామని అన్నారు. కుట్టు మిషన్లతో బట్టలు కుట్టుకుని జీవించే మేము గ్లోబలైజేషన్ లో భాగంగా రెడీమేడ్ దుస్తుల వ్యాపారాల వల్ల ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, మాకు అత్యాధునిక కుట్టు మిషన్ లను, ప్రభుత్వం నుండి రుణాలను అందించి ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, బీసీ సెల్ నాయకులు గోటికారి కిషన్ జీ, ఆయిలి శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంథని సత్యం లు మాట్లాడుతూ మేర కుల సంఘ భవనానికి మంత్రి శ్రీధర్ బాబు రూ. 20 లక్షల నిధులు మంజూరు చేయడంతో సంతోషంతో మేర కుల మహిళలు పురుషులు ఇంత పెద్ద సంఖ్యలో ర్యాలీ నిర్వహించి పాలాభిషేకం చేయడం ఆనందంగా ఉందన్నారు. మేరు కులస్తుల సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని మేర సంఘం నాయకులు పెండ్యాల తిరుమలయ్య, గూడూరి రాజేందర్, రాపర్తి సంతోష్, మాడిశెట్టి రాజేందర్, మంతెన శంకరయ్య, మాడిశెట్టి శ్రీనివాస్, సుదర్శన్, సురేందర్, గూడూరి ధనుంజయ, గట్ల శ్రీకాంత్, మాడిశెట్టి లక్ష్మీనారాయణ, రాయి ప్రకాష్, విష్ణువర్ధన్, మంతెన రాజు, సదానందం, పెండ్యాల రామ్ కుమార్, రాయి వేణుగోపాల్, పెండ్యాల శ్రీధర్, చంద్రశేఖర్, మాడిశెట్టి సంతోష్, నాగార్జున, సాయికిరణ్, పెండ్యాల లిఖిత్, మేరు మహిళలు మాడిశెట్టి లావణ్య,రమాదేవి,విజయలక్ష్మి,సాత్విక,సింధు, పెండ్యాల అనిత, విజయలక్ష్మి, రాయి పద్మావతి, సరిత, గట్ల లక్ష్మి, శ్రీదేవి,గూడూరి గీత,మంతెన తార, శోభా రాణి లతో పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్ సస్పెండ్




న్యూఢిల్లీ అక్టోబర్ 11 సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్‌ను సస్పెండ్ చేశారు. దీంతో ఆ పార్టీ తీవ్ర విమర్శలు చేసింది. అఖిలేశ్ యాదవ్ ఫేస్‌బుక్ అకౌంట్‌కు 80 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల సమయంలో ఆ పేజీ ఆఫ్‌లైన్‌లోకి వెళ్లింది. యూపీ మాజీ సీఎం అఖిలేశ్.. ఎక్కువగా తన ఫేస్‌బుక్ పేజీలో రాజకీయ అభిప్రాయాలను వెల్లడిస్తారు. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఆయన ఎఫ్‌బీలో రాసేవారు. ఆ అకౌంట్ ద్వారా ఆయన తన మద్దతుదారులతో నిత్యం టచ్‌లో ఉండేవారు.ఫేస్‌బుక్ అకౌంట్ సస్పెండ్ అయిన అంశంపై ఎస్పీ ప్రతినిధి ఫక్రుల్ హసన్ చాంద్ స్పందించారు. ప్రజా వ్యతిరేకతను అణిచివేసేందుకు బీజేపీ సర్కారు ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. సోషల్ మీడియా ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. దేశంలోనే అతిపెద్ద మూడవ పార్టీ సమాజ్‌వాదీ పార్టీ అని, ఆ పార్టీకి చెందిన పేజీని సస్పెండ్ చేయడమంటే, ఇది నేరుగా ప్రజాస్వామ్యంపై దాడి అన్నారు. బీజేపీ అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తోందన్నారు. ప్రతిపక్ష స్వరాన్ని నొక్కిపెడుతోందన్నారు. ప్రజా వ్యతిరేక బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా తమ పోరాటం ఆగదు అని ఆయన అన్నారు.అకౌంట్ సస్పెన్షన్ అంశంలో ఫేస్‌బుక్ పేరెంట్ కంపెనీ మెటా మాత్రం ఇప్పటి వరకు అధికారిక ప్రకటన చేయలేదు.

# ఉమ్మడి రాష్ట్రం లో మంజూరు అయిన పనులు ఇప్పటి వరకూ ఎందుకు పూర్తి చేయలేదు, అధికారులను ప్రశ్నించిన జగ్గారెడ్డి

**సదాశివ పేట పట్టణం లోని కందకం రోడ్ పై ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారుల తో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల , జగ్గారెడ్డి సమీక్ష**

**నేను వంట వండుతా.... మీరు తిని పొండి అంతే.... వంట వండే వాడే గ్రేట్**



సంగారెడ్డి అక్టోబర్ 11 (ప్రజాబలం )బీ ఉమ్మడి రాష్ట్రం లో మంజూరు అయిన పనులు ఇప్పటి వరకూ ఎందుకు పూర్తి చేయలేదని టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల , జగ్గారెడ్డి ప్రశ్నించారు. శనివారం సదాశివ పేట పట్టణం లోని కందకం రోడ్ పై ఆర్ అండ్ బి, మున్సిపల్ అధికారుల తో టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల , జగ్గారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ అధికారులను ప్రశ్నించిన జగ్గారెడ్డిసదాశివ పేట పట్టణం లోని కందకం రోడ్డు కు 20 కోట్లు 2014 లో నేనే తెచ్చిన, మళ్లీ ఇప్పుడు నేనే పూర్తి చేయాల్సి వస్తోందన్నారు.... కందకం రోడ్డు పొడవు 2.5 కిలో మీటర్లు.... కల్వర్టు ల తో సహా దాదాపు పని పూర్తయింది... ఈశ్వర మంధిర్ దగ్గర ఏడు ఇళ్ళ తొలగింపు లో సమస్య ఉంది.... డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామంటే వారు ఒప్పుకోవడం లేదు దానికి బదులుగా ఇంటి స్థలం, ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారని జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చిన అధికారులు, స్థానిక నాయకులు... కందకం రోడ్ 2014 జనవరి లో ఉమ్మడి రాష్ట్రం లో మంజూరు అయితే, ఇప్పటి వరకూ ఎందుకు పూర్తి చేయలేక పోయారని అధికారులను జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రం లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్య మంత్రి గా , మున్సిపల్ మంత్రి మహీధర రెడ్డి ఉన్నప్పుడు, స్పెషల్ జి ఓ తెచ్చి 20 కోట్లు మంజూరు చేయడం జరిగింది.... 11 సంవత్సరాల లో 15 కోట్లు ఖర్చు చేశారు, ఇప్పటికీ పూర్తి చేయలేక పోయారు.... 2014 లో నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు కందకం రోడ్డు కోసం 20 కోట్లు తెస్తే ఇంకా 5 కోట్లు పనులు ఈ 11 ఏళ్లలో పూర్తి చేయలేక పోయారు... 2014 లో నేను తెచ్చిన 20 కోట్ల జి ఓ కు, 11 ఏళ్ల తర్వాత మళ్లీ నేనే ఇప్పుడు రివ్యూ చేయాల్సి వస్తుందంటే సదాశివ పేట ప్రజలు ఆలోచించాలి... ఇన్నేళ్లు ఏం చేశారని అప్పుడు బి ఆర్ ఎస్ లో ఉన్న మాజీ మున్సిపల్ చైర్మన్ లు సుభాష్, విశ్వనాథ్ లను జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దగ్గరకు వెళ్ళి ఎన్నో సార్లు అడిగామని, ఆ కుంపటి మనకెందుకు అని , వదిలేయమని చెప్పి పట్టించుకోలేదని జవాబిచ్చిన మాజీ చైర్మెన్ లు.... మంత్రి హరీష్ రావు దృష్టికి సైతం కందకం రోడ్డు విషయం తీసుకెళ్లామని , నిర్వాసితుల సమస్య తీర్చమని అడిగా మని మాజీ మున్సిపల్ చైర్మెన్ లు సుభాష్, విశ్వనాథ్ లు.... జగ్గారెడ్డి కి వివరించారు. నిర్వాసితుల కు డబుల్ బెడ్ రూం లు తప్పా వేరే ఏ పరిహారం ఇచ్చేదిలేదని హరీష్ రావు చెప్పాడని , కందకం రోడ్ సమస్య ను ఇటు చింతా ప్రభాకర్, అటు హరీష్ రావు పట్టించుకోలేదని తెలిపిన స్థానికులు.... 2014 లో నేను ఎమ్మెల్యే ఉన్నప్పుడే కందకం పనులు ప్రారంభం అయ్యింది, కానీ ఇప్పటికీ పూర్తి చేయలేకపోయారు.... సదాశివ పేట ప్రజలు నాకు రెస్ట్ ఇచ్చారు... సదాశివ పేట ప్రజలు స్థానికుడు కాబట్టి చింతా ప్రభాకర్ కు ఓటేశారు, ఆ విషయం లో నేనెప్పుడూ తప్పు పట్ట లేదు.... సదాశివ పేట కు నేను రావడం లేదని సదాశివ పేట నాయకులు అడుగుతున్నారని నిర్మల తెలిపింది.. సదాశివ పేట లో దసరా వేడుకలు జరుపుదామని రెండు మూడు సార్లు ప్రయత్నించిన, ఇక్కడ పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదు. ఇప్పుడు మా ప్రభుత్వం ఉంది, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నా మాట వింటారు , నిధులు తెచ్చే అవకాశం ఉంది కాబట్టి నేను మళ్ళీ కందకం రోడ్ పై రివ్యూ చేస్తున్న.... ఎనిమిది మంది నిర్వాసితుల కు ఒక్కొక్కరికి 150 గజాల స్థలం, స్లాబ్ ఉన్నవారికి 15 లక్ష లు, రేకులు ఉన్నవారికి 10 లక్షల పరిహారం ఇచ్చేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేసారు. రోడ్ వెడల్పు లో శివాలయం ను ముట్టుకోవద్దు, ఈ విషయాన్ని నేను 2014 లోనే చెప్పిన, శివాలయానికి ఇబ్బంది లేకుండా పనులు జరగాలి... జాతీయ రహదారి ఆనుకుని, బస్టాండ్ ఎదురుగా ఉన్న నాలుగు షాప్ లు తొలగించాలని కోర్టు కేసు ఉందని జగ్గారెడ్డి కి అధికారులు వివరించారు. వారికి కావాల్సిన పరిహారం ఎంత? వారు ఏం కోరుకుంటున్నారో తెల్సుకుని ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. జ్యోతి టాకీస్ , దుర్గమ్మ గుడి , చిన్న గంజి రోడ్ , కుమ్మరి ఖేరి, వెంకటపూర్ రోడ్, ఈశ్వర్ మందిర్, బంగారు మైసమ్మ , ఎనికేపల్లి రోడ్, నేషనల్ హైవే రోడ్ వద్ద జంక్షన్ లు ఏర్పాటు కు ప్రతిపాదన సిద్ధం చేయాలని , కోర్టు కేసులు ఉన్న ప్లేస్ లలో వదిలేసి మిగతా చోట పనులు వెంటనే ప్రారంభించాలని అన్నారు. పనులు అయ్యే లోపు కోర్టు కేసులు, పరిహారం సమస్యలను పరిష్కరిద్దామని అధికారులకు చెప్పిన జగ్గారెడ్డి.... ఈ కందకం రోడ్డు మొత్తం పూర్తయితే సదాశివ పేట రూపు రేఖలు మారిపోతాయి, డివైడర్, సెంట్రల్ లైటింగ్ తో ఒక నెక్లెస్ రోడ్ గా మారిపోతుందిచేసే పని ఏదైనా ఓట్ల తో సంబంధం పెట్టకూడదు, మనం బలహీనులం కాదని ఈ విషయం దృష్టి లో పెట్టుకోవాలని కార్యకర్తలకు సహితం జగ్గారెడ్డి సూచించారు. నాకు రెండు రైట్స్ ఉన్నాయి, ఒక మాజీ ఎమ్మెల్యే గా నేను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నిధుల విషయం లో లేఖ రాసే అధికారం ఉంది. .... జిల్లా అధికారులకు కార్పొరేషన్ చైర్ పర్సన్ గా అధికారికంగా నిర్మల లేఖలు ఇస్తుంది ఈ విషయం సదాశివ పేట ప్రజలు, మీడియా గమనించాలి... ఈ పదేళ్లలో సీఎం సదాశివ పేట కు వచ్చాడా అని స్థానికులను ప్రశ్నించిన జగ్గారెడ్డి... రాలేదు అని సమాధానం ఇచ్చిన స్థానికులు.... నా హయాం లో సదాశివ పేట కు రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి నీ తీసుకువచ్చా ..... అదీ జగ్గారెడ్డి కెపాసిటీ..... కందకం రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయండి, సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయిస్తా.... ముఖ్య మంత్రి నీ నేనే పిలిపిస్తా కానీ నేను మాత్రం రాను.... నేను వంట వండుతా.... మీరు తిని పొండి అంతే.... వంట వండే వాడే గ్రేట్ అని అన్నారు.

## ఏపీకి ఇచ్చిన హామీ అమలు చేయడంలో విఫలమైన మోడీజీ.. గో బ్యాక్...

**ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇవ్వాలి**

**విభజన హామీలను అమలు చేయాలి..**

**దేవనకొండలో ఈనెల 15న చేపట్టబోయే మోడీ.. గో బ్యాక్.. ర్యాలీని జయప్రదం చేయాలి...సిపిఐ, సిపిఎం పార్టీల పిలుపు...**

దేవనకొండ అక్టోబర్ 11 ఏపీకి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన ప్రధాని మోడీ కర్నూలు జిల్లా పర్యటనను వ్యతిరేకిస్తున్నట్లు సిపిఎం జిల్లా నాయకులు బి. వీరశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్. నరసరావు లు తెలిపారు. శనివారం దేవనకొండ మండల కేంద్రం నందు వామపక్ష పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఈనెల 16వ తేదీన కర్నూలుకి ప్రధాని నరేంద్ర మోడీ రాకను వామపక్ష పార్టీలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన నేపథ్యంలో అన్ని విధాలుగా రాష్ట్రం వెనుకబడిందన్నారు. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆనాడు పార్లమెంటులో మాట్లాడి, తిరుపతి సాక్షిగా హామీ ఇచ్చి నేడు వారిచ్చిన హామీని మర్చిపోయి ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక హోదా ఇవ్వడం సాధ్యం కాదనడం దుర్మార్గమైన చర్యని అన్నారు. వెనకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వడంలో కూడా బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తానని చెప్పి హామీ అమలు చేయడంలో కూడా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకమంది ప్రాణ త్యాగాలతో సాధించిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన బీజేపీ ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమన్నారు. విద్యలో పెను మార్పులు తీసుకురావాలని ఉద్దేశ్యంతో నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొని వచ్చిందని, దానివలన విద్య అభివృద్ధి కన్నా విద్య నాశనం అయ్యే విధంగా ఉందన్నారు. కావున నూతన జాతీయ విద్యా విధానం ను రద్దు చేయాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపేస్తానని, చెప్పిన మాట తప్పి నిరుద్యోగులను రోడ్డుమీద పడేశారని వారు మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ ద్రోహి నరేంద్ర మోడీ అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోరుకునే వారు అయితే ఈ నెల 16న కర్నూలు జిల్లాకి రాకముందే హామీలను అమలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలని, లేకపోతే ప్రధాని పర్యటనను రద్దు చేసుకోవాలని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో.. వామపక్ష పార్టీల నాయకులు యూసుఫ్ భాష, అశోక్, వీరాంజి,సూరి, భాస్కర్, రామాంజి, నరేష్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మైదుకూరులో అంతర్ జిల్లా ట్రాన్స్ఫార్మర్ కాపర్ దొంగలను అరెస్ట్ చేసిన పోలీసులు..



బ్రహ్మంగారిమఠం రైతుల పొలాల్లో ట్రాన్స్ఫార్మర్లను పగులగొట్టి కాపర్ వైర్ ను దొంగతనం చేస్తున్న 6 మంది దొంగల గ్యాంగ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నాలుగు మండలాలు చెందిన ఎస్సైలతోపాటు అర్బన్ సీఐ రమణారెడ్డి ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర కాపర్ దొంగలను అదుపులోకి తీసుకొనివారి వద్ద నుండి మూడు ద్విచక్ర వాహనాలు ,బొలెరో వాహనం ,2 లక్షల రూపాయల విలువచేసే 150 కిలోల కాపర్ వైరు స్వాధీనం చేసుకున్నారు..ముద్దాయిలు నెల్లూరు జిల్లా వాసులుగా గుర్తిం చారు వీరిపై నెల్లూరు ,కడప జిల్లాలో 19 కేసులు నమోదు అయినట్లు డిఎస్పి రాజేంద్రప్రసాద్ తెలిపారు..దొంగలు నలభై ట్రాన్స్ఫార్మర్ లను పగుల కొట్టి దొంగిలించినట్లు మైదుకూరు డిఎస్పీ రాజేంద్ర ప్రసాద్ తెలియజేశారు.దొంగలను పట్టుకోవడం లో ప్రతిభ కనబరిచిన మైదుకూరు అర్బన్ సీఐ రమణారెడ్డి, ఎస్ ఐ లు చిరంజీవి బ్రహ్మంగారి మఠం ఎస్ ఐ శివప్రసాద్ సుబ్బారావు ఇతర పోలీసు సిబ్బంది ని డి.ఎస్.పి అభినందించారు.

## భైరవకోన క్షేత్రంలో ప్లాస్టిక్ నిషేధం

బ్రహ్మంగారిమఠం రాష్ట్ర ప్రభుత్వము ప్రముఖ పుణ్యక్షేత్రాల అయినటువంటి తిరుమల తిరుపతి దేవస్థానము, శ్రీశైలం దేవస్థానము లలో పూర్తిగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ నిషేధించబడినది. అదేవిధంగా భైరవకోనలో (మైదుకూరు మండలం వనిపెంట ఏరియాలో ఉన్న క్షేత్రం ) కూడా ప్లాస్టిక్ నిషేధిస్తూ భైరవకోన అభివృద్ధి కమిటీ శనివారం ఒక ప్రకటనలో తెలిపినది, దీనిని భక్తులు పరిగణలోకి తీసుకొని ఎలాంటి ప్లాస్టిక్ పదార్థాలు భైరవకోనకి తీసుకుపోకూడదని అభివృద్ధి కమిటీ తెలియజేసింది, ఒకవేళ ప్లాస్టిక్ ను భైరవకోనకి తీసుకువెళ్లాలని ప్రయత్నించిన ఫారెస్ట్ చెక్పోస్టుల వద్ద తనిఖీ నిర్వహించి మీరు తెచ్చుకున్న ప్లాస్టిక్ బాటిల్స్ మరియు ప్లాస్టిక్ సంబంధించినటువంటి పదార్థాలను చెక్పోస్ట్ వద్ద తనిఖీ చేసి అధికారులు స్వాధీనం చేసుకుంటారు కాబట్టి భైరవకోనకు వెళ్లే భక్తులందరూ ప్లాస్టిక్ పదార్థాలను ప్లాస్టిక్ బాటిల్స్ ను వగేరా పదార్థాలను భైరవకోనకి తీసుకుపోకుండా ప్లాస్టిక్ బదులు వేరే ఇతర ఉపకరణాలు తీసుకుపోవాలని ఆలయ అభివృద్ధి కమిటీ భక్తులకు విజ్ఞప్తి చేస్తుంది.

## వినియోగదారుల హక్కుల పై అవగాహన కార్యక్రమాలు

హైదరాబాద్ వినియోగదారుల హక్కుల పై రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలంగాణ కన్స్యూమర్ కమిటీ తెలిపింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు ప్రసన్నకుమార్ మాట్లాడారు. వినియోగదారుల హక్కుల పై సరైన అవగాహన లేకపోవడంతో ఎంతో మంది అన్యాయానికి గురి అవుతున్నారని అన్నారు. జిల్లాస్థాయిలో పౌరసరఫరాల శాఖ పోలీస్ యంత్రాంగాలతో కలిసి అన్యాయాలకు గురి అవుతున్న వినియోదారులకు న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి కార్తీక్ రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్గా ప్రశాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా ఆదిత్య నియమితులైన వారికి నియామక పత్రాలను అందజేశారు.

## కోరికలు తీర్చే స్వామి శ్రీ కోన వెంకటేశ్వరుడు



సి.బెళగల్ సి.బెళగల్ మండల పరిధిలోని క్రిష్ణ దొడ్డి గ్రామ కొండపై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. శనివారం స్వామివారికి ప్రియమైన రోజు కావడంతో కొండపై ఆలయంలోని భూదేవి, అలివేలిమంగమ్మ సమేత శ్రీ కోన వెంకటేశ్వర స్వామి మూల విగ్రహాలకు అభిషేక పూజలతో పాటు ప్రత్యేక పుష్ప, పత్రాలతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేపట్టారు. చిన్న తిరుపతిగా పేరున్న కృష్ణదొడ్డిలోని శ్రీ కోన వెంకటేశ్వరస్వామికి పూజా కార్యక్రమాలలో స్థానిక గ్రామస్తులతో పాటు సి.బెళగల్, బురాన్ దొడ్డి, పులకుర్తి, క్రిష్ణదొడ్డి, పోలకల్ ఇనగండ్ల గ్రామాలకు చెందిన భక్తులు కొండపైకి చేరి స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు స్వామివారికి తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీ కోన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం వల్ల అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకమని భక్తులు తెలిపారు.నిర్వాహకులు కొండపై అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు

**తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్**

మంచిర్యాల మంచిర్యాల జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయస్థాన సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ డి.సి.పి. ఎ.భాస్కర్ జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్ న్యాయవాదులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఒకే చోట జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు 81 కోట్ల రూపాయల అంచనా విలువతో భవన నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందని కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పోక్సో ఫ్యామిలీ కోర్టులను కలుపుకొని 10+2 కోర్టులతో భవన సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత న్యాయ నిర్మాణ వ్యవస్థ ద్వారా 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గోదావరి నదీ తీరాన కేంద్రీకృతమైన మంచిర్యాల జిల్లాలో వరి పత్తి పంటలు పండుతున్నాయని ఆధ్యాత్మికతకు నెలవైన మంచిర్యాల జిల్లాలో గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి గాంధారి ఖిల్లా వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు శివ్వారం మొసళ్ళ అభయారణ్యం సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు త్రవ్వకంతో పాటు విద్యుత్ ఉత్పాదకత కలిగి ఉందని తెలిపారు. ఎస్.సి. ఎస్.టి. కోర్టు వినియోగదారుల ఫోరం ఏర్పాటుకు తగు ప్రతిపాదనలు పంపిస్తే త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. మితిమీరిన స్వార్థం స్వార్థ మనస్తత్వ ధోరణి సమాజంలో అన్ని సమస్యలకు కారణమని ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో తన పని చేసుకుంటూ వెళ్తే ఎలాంటి సమస్యలకు అవకాశం ఉండదని తెలిపారు. శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయని, భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని తద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.అనంతరం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు న్యాయవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరికి పాల్పడి దేశంలో బీజేపీ గద్దెనెక్కింది

## ఖమ్మం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు




ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 11 (ప్రజాబలం) ఖమ్మం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ఖమ్మం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు చౌరీకి పాల్పడి దేశంలో బిజేపి గద్దనెక్కిందని విమర్శించారు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ బీజేపీ ప్రభుత్వం పై ఓట్ చోరీ పై పోరాటం,బిజెపి చేస్తున్న మోసాలు గ్రామ గ్రామలలో వివరించాలని కోరారు కేంద్రంలోని బిజెపి పార్టీ అధికారం అడ్డం పెట్టుకొని కేంద్ర ఎన్నికల అధికారులతో కుమ్మక్కై కాంగ్రెస్ పార్టీ ఎక్కడైతే బలంగా ఉందో బడుగు బలహీన వర్గాల ఓట్లను తొలగించి బహుబలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటారని భావించిన బిజెపి పార్టీ వాళ్ళ ఓట్లను తొలగించి అధికార గద్దెనెక్కిందని అన్నారు..కర్ణాటక రాష్ట్రంలో ఒకే ఇంటి నెంబర్తో ఒకే ఇంట్లో 80 నకిలీ ఓట్లను తయారు చేశారని ఇలాంటివి కేవలం కర్ణాటక రాష్ట్రంలోనే కాకుండా దేశం మొత్తంలో బిజెపి పార్టీ ఇలానే చేసిందని అన్నారు

## త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డిని కలిసిన బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



న్యూ డిల్లీ అక్టోబర్ 11 బీ శనివారం ఢిల్లీ లో త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి ని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసారూ. ఈ సందర్భంగా ఇంద్రసేనారెడ్డి రాంచందర్ రావు శాలువాతో సన్మానించారు. అనంతరం వారు తెలంగాణ అభివృద్ధి, సామాజిక కార్యక్రమాలపై చర్చించారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వ్యూహంపై కీలక సమావేశం – సబితా ఇంద్రారెడ్డి నివాసంలో పార్టీ నేతల సమాలోచన



శనివారం బంజారాహిల్స్ శ్రీనగర్ కాలనీలో మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాసంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఇన్‌చార్జ్‌ల కీలక సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా నేతలు ఉపఎన్నిక ఏర్పాట్లు, ప్రచార వ్యూహాలు, బూత్ స్థాయిలో కార్యకర్తల సమన్వయం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై పార్టీ విజయాన్ని సాధించే దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడింది.

నాయకులు ఏకాభిప్రాయంతో, సమన్వయంతో ముందుకు సాగి పార్టీ విజయాన్ని సాధించేందుకు సంకల్పబద్ధంగా పనిచేయాలని నిర్ణయించారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు ఎల్. రమణ, నవీన్ కుమార్ రెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మహేష్ యాదవ్, స్థానిక నాయకులు అప్పు ఖాన్, వినయ్, పార్టీ నాయకులు, మహిళా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యం లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి నివాసంలో షేక్ పేట్ డివిజన్ బీ-ఆ పార్టీ ఇంచార్జ్ ల సమావేశం

ఈ సంధర్భంగా ఉప ఎన్నికల్లో ప్రచార సరళి మరియు BRS పార్టీ విజయం కోసం అనుసరించాల్సిన విషయాలపై కులాంకషంగా చర్చించారు..

ఈ సమావేశం లో డివిజన్ BRS పార్టీ ఇంచార్జ్ లు మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, దాసోజు శ్రవణ్ MLC, ఎమ్మెల్యేలు ముఠా గోపాల్,చింత ప్రభాకర్,మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి,బిగాల గణేష్ గుప్తా, జాజాల సురేందర్, ఇబ్రహీం, కార్తీక్ రెడ్డి, జైసింహ తదితరులు పాల్గొన్నారు



మాజీ ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మెన్ డా.ఎర్రోళ్ల శ్రీనివాస్ గారి తండ్రి విజ్జయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.

# యువకుని వ్యవసాయ బావి పడి ఆత్మహత్య



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ అక్టోబర్ 11: మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలం దౌడేపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బావిలో పడి దండేపల్లి మండలం కొర్విచెల్మ గ్రామానికి చెందిన సౌటపల్లి మౌళి అనే 32 సంవత్సరాల యువకుడు ఆత్మహత్య చేసుకొని మృతిచేందాడు. మృతుడు రోజు మాదిరిగా ఈరోజు ఉదయం 4 గంటలకు తన భార్యతో వాకింగ్ వెళ్తానని చెప్పి వెళ్ళాడు 8 గంటల వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని జాడకోసం వెతకాగా డౌడేపల్లి గ్రామ శివారులో వ్యవసాయ బావి దగ్గర బైక్ పెట్టి వ్యవసాయ బావివద్ద చెప్పులు సెల్ ఫోన్ పెట్టి ఉన్నాయని తెలియడంతో బావిలో వెతకాగా మృత దేహం లభ్యం అయింది, మృత్తునికి ఆర్థిక ఇబ్బధులతో ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చుని అతని తండ్రి లచ్చన్న పిర్యాదు చేయగానే కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేయడం జరుగుతుంది. మృత్తునికి భార్య సంజన 10 నెలల వయస్సు గల జయరాం అనే కొడుకు ఉన్నాడు అని లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

# బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా. ఎన్ గౌతం రావు బాధ్యతలు



హైదరాబాద్ అక్టోబర్ 11(ప్రజాబలర్ )బీబిజెపి రాష్ట్ర కార్యాలయం, హైదరాబాద్ లో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి శ్రీ జి కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా. ఎన్ గౌతం రావు బాధ్యతలు చేపత్తరు. అంతకు ముందు అంబర్పేట్ అమ్మవారి ఆలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డా. ఎన్ గౌతం రావు ర్యాలీగా బయలుదేరి నాంపల్లి లోని బిజెపి కార్యలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ ,మాజీ ఎంఎల్ఏ చింతల రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి.సి బిడ్డల్లారా హక్కుల సాధనకై ఉద్యమిద్దాం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి** 11 అక్టోబరు 2025 వెనుకబడిన తరగతులకు అనుకూలముగా 42 శాతం రిజర్వేషన్ చేయడం హర్షణీయమని కానీ అందుకు సంబంధించి చేపట్టిన చర్యలు బి.సి బిడ్డలను దగా మోసం చేయడమేననీ వెనుకబడిన తరగతులకు చెందిన బిడ్డలుగా గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, బుద్ధోలు బాబు, ఆదిత్య, శివా ముదిరాజ్, తది తరులు దుయ్యబట్టారు.

అసలు చట్టపరిది ప్రకారం రిజర్వేషన్ 50 శాతం (25 శాతం వెనుకబడిన తరగతులకు, 15 శాతం హరిజనులకు, 10 శాతం ఆదివాసులకు) మించకుండా ఉండాలన్న విషయాన్ని తుంగలో త్రొక్కి కన్ను కప్పి 26 సెప్టెంబర్ 2025 రోజున గవర్నమెంట్ ఆర్డర్ 9 ని విడుదల చేయడంలో కీలక పాత్ర వహించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు జవాబు చెప్పవలసిన గురుతర బాధ్యతను గుర్తు చేస్తూ, 1991 నుండి ప్రస్తుత తరుణం వరకు ఎన్నో పర్యాయాలు చట్ట సవరణలు చేసిన రెండు జాతీయ పార్టీల ప్రజా పాలకులు రిజర్వేషన్ 50 శాతాన్నీ సవరణ చేసి ముందుకు సాగక, 2011 సెన్సెస్ తో పాటు కుల వర్గీకరణ చేయకుండా, 2025 రాష్ట్ర సర్వేలో సంబంధిత అనుకూల వ్యవహారాన్ని చేపట్టక పోవడం అధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష ధోరణికి పరాకాష్టగా ఉన్నదని, తత్ పరిణామముగా వెనుకబడిన తరగతులకు చెందిన ప్రతి ఒక్కరూ మనోవ్యధకు గురి కావడానికి కారణ బూతులైన జాతీయ పార్టీలు రెండు చేసిన దగా మోసానికి బి.సి బిడ్డలుగా ఐక్యమై వారికి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని, సంబంధిత విషయమై ఆలోచన, అవగాహన లేకుండా 42 శాతం రిజర్వేషన్ చేయడం వెనుకబడిన తరగతుల వారికి వెన్నుపోటుగా భావించడంతో పాటు ఇందుకు సంబంధించిన వ్యవహారంలో కీలకపాత్ర పోషించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు వెనుకబడిన తరగతులకు చెందిన అన్ని వర్గాల వారికి ఆశాభంగం కల్పించినందుకు పరిణామముగా వెంటనే తమ తమ పదవులకు రాజీనామాలు చేయాలని వెనుకబడిన తరగతులకు చెందిన బిడ్డలుగా డిమాండ్ చేయడం జరిగినది.

## బనకచర్ల విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు మైల కడుక్కునే ప్రయత్నం

### టిపిసిసి ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్




నిజామాబాద్ అక్టోబర్ 11: బనక చర్ల విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు మైల కడుక్కునే ప్రయత్నం చేస్తున్నారని టిపిసిసి ప్రెసిడెంట్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే బనక చర్ల జిఒలు వెలువడ్డాయన్నారు. బనకచర్ల, బిసి రిజర్వేషన్లు, బిజెపి బిఆర్ఎస్ ద్వంద్వ వైఖరిపై మహేష్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. రాయలసీమను రత్నాల సీమను చేస్తానన్నది, బనకచర్ల జిఓలపై ఆంధ్రా హక్కులను కాపాడతానన్నది మాజీ సిఎం కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. ఎపి మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో కెసిఆర్ చెట్టాపట్టాలు వేసుకుని విందులు, వినోదాలు చేసుకున్నారని, అప్పుడు ప్రజల హక్కుల విషయంలో మాత్రం మౌనం వహించారని దుయ్యబట్టారు. బనక చర్ల విషయంలో ఒక చుక్క నీటిని కూడా వదులుకునే ప్రసక్తే లేదని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

# జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయ సేవలు

## తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్



అక్టోబర్ 11, 2025: మంచిర్యాల జిల్లా ప్రజలకు ఒకే చోట అన్ని రకాల న్యాయస్థాన సేవలు అందించడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న న్యాయస్థానం భవన సముదాయ నిర్మాణ కార్యక్రమాన్ని వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లా ప్రజలకు అన్ని రకాల న్యాయస్థాన సేవలు ఒకే చోట అందించేందుకు భవన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి నగేష్ భీమపాక, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. వీరయ్య, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి.సి.పి. ఎ.భాస్కర్,జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బండవరం జగన్, న్యాయవాదులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి, మంచిర్యాల అడ్మినిస్ట్రేటివ్ జడ్జి మాట్లాడుతూ...

జిల్లా ప్రజలకు ఒకే చోట జిల్లా స్థాయిలో అన్ని రకాల న్యాయస్థానాల సేవలు అందించేందుకు 81 కోట్ల రూపాయల అంచనా విలువతో భవన నిర్మాణం పనులు ప్రారంభించడం జరిగిందని,కోర్టు భవనం శంకుస్థాపన ఇంట్లో పండగల జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. పోక్సో,ఫ్యామిలీ కోర్టులను కలుపుకొని 10o2 కోర్టులతో భవన సముదాయాన్ని నిర్మించడం జరుగుతుందని, 2027 జూన్ మాసం నాటికి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భారత న్యాయ నిర్మాణ వ్యవస్థ ద్వారా 60 శాతం కేంద్రం,40 శాతం రాష్ట్ర బడ్జెట్ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. గోదావరి నదీ తీరాన కేంద్రీకృతమైన మంచిర్యాల జిల్లాలో వరి,పత్తి పంటలు పండుతున్నాయని, ఆధ్యాత్మికతకు నెలవైన మంచిర్యాల జిల్లాలో గూడెంలో గల శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి,గాంధారి ఖిల్లా వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు,శివ్వారం మొసళ్ళ అభయారణ్యం, సింగరేణి ఆధ్వర్యంలో బొగ్గు త్రవ్వకంతో పాటు విద్యుత్ ఉత్పాదకత కలిగి ఉందని తెలిపారు. ఎస్.సి.,ఎస్.టి. కోర్టు, వినియోగదారుల ఫోరం ఏర్పాటుకు తగు ప్రతిపాదనలు పంపిస్తే త్వరితగతిన ఏర్పాటు చేసే విధంగా తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. 20 నెలలలో నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. మితిమీరిన స్వార్థం,స్వార్థ మనస్తత్వ ధోరణి సమాజంలో అన్ని సమస్యలకు కారణమని,ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో తన పని చేసుకుంటూ వెళ్తే ఎలాంటి సమస్యలకు అవకాశం ఉండదని తెలిపారు. శ్రమ ఆయుధమైతే విజయం బానిస అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భవన నిర్మాణంతో కోర్టు సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉంటాయని,భవన నిర్మాణ పనులను సంబంధిత గుత్తేదారు నిర్ణీత వ్యవధిలో,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని, తద్వారా ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. అనంతరం వివిధ న్యాయ సంఘాల ప్రతినిధులు, న్యాయవాదుల ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి లో బాలుడు కిడ్నాప్



ఆందోల్ నియోజకవర్గం అక్టోబర్ 11 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా : సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలో గల, తాడు మన్సూర్ గ్రామంలో, బుధవారం రాత్రి, పవన్ అనే (6)సంవత్సరాల బాలుడిని, గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు, బైక్ పై వచ్చి కిడ్నాప్ చేసినట్లు, స్థానికులు ఆరోపించారు, ఇద్దరూ గుర్తు తెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి బాలుడీ నీ ఎత్తుకెళుండగా, జోగిపేట పోలీస్ స్టేషన్లో తండ్రి అర్జున్ ఫిర్యాదు చేశారు, ఈ ఫిర్యాదు మేరకు, జోగిపేట పోలీసులు, సీసీ కెమెరాలను పరిశీలించి, కిడ్నాప్ కు గురైన బాలుడి ఆసుకి కనుగొనే పనిలో, జోగిపేట పోలీసులు నిమగ్నమై ఉన్నారు, ఈ సంఘటనపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com